ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం
16
బుధవారం 3 జనవరి, 2018





దర్శిలో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, వేదికపై మంత్రులు శిద్దా, నారాయణ

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎన్ఎస్ఎఫ్‌డీసీ కింద మంజూరైన ట్రాక్టర్‌లను లబ్ధిదారులకు అందజేస్తున్న సీఎం చంద్రబాబు

సీఎం పర్యటన సక్సెస్

- ఘనంగా ప్రారంభమైన జన్మభూమి - మా ఊరు
- దర్శి సభకు భారీగా తరలివచ్చిన ప్రజానీకం
- మంత్రి శిద్దా, కలెక్టర్‌ను అభినందించిన సీఎం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి పర్యటన విజయవంతమైంది. ఆయనకు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దర్శిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి, బహిరంగ సభకు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో సంక్రాంతి శోభ ఉట్టి పడేలా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యమంత్రి సైతం ముగ్ధుడయ్యారు. రమణీయమైన రంగవల్లులను ఆసక్తిగా తిలకించిన ఆయన యువతులతో కలిసి సరదాగా గొబ్బిళ్లు ఆడారు. కబడ్డీ, ఖోఖో క్రీడాకారులతో కలిసిపోయారు. కార్యక్రమం అనంతరం మంత్రి శిద్దాతోపాటు, కలెక్టర్ వినయ్‌చంద్‌ను అభినందించారు.

15 లో

ఆరు నెలల్లో వెలిగొండ తొలి దశ

నాకో లెక్కుంది.. అందరినీ దారిలో పెడతా!



- రెండు రోజుల్లో మరో ఏజెన్సీతో పనులకు అనుమతి
- ప్రజలు సహకరిస్తే దొనకొండలో పరిశ్రమలు
- జిల్లాలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు
- రూ. 150 కోట్లతో సాగర్ కాలువల ఆధునికీకరణ పనులు
- దర్శి సభలో సీఎం చంద్రబాబు

- చాలా మంది అధికారులు మారారు
- కొద్ది మంది మాట వినడం లేదు
- నేతల్లోనూ కొందరు అలాగే ఉన్నారు
- వారిని ఎలా మార్చాలో తెలుసు
- ఫిర్యాదులు ఏవిధంగా వచ్చినా పరిష్కరించే బాధ్యత నాది
- ముఖ్యమంత్రి చంద్రబాబు

15 లో



యువతులతో కలిసి సరదాగా గొబ్బిళ్లు ఆడుతున్న సీఎం చంద్రబాబు

ఎన్నిక నిర్వహించండి!



నిలిచిపోయిన దగ్గర నుంచి ప్రక్రియ ప్రారంభించండి

డీసీసీబీ చైర్మన్ వ్యవహారంపై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలక మండలికి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియ ఎక్కడ నిలిపివేశారో అక్కడ నుంచి ప్రారంభించాలని సూచించింది. బ్యాంకు చైర్మన్‌గా ఈదర మోహన్ రాజీనామా అనంతరం వివిధ పరిణామాలు

మిగతా 15 పేజీలో

స్త్రీ శక్తి

అమ్మను మించిన దైవం!

- అనాథ చిన్నారులకు 'బొమ్మరిల్లు' ఆశ్రయం
- చేయూతనందిస్తున్న దాతలు
- ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే పలు కార్యక్రమాల నిర్వహణ
- పి.రాజ్యలక్ష్మి సేవానిరతి
- వృద్ధాశ్రమం ఏర్పాటుకు కృషి



కంటేనే అమ్మ అని అంటే ఎలా.. కరుణించే ప్రతి దేవత అమ్మే కదా.. ! అని ఓ సినిమాలో మనుస్సును హత్తుకునేలా సాగే ఈ పాటకు మరో రూపంగా నిలుస్తున్నారు.. రాజ్యలక్ష్మి..! ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం.. ఏదైనా సాయం చేయాలనుకుంటే ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి ప్రశాంతంగా ఇంటిలో ఉండవచ్చు. కానీ సమాజంలో నిరాదరణకు గురవుతున్న వారికి ఏదో ఒక సేవ చేయాలనే ఆలోచన కలిగింది. మదర్‌థెరిస్సా స్ఫూర్తితో ఒక వేదికను ఏర్పాటు చేసుకొని పలు కారణాల వల్ల అనాథలుగా మారిన చిన్నారులకు తల్లిగా మారి ఆశ్రయం కల్పించారు.. చదువు చెప్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు...!

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 2 : పట్టుపరిశ్రమ శాఖలో ఉద్యోగం చేస్తూనే మనలోమనం చైతన్య వేదికను ఏర్పాటు చేసి పది మందికి సహాయపడుతూ వస్తున్నారు పి.రాజ్యలక్ష్మి. రోడ్ల వెంట తిరుగుతున్న అనాథలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించే ఆలోచన చేసి, అందుకు అనుగుణంగా బొమ్మరిల్లును ఏర్పాటు చేశారు. ఆవిధంగా అనాథ పిల్లలకు తల్లిగా కొనసాగుతున్నారు. ఒక వైపు భార్యాభర్తలు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూనే బొమ్మరిల్లును వారే స్వయంగా నిర్వహిస్తున్నారు. రాజ్యలక్ష్మి తొలిగా 2006 సంవత్సరంలో మనలో మనం వేదికను ఏర్పాటు చేసి చిన్నచిన్న సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, ఉమామనో వికాస కేంద్రానికి సహాయం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం తానే అనాథ పిల్లల కోసం ఒక వేదికను ఏర్పాటు చేయాలనే ఆలోచనతోనే



ఆశ్రమంలో ఉన్న చిన్నారులు

బొమ్మరిల్లు ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆమెకు ఉద్యోగ సంఘాల్లో పనిచేసిన అనుభవంతో బొమ్మరిల్లును ఏర్పాటు చేశారు. 2014లో తల్లిదండ్రులు లేని పిల్లలు, నిరాదరణకు గురైన పిల్లలు, వీధి బాలలకు చేయూతను అందిస్తున్నారు. ఒకరితో ప్రారంభమైన బొమ్మరిల్లులో ప్రస్తుతం 38మంది పిల్లలతో నడుస్తున్నది. ఒంగోలు నగరంలోని హౌసింగ్‌బోర్డులో ఒక ఇంటికి అద్దెకు తీసుకొని అనాథ బాలలను బొమ్మరిల్లులో ఆశ్రయం ఇచ్చి ప్రైవేటు పాఠశాలల యాజామాన్యల సహకారంతో వారికి ఉచితంగా విద్యను అందిస్తున్నారు. మరో వైపు పిల్లలకు ఆశ్రమంలో ఎలాంటి లోటు రాకుండా దాతల సహకారంతో వారికి అవసరమైన అన్ని రకాల వస్తువులను సమకూర్చుతున్నారు. మరో వైపు నిరాదరణకు గురైన ఆడపిల్లల కోసం ఏదో ఒకటి చేయాలనే ఆలోచన చేసి జాబిల్లి అని పేరు పెట్టి నిర్వహిస్తున్నారు. ఈ జాబిల్లిలో 11 మంది అమ్మాయిలు అశ్రయం పొందుతున్నారు. మరో వైపు వివిధ కారణలతో ఇళ్ల నుంచి పారిపోయి వచ్చిన వారికి పునరావాసం కల్పించి వారి తల్లిదండ్రులు, బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పంపుతున్నారు. దాతల సహకారం కూడా రోజు రోజుకు పెరిగిపోయింది. బొమ్మరిల్లు ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని స్నేహ సేవా సమితి ఆధ్వర్యంలో రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఆ విరాళాన్ని బ్యాంకులో డిపాజిట్ చేశారు.

ఉద్యోగ అనుభవంతో నిర్వహణ

సుదీర్ఘకాలం పాటు ఉద్యోగ సంఘంలో పనిచేసిన రాజ్యలక్ష్మి అదే స్ఫూర్తితో ప్రస్తుతం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్ర దేశ్ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోయేషన్ (ఏపీఎన్‌జీవో)లో సుదీర్ఘకా లంపాటు పనిచేశారు. ఎన్‌జీవో సంఘం జిల్లా కోశాధికారిగా, మహిళా వింగ్ రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేసిన అనుభవంతో ఈ సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందుకు సాగుతున్నారు. ఆమె కుటుంబ నేపథ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని భార్యాభర్తలు ఇరువురు ఎ క్కువ సమయాన్ని బొమ్మరిల్లులోనే గడుపుతున్నారు. ఇద్దరు ఒకే శాఖ (పట్టు పరిశ్రమ)లో పనిచేస్తూనే ఈ సేవాకార్యక్రమాలను చేపడుతున్నారు.

బొమ్మరిల్లును విస్తరిస్తాం..



ఇప్పటి వరకు కేవలం కొద్దిమందికి మాత్రమే సేవ చేసే భాగ్యం కలిగింది. రానున్న రోజుల్లో దీనిని విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. నిరాదరణకు గురైన వృద్ధులకు ఆశ్రయం కల్పించాలనే లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. అందుకో సం ఒంగోలు సమీపంలో ఎక్కడో ఒక చోట సొంతస్థలంలో ఆశ్రయం నిర్మించి అందులో ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నా.

- పి.రాజ్యలక్ష్మి, బొమ్మరిల్లు నిర్వహకురాలు

'మీసేవ'లో పోలీసులు

- పోలీస్‌స్టేషన్ మెట్లక్కకుండానే పలు సేవలు అందుకునే వెసులుబాటు
- తక్కువ సమయంలోనే దాఖలాల సమర్పణ
- తగిన ధ్రువీకరణ పత్రాలు, సెల్ఫ్ అఫిడవిట్ జతచేయాలి
- సద్వినియోగం చేసుకోవాలంటున్న పోలీసులు


వేటపాలెం పోలీస్‌స్టేషన్

వేటపాలెం: పోలీసుశాఖలో పలు సేవలను మీసేవ కేంద్రాల ద్వారా అందుకునే వెసులుబాటు ఉంది. పోలీసు స్టేషన్ గడప తొక్కకుండా నేరుగా మీసేవ నుంచి ఫిర్యాదుల సమర్పణ, సమస్యలపై వివరణ అందజేయవచ్చు. దేశంలోని ఏమూల నుంచి అయినా ఫిర్యాదును అందజేస్తే.. తక్కువ సమయంలోనే వాటిని సంబందించిన దాఖలాలను కూడా పొందేందుకు అవకాశం ఉంది.

డాక్యుమెంట్స్ పోయాయా..

ధ్రువీకరణ పత్రాలను పోగొట్టుకుంటే తెల్లకాగితంపై రాసి ఫిర్యాదును మీసేవ కేంద్రంలో అందజేస్తే సరిపోతుంది. పోలీసులు దానిని స్కాన్ చేసి జిల్లా ఎస్పీ డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేస్తారు. అక్కడి సిబ్బంది దానిని పరిశీలించి సర్టిఫికెట్లు పోగొట్టుకున్న ప్రదేశం ఏ పోలీసుస్టేషన్ పరిధిలోకి వస్తుందో గుర్తించి ఫిర్యాదును అందజేస్తారు. సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ దానిని పరిశీలించి, బాధితులతో నేరుగా విచారణ జరిపి దర్యాప్తు చేపడతారు. సర్టిఫికెట్లు లభ్యం కాకపోతే 21 రోజుల్లోపు నాన్ ట్రేసింగ్ సర్టిఫికెట్ అందజేస్తారు. దీన్ని మీసేవ కేంద్రాల్లో రూ.35 చెల్లించి పొందాల్సి ఉంటుంది. పాస్‌పోర్టు, పట్టాదారు పాసుపుస్తకం, బీమా సంస్థల బాండ్లు, డిపాజిట్ల బాండ్లు, దస్తావేజులు, బస్‌పాస్‌లు, మొబైల్ ఇలా వస్తువు ఏదైనా పోగొట్టుకుంటే మీసేవ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు..

ఉద్యోగాలకు సంబంధజంచి అవసరమయ్యే క్యారెక్టర్- 1 ఎన్‌వోసీ, వాహనాలకు సంబందించి నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్లను మీసేవ కేంద్రాల ద్వారా పొందవచ్చు. వసతిగృహాల నిర్వహణ, లాడ్జీలు, ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలు, రెస్టారెంట్‌లు, బార్‌లు, డాబాలు, రీసార్టులు తదితరాల నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరి. వీటి అనుమతులు కూడా మీసేవ ద్వారా పొందవచ్చు. దరఖాస్తు చేసుకున్న ఏడు రోజుల్లోపు అనుమతి ఇచ్చేదీ, లేనిదీ తెలుసుకోవచ్చు.

సభలు, సమావేశాల అనుమతులూ...

ఏవైనా సభలు, సమావేశాలు, ఉన్నతాధికారుల, నాయకుల పర్యటలకు సంబంధించి పోలీసు బందోబస్తు అవసరమనుకుంటే మీసేవలో రూ.35 చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వారం రోజుల్లోపు బందోబస్తు కేటాయించేదీ లేనిది పోలీసులు తెలియజేస్తారు. ప్రైవేటు శుభకార్యాలకు మైక్, బ్యాండ్‌మేళం, టపాసులు కాల్చేందుకు మీసేవ ద్వారా అనుమతి కూడా పొందవచ్చు.

భక్తిశ్రద్ధలతో శివముక్కోటి

ఒంగోలు కల్చరల్, జనవరి 2 : ఒంగోలు నగరంలోని పలు దేవాలయాల్లో మంగళవారం శివముక్కోటి ఉత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పుష్యమాస శుక్లపక్ష పౌర్ణమిని ప్రతి సంవత్సరం శివముక్కోటిగా ప్రజలు జరుపుకుంటారు. మార్గశిరమాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి శ్రీమహావిష్ణువుకు ఎంత ప్రీతిపాత్రమైనదో, శివముక్కోటి పరమశివునికి అంతే ఇష్టమైనంది. ముక్కోటి ఏకాదశికి శ్రీమహావిష్ణువు ఉత్వర ద్వారదర్శనం జరిగినట్లే శివముక్కోటికి పార్వతిపరమేశ్వరుల ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. శివముక్కోటి సందర్భంగా నగరంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక అర్చనలు, ఏకాదశ రుద్రాభిషేకాలు జరిగాయి. రంగారాయుడు చెరువు వద్దనున్న శ్రీ భువనేశ్వరి సమేత పశుపతీశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవాసమితి ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అటు సంతపేట సాయిబాబా మందిరంలోని శివాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో ఏకాదశ రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్వతి పరమేశ్వరుల ఉత్సవమూర్తుల ద్వారదర్శనంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అళహరి చెంచలరావు శివముక్కోటి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేశవస్వామిపేట శ్రీగంగాపార్వతి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, కొత్తపట్నం బస్టాండులోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం, మంగమూరురోడ్డులోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలోని శివముక్కోటి పర్వదినం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని బారులు తీరారు.

సంతపేటలో సాయిబాబా ఆలయంలో దర్శనమిస్తున్న శివుడు



సంక్షిప్తంగా

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాలుడు మృతి

వేటపాలెం, జనవరి 2: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రామానగర్‌కి చెందిన బాలుడు షేక్ జనైద్ (4) గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం మృతి చెందాడు. 2017 డిసెంబర్ 31వ తేదీన రామానగర్‌కి చెందిన షేక్ సుభానీ తన కూతురు, కొడుకు జనైద్‌తో కలసి ముగ్గురు మోటార్ బైక్ పై బైపాస్ రోడ్డు అవతల గల జబ్బార్ కాలనీ నుండి వేటపాలెం వైపు వస్తున్నారు. ఆ సమయంలో జబ్బార్ కాలనీవైపుకు వెలుతున్న ఆటో ఢీకొంది. బైక్‌పై వెలుతున్న తండ్రి ఇద్దరు పిల్లలు రోడ్డుపై పడి పోయారు. తండ్రి, కూతరుకి స్వల్ప గాయాలయ్యాయి. కుమారుడు జనైద్‌కి తీవ్రగాయాలైనాయి. బాలుడిని గుంటూరుకు తరలించగా అక్కడ మృతిచెందాడు. ఎస్‌ఐ యు వెంకటకిష్టయ్య కేసు నమోదు చేశారు.

మోటారుసైకిల్ అదుపుతప్పి యువకుడికి గాయాలు

మద్దిపాడు, జనవరి 2 : కొలచన కోట సమీపంలో మంగళవారం మోటారుసైకిల్ అదుపుతప్పి యువకుడికి గాయాలయ్యాయి. తాళ్ళూరుకు చెందిన పి.రామారావు ఒంగోలుకు మోటారు సైకిల్‌పై బయలుదేరాడు. కొలచన కోట సమీపంలో టిప్పర్ ఎదురు రావడంతో సడన్ బ్రేక్ వేయగా మోటారు సైకిల్ అదుపుతప్పి పడిపోయింది. దాంతో రామారావుకు గాయాలయ్యాయి. అతడిని ఒంగోలుకు తరలించారు.

లారీ ఢీకొని మోటారు సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, జనవరి 2 : గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రంవద్ద మంగళవారం లారీ ఢీకొని మోటారుసైకిల్‌పై వెళ్తున్న ఎల్.నరసింహారాజుకు గాయాలయ్యాయి. సడన్ బ్రేక్ వేయడంతో మోటారు సైకిల్ లారీని ఢీకొట్టింది.

ఇరువర్గాల ఘర్షణ - 8 మందికి గాయాలు

మార్కాపురం, జనవరి 2: మండలంలోని వేములకోట పంచాయతీ పరిధిలో జంకె రామిరెడ్డి కాలనీలో సోమవారం రాత్రి ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 8 మంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జెట్టిబోయిన పెద్ద చెన్నయ్య, కన్నెబోయిన ప్రసాదు, శివకుమార్‌ల మధ్య గతంలో కొన్ని వివాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి మద్యం సేవించి పెద్ద చెన్నయ్య దూషణకు దిగారంటూ కన్నెబోయిన ప్రసాదు, వెంకటేశ్వర్లు, మరో ముగ్గురు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవటంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిలో మొత్తం 8 మంది తీవ్రంగా గాయపడి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. జెట్టిబోయిన పెద్ద చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కన్నెబోయిన కుటుంబీకులు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శివకుమార్ కూడా ఫిర్యాదు చేయటంతో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ యస్‌ఐ యస్.మల్లికార్జునరావు తెలిపారు. క్షతగాత్రులను మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరామర్శించారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున్న కందుల నారాయణరెడ్డి

రోడ్డు ప్రమాదంలో మాజీ విలేకరి కృష్ణమోహన్ మృతి

- విషాదంలో కుటుంబ సభ్యులు
- నివాళులర్పించిన ఎమ్మెల్యే రవికుమార్, జర్నలిస్టు సంఘం నాయకులు

అద్దంకి టౌన్ , జనవరి 2: అద్దంకిలో పలు దినపత్రికలలో విలేకరిగా పనిచేసి, ప్రస్తుతం విజయవాడ ఏసీబీ కోర్టులో చిరు ఉద్యోగిగా చేస్తున్న చింతపల్లి కృష్ణమోహన్ (35) మంగళవారం మార్టూరు మండలం బొల్లాపల్లి టోల్ గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కృష్ణమోహన్ గతంలో అద్దంకిలోని పలు దినపత్రికలకు విలేకరిగా పనిచేశాడు. పత్రికలో పని చేస్తునే కోర్టుకు సంబంధించి పరీక్షలు రాసి కోర్టులో ఉద్యోగం పొందాడు. ప్రస్తుతం విజయవాడ ఏసీబీ కోర్టులో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. వారానికి ఒకసారి అద్దంకి వచ్చి వెళ్తూ ఉంటాడు. ఈ క్రమంలోనే మంగళవారం వేకువ జామున అద్దంకి వచ్చేందుకు మేదరమెట్ల వైపు వస్తున్న కారులో ఎక్కాడు. ఆ కారులో మొత్తం నలుగురున్నారు. కృష్ణమోహన్ డ్రైవర్ సీట్ పక్కన కూర్చున్నాడు. ఉదయం 7.30 గంటల సమయంలో డ్రైవర్ నిద్రమత్తులో ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. కృష్ణమోహన్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికు భార్య, పాప, బాబు ఉన్నారు. కృష్ణమోహన్ మృతితో అద్దంకిలో ఉంటున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. మృతదేహాన్ని చిలకలూరి పేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాన్ని అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్, కరి పరమేష్, రాజేంద్రతో పాటు అద్దంకి మీడియా సభ్యులు నాతాని సురేష్ సందర్శించి నివాళులర్పించారు. కృష్ణమోహన్ గతంలో అద్దంకి నియోజకవర్గ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శిగా పని చేశారు. కృష్ణమోహన్ మృతి విషయం తెలుసుకున్న ఏపిడబ్ల్యూజె, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెన్నుపాటి రాంబాబు, జిల్లా అధ్యక్షుడు అలుగుల సురేష్‌తోపాటు అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, పంగులూరు, మేదరమెట్లకు చెందిన విలేకర్లు సంతాపాన్ని తెలియజేశారు. బుధవారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని అద్దంకి తీసుకువస్తారని కుటుంబ సభ్యులు తెలియజేశారు.



సంఘటన స్థలంలో నుజ్జునుజ్జయిన కారు



కృష్ణమోహన్ మృతదేహం

చింతలపాలెంలో ఘర్షణ

పీసీపల్లి, జనవరి 2 : తన భర్తకు మద్యం తాపి చెడువ్యసనాలకు బానిస చేస్తున్నాడంటూ మరిదిపై వదినా, ఆమె కొడుకులు దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం మండలంలోని చింతలపాలెంలో జరిగింది. అందిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గోచిపాతల కొండలరావు, నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం నుండి తన అన్నతో కలిసి మద్యం సేవిస్తున్నాడు. తన భర్తను మద్యానికి బానిసను చేస్తున్నాడనే కోపంతో కొండమ్మ, ఇద్దరు కుమారులతో కలిసి కొండలరావుపై దాడి చేశారు. గాయపడ్డ కొండలరావు కనిగిరి వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రిలో బాధితుడు వద్ద నుండి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

భార్యపై భర్త దాడి

చీరాల, జనవరి 2 : భార్యపై భర్త, అతని రెండవ భార్య చేసిన దాడిలో మొదటి భార్య గాయపడిన సంఘటన మంగళవారం చినగంజాం మండలం కడవకుదురులో జరిగింది. ఏసుబాబు మరో వివాహం చేసుకుని భార్య సుభాషిణిని హింసిస్తున్నాడు. మంగళవారం ఏసుబాబు, అతడి రెండో భార్యలు కలిసి మొదటి భార్య సుభాషిణిపై దాడి చేసి గాయపరిచారు. సుభాషిణి చీరాల ఏరియా వైద్యశాలలో చేరింది. అవుట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

అక్కపై తమ్ముడి దాడి

చీరాల, జనవరి 2 : మండల పరిధిలోని రామకృష్ణాపురంలోని శ్రీనివాస నగర్‌కు చెందిన అన్నపురెడ్డి దుర్గాభవానీపై ఆమె తమ్ముడు రఘు దాడిచేసి గాయపరిచాడు. అవుట్‌పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గాభవానీ ఆమె వదిన నాగమణిని తనకు రావాల్సిన రూ.32వేలు నగదువిషయమై ప్రశ్నించింది. అది ఘర్షణకు దారితీసింది. నాగమణిని డబ్బు ఎందుకు అడిగావని ప్రభు తన అక్క దుర్గాభవానీపై దాడిచేసి గాయపరిచాడు. దుర్గాభవానీ ఏరియా వైద్యశాలలో చేరింది. అవుట్‌పోస్ట్ పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్న సీఎం

దర్శి, జనవరి 2 : జన్మభూమి-మాఊరు గ్రామసభలో ప్రసంగించిన స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థి విజయ్‌కుమార్ ప్రతిభ పాటవాలను సీఎం చంద్రబాబు ప్రశసించారు. గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతు న్న విద్యార్థి విజయ్‌కుమార్ వేదికపైకి వచ్చి ప్రసంగించేందుకు అవకాశం కల్పించాలని కోరగా అంగీకరించారు. సుమారు 5 నిమిషాలు అనర్గళంగా ప్రసంగించి సభికుల ప్రశంసలు పొం దారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను క్షుణ్ణంగా వివరించడంతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతంగా పాలిస్తున్నారని ఉదాహరణలతో వివరించి అబ్బురపరిచాడు. ప్రజలు ప్రభుత్వానికి సంపూర్ణ మద్ధతు ఇవ్వవలసిన అవసరాన్ని వివరిస్తూ, ప్రజల బాధ్యతను తెలియజేస్తూ మాట్లాడడంతో ప్రజలు కూడా చప్పట్లతో హర్షామోదం తెలిపారు. విజయ్‌కుమార్ ప్రసంగాన్ని విని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా చెప్పలేని విధంగా చిన్నారి ప్రభుత్వ పథకాలను వివరించాడని ప్రశసించారు. భవిష్యత్‌లో ఏమి కావాలని అనుకుంటున్నవని విద్యార్థిని చంద్రబాబు అడుగగా డాక్టర్ అవుతానని చెప్పాడు. డాక్టరు కావాలంటే ఏమి చదవాలని ప్రశ్నించగా ఇంటర్మీడియట్ చదివి నిట్ పరీక్ష రాసి అర్హత సాధించాలని విజయ్‌కుమార్ చెప్పాడు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థికి ఎంత ముందుచూపు ఉందో గమనించాలని కోరారు. ప్రజలు కూడా భవిష్యత్ ప్రణాళికతో ముందకు సాగాలని, ఉపాధ్యాయులు కూడా జాగ్రత్తగా చదువులు చెప్పాలని లేకుంటే విద్యార్థులే చదువులు చెప్పే పరిస్థితి నెలకొంటుందని సీఎం చంద్రబాబు చమత్కరించారు. అంతకముందు గురుకుల పాఠశాలలో చదువుతున్న మరో విద్యార్థి వై.తిమోతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాల నుంచి మాట్లాడగా వేదికపై ఉన్న సభికులు విద్యార్థి ప్రసంగాన్ని ఆలకించారు. ప్రపంచం అంతా టెక్నాలజీతో ముందుకు సాగుతుందని, ప్రజలందరూ టెక్నా లజీని వినియోగించుకొని అభివృద్ధి పథంలో పయనించాలని చంద్రబాబు కోరారు.



విద్యార్థికి ట్యాబ్‌ను అందజేస్తున్న సీఎం

రూ.50 వేలు ఆర్థికసాయం

సీఎం చంద్రబాబు పేద కుటుంబానికి చెం దిన విద్యార్థి విజయ్‌కుమార్‌కు రూ.50వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆ నగదు ను విద్యార్థి పేరుతో డిపాజిట్ చేయాలని కలెక్టర్ వినయ్ చంద్‌ను ఆదేశించారు. ఎంతో చురుకైన ఈ విద్యార్థి ఉన్నత చదువులు చదువుకునేందుకు భవిష్యత్‌లో ఏ అవసరం వచ్చిన ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా 185 గురుకుల పాఠశాలలో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేశామని సీఎం వివరించారు.

గిద్దలూరు

క్యాలెండర్ ఆవిష్కరణ

గిద్దలూరు, జనవరి 2: పట్టణంలోని చిన్నమసీదు ఆవరణలో మంగళవారం ఎంపీజే క్యాలెండర్‌ను ఆ సంస్థ అధ్యక్షుడు నాదర్‌భాషా తదితరులు ఆవిష్కరించారు. సామాజిక సమస్యల పరిష్కారానికి, రుగ్మతల అంతానికి ఎంపీజే అలుపెరగని పోరాటం చేస్తోందని నాదర్‌భాషా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాయతే ఇస్లామిహింద్ అధ్యక్షుడు మహబూబ్‌అలీ, కార్యదర్శి అహమ్మద్ ఖాన్, షాదీఖానా అధ్యక్షుడు ఖాదర్‌ఖాన్, యూటీఎఫ్ నాయకులు ఖాశింఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆలయ చైర్మన్‌కు అన్నా పరామర్శ



ఈశ్వర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

రాచర్ల, జనవరి 2: మండలంలోని రామాపురంలో రాములవారి ఆలయం చైర్మన్ అన్నపురెడ్డి ఈశ్వర్‌రెడ్డిని మంగళవారం మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పరామర్శించారు. ఈయన కొద్దిరోజులుగా అనారోగ్యంతో వున్నారు. అనంతరం గ్రామంలోని రాములవారి ఆలయం, సిద్ధిభైరవేశ్వర ఆలయాల్లో పూజలు చేశారు. ఈయన వెంట సత్యవోలు మాజీ సర్పంచి పాలుగుళ్ళ రంగస్వామిరెడ్డి, మాజీ మండల జన్మభూమి కమిటీ సభ్యుడు సీఆర్‌ఐ మురళి, మండల ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షుడు అన్నా రంజిత్‌కుమార్, పాలుగుళ్ళ శివారెడ్డి పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

కొమరోలు, జనవరి 2: మండలంలోని కూరాకువానిపల్లెలో వరిగడ్డివాము దగ్ధమైంది. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. రూ.16 వేలు నష్టం వాటిల్లినట్లు యజమాని తెలిపారు.

బ్రిడ్జికి నిధులు మంజూరు చేసినందుకు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

బేస్తవారపేట, జనవరి 2: బేస్తవారపేట మండలంలోని పందిళ్ళపల్లె గ్రామానికి వెళ్లే రహదారిలోని శంకువాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.24 కేటాయింపుపై గ్రామస్తులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

- ప్రత్యేకాధికారి, లాగింగ్ డీఎఫ్‌వో నాగేశ్వరరావు
- ప్రారంభమైన జన్మభూమి మాఊరు సభలు

రాచర్ల, జనవరి 2: ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేసేందుకే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు మండల ప్రత్యేక అధికారి, గిద్దలూరు లాగింగ్ డీఎఫ్‌వో జి.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఒద్దులవాగుపల్లి, సోమిదేవిపల్లి గ్రామాలలో మంగళవారం జరిగిన జన్మభూమి సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులు, పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒద్దులవాగుపల్లిలో 43 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సాక్షరభారత్ కేంద్రాలలో చదువుకున్న ఒద్దులవాగుపల్లిలో 43 మందికి, సోమిదేవిపల్లిలో 37 మందికి సాక్షరభారత్ సర్టిఫికెట్లను అందజేశారు. అయితే నాలుగో విడత జన్మభూమిలో రేషన్‌కార్డుల కోసం అర్జీలు పెట్టుకున్నా ఇంతవరకు రాలేదని అనేక మంది అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గత జన్మభూమిలోనే ఇచ్చిన అర్జీలకు ఇంతవరకు పరిష్కారం లేదని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుమలవీడు ప్రభుత్వ వైద్యశాలకు చెందిన సిబ్బంది ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బద్దిటి నాగరత్నం, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి, తహసీల్దార్ ఎలిజబెత్ రాణి, రెవెన్యూ అధికారి షేక్ నాయబ్‌రసూల్, హౌసింగ్ ఏఈ షేక్ ఖదీర్ భాషా, వ్యవసాయ శాఖాధికారి షేక్ మహబూబ్‌భాషా, సర్పంచులు ఎం.రామసుబ్బమ్మ, ఎ.సుబ్బలక్ష్మమ్మ ఉపాధి హామీ ఈసీ షేక్ తమీమ్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

గిద్దలూరు, జనవరి 2 : ఐదో విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభలలో సమస్యలపై దరఖాస్తులు వెల్లువెత్తాయి. మండలంలోని ముండ్లపాడు, ఆదిమూర్తిపల్లి గ్రామాలలో, గిద్దలూరు మున్సిపాలిటీలో గ్రామసభలు ప్రారంభమయ్యాయి. తెల్లరంగు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, పక్కాగృహాలు మంజూరు చేయాలంటూ పెద్ద ఎత్తున దరఖాస్తులు అందజేశారు. పట్టాదారు పాస్‌పుస్తకాల మంజూరు, ఆన్‌లైన్‌లో సర్వే నెంబర్ల చేర్పులు, మార్పులు, రోడ్లు, నీటి సమస్యపై కూడా దరఖాస్తులు అందచేశారు. ఆయా కార్యక్రమాలలో డీఎఫ్‌వో షేక్ ఖాదర్ భాషా, మున్సిపల్ కమిసనర్ పి.క్రిష్ణమూర్తి, ఎంపీడీవో జె.రాజశేఖర్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ రఘురామిరెడ్డి, ఏపీవో రమణి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, పట్టుపరిశ్రమశాఖ అధికారి నారాయణరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వీఆర్వోలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించారు. పట్టణంలోని శ్రీవివేకానంద జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



సాక్షరభారత్ సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు



ఎల్‌కోటలో మాట్లాడుతున్న జడ్పీటీసీ

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కంభం, జనవరి 2: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జడ్పీటీసీ సయ్యద్ జాకీర్ అన్నారు ఐదో విడత జన్మభూమి మా వూరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని యల్.కోట, ఔరంగబాద్ గ్రామాల్లో నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా జాకీర్ పాల్గొన్నారు. ఎంపీడీవో గాలెయ్య సొంత పంచాయతీ యల్‌కోటలో వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. నాలుగో విడత జన్మభూమిలో రేషన్‌కార్డులు, నివేశన స్థలాలు, పింఛన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ విడతలో మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యల్‌కోట సర్పంచి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గని నారాయణమ్మ, తహసీల్దార్ ఉషారాణి అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



బేస్తవారపేటలో సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రవికుమార్ యాదవ్



కొమరోలులో అర్హులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కామూరి అమూల్య

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

అర్ధవీడు(బేస్తవారపేట) జనవరి 2: టీడీపీతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ నన్నేబోయిన రవికుమార్ అన్నారు. మంగళవారం మంలంలోని బొల్లుపల్లెలో జరిగిన జన్మభూమి మా వూరు గ్రామ సభలో ఎంపీపీ పాల్గొన్నారు. గ్రామంలో పింఛన్లు, నివేశన స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

కొమరోలు, జనవరి 2: ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లె, అల్లినగరం పంచాయతీల్లో సభలను నిర్వహించారు. ఈ సమావేశాలకు ఆయా గ్రామసర్పంచులు రాగి కృపమ్మ, వెంకటయ్యలు అధ్యక్షత వహించారు. బ్రాహ్మణపల్లె, అల్లినగరం పంచాయతీల్లో ఒకే సమయానికి సభలను నిర్వహించటంతో అధికారులు సమన్వయ లోపంతో అందరూ పాల్గొనలేకపోయారు. ఉదయం ఒక కార్యక్రమాన్ని, మధ్యాహ్నం ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నట్లయితే అధికారులందరూ సభలో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకునే అవకాశం ఉండేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.నరసయ్య, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో వెంకటేశ్వర్లు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సత్వరమే సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు, జనవరి 2: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మున్సిపల్ ఉద్యోగులను ఆదేశించారు. పట్టణంలోని యాదవ వీధికి చెందిన మహిళలు మంగళవారం ఎమ్మెల్యేని కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గత వారం రోజులుగా కుళాయిల్లో నీరు రాక ఇక్కట్లకు గురవుతున్నామని, మురికినీటి కాలువలను సక్రమంగా శుభ్రం చేయడం లేదని వాపోయారు. ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ ఏఈ భూపాల్‌ను, శానిటరి ఇన్స్‌పెక్టర్ సి.హెచ్.వీరబ్రహ్మంను పిలిపించారు. రెండు వారాల్లోగా బోరులో కొత్త మోటారు ఏర్పాటు చేయాలని, రెండు మూడు రోజుల్లోగా వాల్వ్‌ను బిగించి రోజుమార్చి రోజు నీటిని వదలాలని, అంతవరకు తగినన్ని ట్యాంకర్లను పంపి నీటిని అందించాలని ఆదేశించారు. యాదవ వీధిలో పక్కవీధుల కంటే కాలువలు తక్కువ ఎత్తులో ఉన్నందున ఎక్కువ పర్యాయాలు మురికిని తొలగించి శుభ్రంగా ఉంచాలని శానిటరి ఇన్స్‌పెక్టర్ బ్రహ్మంను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆదేశించారు.



మున్సిపల్ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సినిమాలు

గిద్దలూరు

జకృష్ణ - హలో
శ్రీనివాస - జూలియెట్
వెంకటేశ్వర - ఎంసీఏ
నటరాజ్ - రాజా ది గ్రేట్

బయోమెట్రిక్‌లో 'ప్రకాశం' ఫస్టు

ఒంగోలు విద్య, జనవరి 2: పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానంలో ఈ- హాజరు నమోదులో జిల్లా గత నాలుగు రోజులుగా ప్రథమ స్థానంలో ఉన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వి.ఎస్.సుబ్బారావు తెలిపారు. జిల్లాలోని 3,100 పాఠశాలల్లో 93.70 శాతం ఉపాధ్యాయులు తమ హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేశారని తెలిపారు. వరుసగా గత నాలుగు రోజులుగా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినందకు పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయ ఐటీ సెల్ ఇన్‌చార్జిలు శ్రీనివాస్, రమేష్‌లు డీఈవో సుబ్బారావును, ఏఎస్‌వో జె. కృష్ణకుమార్‌ను, జిల్లా నోడల్ పర్సన్ పి.అజీంబాషాను, మండల నోడల్ పర్సన్‌లను అభినందిస్తూ సందేశం పంపారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ఇ-హాజరునమోదులో ముందుండాలని వారు అకాంక్షించారు.

స్లాస్ పరీక్ష వాయిదా

ఒంగోలు విద్య, జనవరి 2: స్టేట్ లెవెల్ అచీవ్‌మెంట్ సర్వే-2017 పరీక్షను వాయిదా వేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్లాస్ -2017 పరీక్ష ఈనెల 5 నుంచి 8 వరకు పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉంది. అయితే మంగళవారం నుంచి ఈనెల 11వ తేది వరకు జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నిర్దేశించిన అంశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లా విద్యాధికారులు స్లాస్ -2017 పరీక్షను వాయిదా వేయమని కోరారు. డీఈవోల విజ్ఞప్తి మేరకు పరీక్షను వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సర్వే పరీక్షను తరువాత ఎప్పుడు నిర్వహించేది షెడ్యూలు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

సా...గుతోంది

- సిమెంటు రోడ్డు నిర్మాణానికి గ్రహణం
- రోజులుగా నిలిచిపోయిన పనులు
- కొద్దిపాటి పనులు పూర్తి కాని వైనం

మార్కాపురం, జనవరి 2: పట్టణంలో రూ.11 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభం కావడం, వెంటనే నిలిచిపోవడం జరుగుతోంది. ఒప్పందం ప్రకారం ఫిబ్రవరి 28 నాటికి పూర్తి కావాల్సి ఉండగా కొద్దిపాటి పనులు మాత్రమే జరిగాయి. దీంతో రోడ్డు నిర్మాణం పూర్తిపై నీలినీడలు కమ్ముకున్నాయి. పట్టణంలో మార్కెట్‌యార్డువైపూ, తర్లుపాడు రోడ్డువైపూ ఇరువైపులా సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని రూ.11 కోట్లతో 2016 నవంబరులో ప్రారంభించారు. ఒంగోలుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ టెండరు ద్వారా ఈ పనిని దక్కించుకున్నాడు. గతేడాది ప్రభుత్వం రూ.11 కోట్లను విడుదల చేసింది. సిమెంట్‌రోడ్లు నిర్మాణంతోపాటు మధ్యలో డివైడర్ ఏర్పాటుకు రూ.9 కోట్ల 23లక్షలు మంజూరుకాగా మిగిలిన మొత్తం సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుకు విద్యుత్ లైన్లు పునరుద్ధరకు కేటాయించారు. ప్రస్తుతం ఆర్టీసీ డిపో వద్ద నుంచి మార్కెట్‌యార్డు వద్ద హైవే వరకు వేయాల్సిన సిమెంట్ రోడ్డు పనిని ప్రారంభించినప్పటికీ కొద్దిపాటి పని జరగగానే ఇప్పటికి రెండు సార్లు పనులు నిలిపివేశారు. దీనికి కారణం మొదటి సారి అక్కడ వాడుతున్న ఇసుక సరైనది కాదని అధికారులకు కొందరు ఫిర్యాదుచేసి పనులు నిలిపివేయాలని చెప్పినట్లు తెలుస్తోంది. ఆ తరువాత తిరిగి మెటీరియల్‌ను మార్చి ఒక వారం రోజుల పాటు పని జరిగిన తరువాత మళ్లీ ఇప్పుడు 10 రోజులుగా పనులు నిలి చిపోయాయి. పదే పదే పనులు నిలిచిపోవటానికి కాంట్రాక్టర్ అశ్రద్ధో, కాంట్రాక్టరుతో విభేదించి పనులను ఆపివేశారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు చొరవ తీసుకొని రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం వుంది.


నిలిచిపోయిన సిమెంటు రోడ్డు పనులు

జీఎస్టీ రిటర్న్నులలో సవరణలకు అవకాశం

- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ
- వ్యాపారులకు ఉపశమనం

ఒంగోలు కర్నూల్‌రోడ్డు, జనవరి 2: జీఎస్టీ రిటర్నులలో తప్పుల సవరణలకు అవకాశం కల్పిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జీఎస్టీ కింద నమోదై జరి పిన లావాదేవీలపై నెలవారీ రిటర్నులు దాఖలు చేసే జీఎస్టీ ఆర్-3 బి వ్యాపారులు రిటర్నులలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు ఈ ఉత్తర్వులు అవకాశం కల్పిస్తున్నాయి. జిల్లాలోని జీఎస్టీ ఆర్-3బి కాంపోజిషన్ పథకం పరిధిలోని పన్ను చెల్లింపుదారులు మినహా మిగిలిన వ్యాపారులందరూ ప్రతినెలా జరిపిన లావాదేవీలపై ఆన్‌లైన్‌లో రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. వీరు 2018 మార్చి వరకు ప్రతినెలా, ఆ తరువాత నెల 20వ తేదీలోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఇందులో నెలవారీ రిటర్నులు తొలుత లెక్కించిన జీఎస్టీలో తప్పులుంటే వాటిని సరిదిద్దుకుని మళ్ళీ రిటర్నులు దాఖలు చేయవచ్చు.

పెనాల్టీ భయం అక్కరలేదు

జీఎస్టీ ఆర్-3బి కింద వ్యాపారులు చేసిన రిటర్నులలో తప్పులు సరిదిద్దుకుంటే పెనాల్టీ పడుతున్న భయం అవసరం లేదని అధికారులు అంటున్నారు. ఇలా సరిదిద్దుకోవటం ద్వారా సరైన టాక్సు క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకొనే వెసులు బాటు కూడా కలుగుతుందని ఉత్_ర్వులలో సూచించారు. దేశవ్యాప్తంగా జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత వ్యాపారులు వారు నిర్వహించిన లావాదేవీలై పన్ను చెల్లిం పులను సరిగ్గా లెక్కించటం కష్టతర మవుతుందన్నది. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఉత్తర్వుల ద్వారా గతంలో వేసిన రిటర్న్ ఫామ్‌లో మార్పులు చేర్పులు చేసుకోనేందుకు వ్యాపారులకు అవకాశం వుండటంతో వారికి ఉపశమనం కలుగుతుందని శాఖాధికారులు వెల్లడిస్తున్నారు.

నగర పంచాయతీకి నిధుల కొరత

- మారని చీమకుర్తి రూపురేఖలు
- డీపీఆర్‌లకే పరిమితమైన అభివృద్ధి పనులు
- పట్టణ వాసులకు ఆటవిడుపు కరువు
- నేడు మంత్రి నారాయణ రాక



చీమకుర్తి నగర పంచాయతీ కార్యాలయం

చీమకుర్తి, జనవరి 2: చీమకుర్తికి నగర పంచాయతీ హోదా వచ్చి ఆరేళ్లు పూర్తయింది. పేరుకే నగర పంచాయతీ తప్ప అప్పటికీ ఇప్పటికీ పట్టణ రూపురేఖల్లో ఎటువంటి మార్పు చోటు చేసుకోకపోవడం గమనార్హం. అబివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి ఆక్కడే అన్న చందంగా మారింది. పన్నుల భారం తమకు అదనం అన్న భావన పట్టణ ప్రజల్లో ఉంది. గెలాక్సీ పట్టణంగా పేరుగాంచిన చీమకుర్తి పట్టణంలో పచ్చదనం, పారిశుధ్యం కొరవడగా గ్రానైట్ పరిశ్రమల పుణ్యమా అని దుమ్ము, ధూళి ప్రజల పాలిట శాపంగా మారింది. పంచాయతీగా ఉన్నప్పుడు గ్రానైట్ పరిశ్రమ నుంచి ఏటా మూడు కోట్ల రూపాయలు వరకు ఆదాయం సమకూరేది. దీంతో పలు ఆభివృద్ధి పనులు చేపట్టేవారు. ప్రస్తుతం మున్సిపాలిటీ హోదాతో అందాల్సిన రాయల్టీ నిలిచిపోయి నిధుల కొరత ఏర్పడింది. పన్నుల రూపేణా వచ్చే నిధులు కార్యాయ నిర్వహణ, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలకే సరిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులను నిర్దేశించిన పనులకే ఉపయోగించాల్సి ఉంది. దీంతో ఇతరత్రా పనులు నిర్వహించాలంటే నిధుల సమస్య ఎదురవుతుంది.

పచ్చదనం, ఆహ్లాదం కరువు

పట్టణంలో కనీసం ఒక పార్కు కూడా లేకపోవడంతో పట్టణ వాసులకు ఆటవిడుపు కరువయింది. డంపింగ్ యార్డు ఏర్పాటుకు ఇతరత్రా ఆబివద్ధి పనులకు నిధులతో పాటు స్థల సమస్యకూడా ప్రధాన అవరోధంగా మారింది. నగర పంచాయతీ నూతన కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరై ఐదేళ్ళు దాటుతున్నా ఇంతవరకు నిర్మాణ పనులకు భూమి పూజకు కూడా నోచుకోలేకపోయింది. రెవెన్యూ అధికారులు స్థల ఆనుమతిలో తీవ్రజాప్యం చేస్తున్నారు. దీంతో ఇరుకు గదుల్లోనే ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తోంది.

పీడిస్తున్న నీటి సమస్య

ఇక పట్టణాన్ని తాగునీటి సమస్యపట్టి పీడిస్తోంది. చెంతనే రామతీర్థం ఉన్నా తాగు నీటి కోసం కటకటలాడే పరిస్థితి. సుదూరంగా ఉన్న కనిగిరి, కందుకూరు ప్రాంతాలకు రామతీర్థం నుంచి తాగునీరు సరఫరా అవుతోంది. కానీ పక్కనే ఉన్న చీమకుర్తికి మాత్రం నీరు అందడంలేదు. రిజర్వాయర్ నుంచి నేరుగా పట్టణానికి తాగునీటి సరఫరా చేసే పథకంపై నగర పంచాయతీ అధికారులు ఇప్పటికే పలుమార్లు డీపీఆర్‌ను తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. తాజాగా రూ.82 కోట్ల అంచనాతో నివేదికలు అందజేశారు. వాటికి ఇంతవరకు అనుమతి లభించలేదు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఆస్తవ్యస్తంగా ఉండడంతో జబ్బులకు హేతువుగా మారింది. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులకు కేరాఫ్‌గా చీమకుర్తి నిలిచింది. మన్యం తరువాత రాష్ట్రంలోనే అత్యధిక విషజ్వరాలు పట్టణంలో నమోదు కావడం పట్టణ పారిశుధ్యానికి ఆద్దం పడుతోంది. ఇక పక్కాగృహాలు, పేదలకు నివేశన స్థలాలు నగర పంచాయతీ అయిన తరువాత దక్కలేదు. ఈ పరిస్థితుల్లో తొలిసారిగా మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ బుధవారం పట్టణంలోని గ్రామ సభకు హాజరు కానున్నారు. సహచర మంత్రి శిద్దా రాఘవరావు స్వస్థలమైన చీమకుర్తి పట్టణ అభివృద్ధిపై మంత్రి నారాయణ దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- జన్మభూమి-మావూరు సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి
- నేకునాంబాద్ రోడ్డుకు రూ.1.80 కోట్లు మంజూరు

బేస్తవారపేట, జనవరి 2: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం బేస్తవారపేట మండలంలోని నేకునాంబాద్‌లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పంటల నష్టపరిహారం నమోదు కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలన్నారు. విద్యుత్ అధికారులు రైతులకు సహకరించాలని ఎటువంటి నోటీసులు లేకుండ విద్యుత్ కనెక్షన్లు తొలగించడం సరైన పద్ధతి కదన్నారు. నేకునాంబాద్, చింతలపాలెం, గొట్టమిండ్లలో రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటులో ఆలస్యం జరుగుతుందని రైతులు వివరించగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. త్వరితగతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. నేకునాంబాద్ రోడ్డు నిర్మాణానికి రూ. 1.80 కోట్లు నిధులు మంజూరయ్యాయని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బేస్తవారపేట నుంచి నేకునాంబాద్ మీదుగా కోనపల్లె అడ్డరోడ్డు వరకు ఈరోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామంలో 14 మందికి నూతన పింఛన్లు, అర్హులందరికీ రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ చేశారు. అంగన్‌వాడి ఆధ్వర్యంలో గర్భినులకు సీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. చౌకధరల దుకాణంలో చంద్రన్న సంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, సర్పంచి యామా సుహాసిని, యామా శ్రీనివాసులు, తహసీల్దార్ కె.నాగేశ్వరరావు, చెట్టిచెర్ల సర్పంచి తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి, హౌసింగ్ అధికారి గోరంట్లయ్య, ఎంఈవో జింకా వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ ఒంగోలు అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జగ్గంబోట్ల కృష్ణాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎంపీడీవో యం.దస్తగిరి పాల్గొని అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శెట్లెం రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి,


చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

జీవనాధారంపై దెబ్బకొట్టొద్దు

- అటవీ ప్రాంత అభివృద్ధిపై దృష్టిపెట్టండి
- అధికారులకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సూచన

గిద్దలూరు, జనవరి 2 : అడవిని నమ్ముకుని జీవించే చెంచులు, మేదర పనివారు, పశుపోషకుల జీవనాధారంపై నిబంధనల పేరుతో దెబ్బకొట్టవద్దని గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అటవీశాఖ అధికారులను కోరారు. మంగళవారం డీఎఫ్‌వో షేక్ ఖాదర్ బాషా, పలువురు రేంజ్ అధికారులతో ఆయన సమావేశమై, సమస్యలపై చర్చించారు. అడవిలో బంక, ఇతరత్రా ఉత్పత్తులను సేకరించి అమ్ముకునే చెంచులపై, మోతబరువుతో వెదుర్లను తెచ్చుకుని బుట్టలు, తట్టలు విక్రయిస్తూ జీవించే వెదురు పనివారిపై, పశువులకు గడ్డి తెచ్చుకునే పశుపోషకులను నిబంధనల పేరుతో కేసులు పెట్టడం, జరిమానాలు విధించడం చేయవద్దని సూచించారు. పాపినేనిపల్లి చెక్‌పోస్టు వద్ద ఉంటున్న సిబ్బంది రైతులపై వేధింపులు ఎక్కువగా చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బు కోసం స్మగ్లింగ్‌కు పాల్పడే వారిపై మాత్రం కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం బోరు వేస్తున్న, అన్నదానం కోసం చిన్న పాటి షెడ్లు వేసుకుంటున్న వారిని అటవీ ఉద్యోగులు వేధింపులకు గురి చేస్తున్నారని డీఎఫ్‌వోకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.

ఎకో టూరిజంగా నల్లమల్ల..

నల్లమల అటవీ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేయాలని, అలాగే నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవాలయం వద్ద వాటర్‌ఫాల్స్ ఉన్న దృష్ట్యా అక్కడ కూడా టూరిజం ప్రగతికి ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సూచించారు. గుండ్లబ్రహ్మేశ్వరం ప్రాంతంలో కూడా టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. త్వరలోనే అటవీ, పర్యాటక శాఖ మంత్రులను ఈ ప్రాంతాలకు తీసుకుని వచ్చి, టూరిజం అభివృద్ధికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. అడవి నుంచి పులులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడవిలో బేస్‌క్యాంపులు, నీటి తొట్ల ఏర్పాటు చేయడం వల్ల పులులు గ్రామాల వరకు రావడం లేదని, ఆవులను మేత కోసం అడవికి పంపిన సందర్భాల్లో మాత్రమే కొన్నిసార్లు దాడులు చేస్తున్నాయని, నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పిస్తున్నామని డీఎఫ్‌వో షేక్ ఖాదర్‌బాషా ఈ సందర్భంగా వివరించారు.



సమస్యలపై అటవీ శాఖ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

- సీఎండీ ఎంఎం నాయక్



సిబ్బందితో మాట్లాడుతున్న సీఎండీ నాయక్

అద్దంకిటౌన్, జనవరి 2 : ప్రస్తుతం వస్తున్న అధునాతన పరికరాల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఏపీఎస్‌ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ఎంఎం నాయక్ ఆదేశించారు. మంగళవారం ఆయన అద్దంకి శింగరకొండ రోడ్డులోని డీఈ కార్యాయాన్ని, సబ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా 24 గంటల విద్యుత్‌ను ఎటువంటి అంతరాయం లేకుండా ఇస్తున్నారా? అని సిబ్బందిని ప్రశ్నించారు. ఎప్పటి సమాచారం అప్పుడు వచ్చేలా చూడాలన్నారు. అద్దంకి ప్రాంతంలో ఉన్న సబ్ స్టేషన్‌లు, వ్యవసాయ కనెక్షన్‌లు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్‌స్టేషన్ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రాంగణం మొత్తం మొక్కలు నాటాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అనవసరపు వస్తువులను అన్నింటిని తీసివేయాలన్నారు. విద్యుత్ అగిన వెంటనే సిబ్బంది స్పందించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తే సంబంధిత ప్రాంతాల్లోని వినియోదారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట టౌన్ ఏఈ శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

సైక్లింగ్‌ను అలవాటు చేసుకోవాలి

- బెటాలియన్ కమాండెంట్ నరసింహారావు

సింగరాయకొండ రూరల్, జనవరి 2 : ప్రతి ఒక్కరూ సైక్లింగ్‌ను అలవాటు చేసుకోవాలని బెటాలియన్ కమాండెంట్ నరసింహారావు సూచించారు. పట్టణంలోని స్థానిక పాకల రోడ్డు నుంచి పట్టణం చివర వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్ర శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు 1160 కిలోమీటర్లు సైకిల్‌యాత్ర చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఎస్‌పాఎఫ్ ఉన్నతాధికారులతో పాటు 15 వేల మంది సిబ్బంది విడతల వారీగా యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ప్రస్తుతం ఏలూరు నుంచి అల్లూరు వరకు యాత్రలో భాగంగా మంగళవారం సింగరాయకొండకు చేరుకున్నారు. మార్గ మధ్యలో ఈ బృందం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి, విద్యార్థులకు సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించింది. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించి, చాక్లెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి మాదిరెడ్డి ప్రతాప్, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ప్రత్యేక రక్షణదళం

శింగర కొండలో విద్యాశాఖ
కమిషనర్ ఉదయలక్ష్మి పూజలు

అద్దంకి, జనవరి 2 : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో విద్యాశాఖ కమిషనర్ ఉదయలక్ష్మి, అడిషినల్ ఎస్పీ ఉదయరాణి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పూజారులు, అధికారులు వారికి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వదించి, సత్కరించారు.



ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న కమిషనర్ ఉదయలక్ష్మి

సావిత్రీబాయి పూలే
ఉత్తమ ఉపాధ్యాయినులు వీరే

ఒంగోలు విద్య, జనవరి 2 : సావిత్రీ భాయ్ పూలే ఉత్తమ ఉపాధ్యాయినులను జిల్లా తెలుగు నాడు ఉపాద్యాయ సంఘం ఎంపిక చేసింది. బి.వరలక్ష్మమ్మ ఫిజికల్ డైరెక్టర్(జీహెచ్ఎస్, పొదిలి) కె.మల్లీశ్వరి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం(పందిళ్ల పల్లి, వేటపాలెం) , వై.సమత ఎస్‌జీటీ (వింజనంపాడు, యద్దనపూడి), ఎం.సుమలత స్కూలు అసిస్టెంట్ (గంగవరం, పర్చూరు.), ఎన్.శ్రవంతి కేజీబీవీ, ఎన్.శోభ (బిట్రగుంట, జరుగుమల్లి) , బి.హెబ్సిబా, కేజీబీవీ, ఎస్.సుకవిత ఐఈఆర్‌టీ (కనిగిరి) ఎంపికయ్యారు.

భక్తిశ్రద్ధలతో ఆరుద్రోత్సవం

చినగంజాం, జనవరి 2 : శ్రీ మహాశివుని జన్మదినోత్సవ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు శివాలయాల్లో మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. బ్రహ్మముహూర్తం నుంచి ఉదయం వరకు ఆలయాల్లో పంచామృతాలతో పరమేశ్వరునికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరిపారు. స్థానిక గంగాపార్వతి సమేత చిదంబరేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కె.అప్పారావు ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. నంది వాహనంపై దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను పలు రకాల పూలతో అలంకరించి, భక్తులను ఆలయం చుట్టూ ప్రదిక్షణలు చేయించి, దర్శనం కల్పించారు. కొత్తపాలెం బాలకోటేశ్వరస్వామి, సోపిరాల రామకోటేశ్వరస్వామి, కడవకుదురు గోకర్ణేశ్వరస్వామి ఆలయాల్లో, సంతరావూరు, గొనసపూడి, పెదగంజాం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ఆరుద్రోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

12న జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

ఇంకొల్లు , జనవరి 2 : నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా ప్రకాశం జిల్లా వాలీబాల్ అసోషియోషన్ వారి సౌజన్యంతో మండలంలోని దుద్దుకూరులో గ్రామపెద్దల సహకారంతో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ఈ నెల 12న నిర్వహించనున్నట్టు ఘట్టమనేని యూత్ ఫోర్స్ దుద్దుకూరు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 20 వేలు, ద్వితీయ రూ. 15 వేలు, తృతీయ రూ. 10 వేలు, నాల్గవ బహుమతులు రూ. 5 వేలు అందజేస్తామన్నారు. వివరాలకు 9951519519 నెంబరులో సంప్రదించాలని కోరారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 3, 5, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.



కర్కాటకరాశి: (జూన్22-జులై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహసంబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.



సింహరాశి: (జులై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగాభ్యాసాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతములకోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహసంబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల అంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పరిష్కార వేదిక నుంచి ఫోన్ వస్తే వాస్తవాలు తెలపండి

- **ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

దర్శి(అద్దంకి), జనవరి2: పరిష్కార వేదిక నుండి ఫోన్ వస్తే వాస్తవాలు తెలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'కొంతమంది పరిష్కార వేదిక నుండి వచ్చిన ఫోన్‌లను రిసీవ్ చేసుకోవడం లేదు. నా కంటే మీరు బిజీ కాదు కదా... కాబట్టి ఫోన్ వచ్చినప్పుడు మంచిని మంచిగా చెప్పండి... చెడును చెడుగా చెప్పండి. అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మీ సమాధానాలకు అనుగుణంగా సుపరిపాలన అందించడం జరుగుతుంది. ఆధార్ మాదిరిగా భూధార్ రాబోతుంది. భూములు కబ్జా కాకుండా ఉండేందుకు భూధార్ దోహద పడుతుంది. సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా అన్ని సెల్ ఫోన్ల ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. రాబోయే రోజుల్లో డిజిటల్ లాకర్ అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. దీని ద్వారా వైద్యులు అందించే పరీక్షలు మొదలు, చికిత్సలు కూడా అందులో భద్రపరుచుకునే అవకాశం ఉంటుంది. జన్మభూమిలో వచ్చిన ఆర్థికేతర సమస్యలను తక్షణమే అప్పటికప్పుడే పరిష్కరించాలి. ఆర్థికపరమైన సమస్యలను మాత్రం ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలి' అని అన్నారు.

ఫైబర్ గ్రిడ్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు

ఫైబర్‌గ్రిడ్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయన్నారు. 500 ఛానల్స్‌ను, ఇంటర్ నెట్, ఫోన్ ను ఉపయోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. భార్యభర్తలు చెరొక టీవీ పెట్టుకొని చూసుకునే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో పంచాయితీలకు స్టార్స్‌ను కేటాయించి అభివృద్ధిని అంచనా వేస్తామన్నారు. 10 అంశాలలో అభివృద్ధి సాధిస్తే 10 స్టార్స్ కేటాయిస్తామన్నారు. స్టార్స్ ఆధారంగా పెళ్ళిళ్ల జరిగే రోజులు వస్తాయన్నారు. తక్కువ స్టార్స్ ఉన్న గ్రామాలకు అమ్మాయిలను ఇవ్వాలంటే భయపడే పరిస్థితి ఉంటుందన్నారు. పోలీసు కేసులు ఎక్కువ ఉండే గ్రామాలకు కూడా ఒక స్టార్ ఇస్తే ఎలా ఉంటుందని చంద్రబాబు ప్రశ్నించారు.



ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

దొంగ తనాలు జరగకుండా ఆధునిక టెక్నాలజి వినియోగం

దొంగతనాలు జరగకుండా ఆధునిక టెక్నాలజి ని వినియోగించడం జరుగుతుందన్నారు. ఇంటికి తాళాలు వేసి వేరే గ్రామాలకు వెళ్లిన సమయంలో పోలీసు శాఖ ద్వారా ఆ ఇంటి వద్ద కెమెరాను ఏర్పాటు చేయడం ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకునే అవకాశం ఉంటుందన్నారు. దొంగలు ఇంటిలోకి ప్రవేశించే లోపే పోలీసులు వెళ్లి బేడీలు వేస్తారన్నారు.

జూదాలు ఆడటం ప్రమాదకరం

ఒకప్పటి సాంప్రదాయాలను ఇప్పుడు జూదాలు, బెట్టింగ్‌లుగా మారడం ప్రమాదకరమన్నారు. కోళ్ల కాళ్లకు కత్తులు కట్టి జూదంగా మార్చారన్నారు. ఎక్కడో క్రికెట్ జరుగుతుంటే ఇక్కడ బెట్టింగ్‌లకు పాల్పడుతూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వారసత్వాన్ని వక్రీకరించి జూదాలుగా మారుస్తున్నారు.

కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

కులమతాలకు అతీతంగా అందరు అన్ని పండుగలను కలసి జరుపుకోవాలన్నారు. ఒక ప్పుడు గ్రామాలలో కులాలతో సంబంధం లేకుండా వరుసలు పెట్టి పిలుచుకునే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు కులాలు, మతాలు మధ్య అంతరం పెరిగిపోయిందన్నారు. అన్ని పండుగలను గ్రామస్తులందరు కలసి ఒక చోట చేసుకున్నపుడే కులాల మధ్య అంతరం తొలగిపోతుందన్నారు. మతం ఒక విశ్వాసం మాత్రమేనని దాని ఆధారంగా విద్వేషాలు రెచ్చగొట్టుకోవడం సరికాదన్నారు.

జగ్జీవన్ జ్యోతి ద్వారా 75 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్

జగ్జీవన్ జ్యోతి పథకం ద్వారా 75 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులకు ఉచితంగా ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎల్‌ఈడి బల్బుల వినియోగం ద్వారా విద్యుత్ ఆదా జరుగుతుందన్నారు. పేద పిల్లల్లో మట్టిలో మాణిక్యాలు ఉన్నారని వారిని బాగా చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. పేద పిల్లల కలలను జయ ప్రదం చేసేందుకు విదేశీ విద్య కోసం 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. చంద్రన్న బీమా పథకం ద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా, భద్రత కలుగుతుందన్నారు. 50 లక్షల మందికి పింఛన్‌లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దీపం పథకాన్ని నిర్లక్షం చేసిందని మరలా అందరికి వంట గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చి దేశంలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. పండుగలను ధనవంతులే కాకుండా పేద ప్రజలు కూడా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో చంద్రన్న కానుక అందజేస్తున్నట్లు తెలిపారు.

సీఎం సహకారంతో రూ.1750కోట్లతో అభివృద్ధి పనులు

- **దర్శిలో జన్మభూమి-మాఊరు ప్రారంభించడం అదృష్టం**
- **మంత్రి శిద్దా రాఘవరావు**

దర్శి, జనవరి 2 : రాష్ట్రంలో రెండంకెల అభివృద్ధి సాధించినట్టు రాష్ట్ర అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి శిద్దా రాఘవరావు చెప్పారు. దర్శిలో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో రూ.1750కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. దర్శిలో జన్మభూమి 5వ విడత కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దొనకొండలో పరిశ్రమల ఏర్పాటుకు, కారిడార్‌గా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం జిల్లా ప్రజలు ఎదురు చూస్తు న్నారని సీఎంకు వివరించారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు



ప్రసంగిస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు తొలిదశ పనులను 2018 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. రెండవ దశ పనులు 2019కి పూర్తి చేసి జిల్లాకు సాగు, తాగునీరు అందిస్తామన్నారు. సోమశిల ప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి నీళ్ల రప్పిస్తామన్నారు. సాగర్ కాల్వల ఆధునికీకరణ పనులకు రూ.150కోట్లు విడుదల చేస్తున్నట్టు చెప్పారు. దొనకొండలో పరిశ్ర మల ఏర్పాటుతోపాటు హెలికాప్టర్ల విడి పరికరాల యూనిట్‌ను ఏర్పాటు చేసి పరిశ్రమల టౌన్‌షిప్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్సీ కరణం బలరాం, ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావు, జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు, జడ్పీ మాజీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, కలెక్టర్ వి.వినయ్‌చంద్, రాష్ట్ర శిశు సంక్షేమ కమిషనర్ ఉదయలక్ష్మి, ఐఏఎస్ అధికారి ఎస్ఎస్ రవత్, జేసీ నాగలక్ష్మి, ఆర్డీవోలు కె.శ్రీనివాసరావు, మల్లికార్జున, డీఆర్‌డీఏ, డ్వామా, ఐసీడీఎస్ పీడీలు మురళి, పోలప్ప, సరోజిని, దర్శి నియోజకవర్గ ప్రత్యేకాధికారి బి.రవి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, కరణం వెంకటేష్, శిద్దా సుధీర్, వైవీ సుబ్బారావు, ఏఎంసీ ఛైర్మన్ సూరె చినసుబ్బారావు, దర్శి సర్పంచ్ జేసీ గురవయ్య, దర్శి, దొనకొండ, ముండ్లమూరు, కురిచేడు ఎంపీపీలు పూసల సంజీవయ్య, నాగులపాటి గాలెమ్మ, మందలపు వెంకట్రావు, గడ్డం వెంకట రత్నమ్మ, దర్శి, ముండ్లమూరు జడ్పీటీసీలు జి స్టీవెన్, కె నాగరాజు, కనీస వేతన సవరణసంఘం డైరెక్టర్ శోభారాణి పాల్గొన్నారు.

సైకిల్ వినియోగంతో పర్యావరణం పరిరక్షణ

- **జిల్లా జడ్జి ప్రియదర్శిని**

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 2 : సైకిల్ వినియోగం ద్వారా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని జిల్లా న్యాయమూర్తి జి.ప్రియదర్శిని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ అనే నినాదంతో గత నెల 27 నుంచి శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు చేపట్టిన సైకిల్ ర్యాలీ మంగళవారం ఒంగోలుకు చేరుకుంది. సుమారు 1500 మంది సిబ్బందితో 1168 కి.మీ విడతల వారీగా చేపట్టిన సైకిల్ ర్యాలీని 150 మందితో ఒంగోలులో రూరల్ పోలీసుస్టేషన్ వద్ద జిల్లా జడ్జి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సైకిల్ వినియోగం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. అందరికి స్ఫూర్తిదాయకమైన ఈ విధమైన ర్యాలీలు ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తాయన్నారు. ఏపిఎస్పి డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్, పలువురు పాల్గొని మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తీసుకు వచ్చేందుకు సైకిల్ ర్యాలీ చేపట్టినట్లు వివరించారు. ర్యాలీకి విజయవాడ జోన్ ఎస్పిఎస్పి కమాండెంట్ డాక్టర్ కే.నరసింహారావు నేతృత్వం వహించగా, డీఎస్పీ డి.ఆసీన్ ఆదామ, సిబ్బంది, పలువురు విద్యార్థులు, పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి ప్రియదర్శిని


టైంప్రకారమే సార్... బాబుతో శిద్దా


చంద్రబాబుతో సెల్ఫీ దిగుతున్న యువతులు


మీ సంకల్ప దీక్షకు నేను సైతం...

మంత్రులు శిద్దా, నారాయణతో ఎమ్మెల్సీ బలరాం

అంచనాకు మించి జనం హాజరు

సీఎం చంద్రబాబుకు సభకు అనుకున్న దాని కన్నా అధికంగా ప్రజలు హాజరయ్యారు. సభా ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. అదే సమయంలో మంత్రి శిద్దా రాఘవరావు నేతృత్వంలో దర్శిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. అన్ని ప్రాంతాల్లోనూ ప్రత్యేకించి ముఖ్యమంత్రి పర్యటించిన సభా ప్రాంగణం, హెలిప్యాడ్ తదితర మార్గాలు భారీగా ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, తోరణాలతో కళకళలాడాయి. త్వరలో రానున్న సంక్రాంతి పండుగ వాతావరణం ముందుగా అంటే జన్మభూమి కార్యక్రమం సందర్భంగానే కనిపించింది. మొత్తం మీద ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా అంతకు మించి ఊహించిన దాని కన్నా బాగా జరగడంతో ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులు ఆనందోత్సాహాల్లో కనిపించారు.


పాస్టర్లతో చంద్రబాబు


చంద్రన్న పెళ్లికానుక విడుదల

స్టాల్స్‌పై చంద్రబాబు సంతృప్తి

దర్శి, జనవరి 2 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు క్షుణ్ణంగా పరిశీలించారు. సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 3 స్టాల్స్, వైద్య ఆరోగ్యశాఖ, స్వచ్ఛ ఆంధ్ర, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కువగా డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయడంపై డీఈఓ సుబ్బారావును సీఎం అభినందించారు. గ్రామీణాభివృద్ధి, జలవనరుల శాఖ, ప్రైమరీ సెక్టార్, వ్యవసాయశాఖ, భూమి మిత్ర తదితరశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. తొలుత సబ్సిడీపై వ్యవసాయ ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

ఉత్సాహపరిచారు..! ప్రోత్సహించారు..! మాటామంతీ కలిపారు..! ప్రభుత్వ ప్రాధాన్యతను విడమరిచి చెప్పారు..! అందరికీ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందడానికి టెక్నాలజీ చేస్తున్న మేలును పదేపదే వివరిస్తూ జనం చేత శభాష్ అనిపించారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాల గురించి విపులంగా చెబుతూ చప్పట్లు కొట్టించారు. జిల్లాకు కీలకమైన సాగునీటి రంగాభివృద్ధి ఆవశ్యకతను గుర్తుచేస్తూనే ప్రాజెక్టుల ప్రాధాన్యత తెలుసన్నారు. లబ్ధిదారులకు వివిధ పథకాలను అందజేశారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దాదాపు నాలుగు గంటలపాటు దర్శిలో సీఎం చంద్రబాబు కార్యక్రమం జరిగింది.



శిద్దాతో ఎస్పీ సత్యఏసుబాబు

పండుగలా జన్మభూమి

- దర్శిలో ఆద్యంతం ఉత్సాహంగా సాగిన చంద్రబాబు పర్యటన
- రూ.245 కోట్ల విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- ఏమాత్రం తొణకకుండా మాట్లాడిన ఓ విద్యార్థినికి రూ.50 వేలు అందజేయాలని కలెక్టర్‌కు ఆదేశం
- సీఎం పర్యటన విజయవంతం కావడంతో ఊపిరిపీల్చుకున్న యంత్రాంగం


మహిళకు పత్రాలు అందజేత


స్కిప్పింగ్ ఆట వద్ద..

సంక్షేమంపై సుదీర్ఘంగా ప్రసంగించిన చంద్రబాబు

సభలో చంద్రబాబు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో తొలిరోజు అంశమైన సంక్షేమ రంగంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వపరంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సుమారు గంటన్నర పాటు సమగ్రంగా వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, దానివల్ల కలిగే లాభాలు, ప్రభుత్వం ఆ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత కూలంకుషంగా వివరించారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇటీవల ప్రవేశపెట్టిన ఫైబర్‌గ్రిడ్ ద్వారా సమీపంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులతో మాట్లాడారు. వివిధ పథకాల లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన బాలికలను అభినందిస్తూ ఫొటోలు దిగారు. బెరుకులేకుండా సభా వేదికపై మాట్లాడిన ఓ విద్యార్థికి భవిష్యత్ చదువు కోసం రూ. 50వేలను ప్రభుత్వపరంగా ఇవ్వాలని కలెక్టర్ వినయ్‌చంద్‌కు సూచించారు. డీఆర్‌డీఏ పరిధిలోని సాధికార మిత్రల పనితీరు ప్రాధాన్యతను వివరిస్తూ వారిని అభినందించడంతో పాటు కొంత మందిని వేదికపైకి పిలిచి ఫొటోలు దిగి ఉత్సాహపరిచారు.

ఒంగోలు, జనవరి 2(ఆంధ్రజ్యోతి) : దర్శిలో మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని ఇక్కడి నుంచి ప్రారంభించనుండటం, అందునా దర్శి నుంచి మంత్రి శిద్దా రాఘవరావు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఈ కార్యక్రమానికి అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు హెలికాప్టర్‌లో వచ్చిన ముఖ్యమంత్రి తిరిగి సాయంత్రం ఐదు గంటలకు వెళ్లారు. నాలుగు గంటల పాటు ఆయన కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. తొలుత గ్రామీణ క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలను తిలకించారు. ఆ తర్వాత ఎడ్ల బండిపై కొంత దూరం ప్రయాణించి ఉత్సాహపరిచారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అన్నింటిలోనూ కలియ తిరిగి వాటి గురించి తెలుసుకున్నారు. సుమారు రూ. 245 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించిన శిలాఫలకాలను చంద్రబాబు ఆవిష్కరించారు.


చెట్టెక్కిన అభిమానం




మత్స్యశాఖ స్టాల్ వద్ద చేపను చూస్తున్న చంద్రబాబు


చంద్రబాబుకు పథకాల పురోగతిని వివరిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్


చంద్రబాబు ప్రసంగించినప్పుడల్లా ఈలల వేస్తున్న యువతులు


చంద్రబాబుకు గొర్రెపిల్లను బహూకరిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి

డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఫినాయల్ చూపిస్తున్న బాబు


మహిళలతో చంద్రబాబు

రూ.200కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం

దర్శి, జనవరి 2 : సీఎం చంద్రబాబు నియోజకవర్గంలో పూర్తిచేసిన రూ.200కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. దర్శి మండలంలో రూ.29కోట్లతో నిర్మించిన దర్శి-చీమకుర్తి డబుల్‌రోడ్డు, రూ.10కోట్లతో నిర్మించిన దర్శి-ఆరవల్లిపాడు రోడ్డు, రూ.4.5కోట్లతో దోర్నపువాగు బ్రిడ్జి, రూ.60లక్షలతో నిర్మించిన నూతన రెవెన్యూ కార్యాలయం, రూ.కోటితో తూర్పు వెంకటాపురంలో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించిన వాటిలో ఉన్నాయి. ముండ్లమూరు మండలంలో రూ.120కోట్లతో మారెళ్లలో గుండక్లమ్మ నదిపై నిర్మించిన మూడు ఎత్తిపోతల పథకాలు, చిలకలేరుపై ముండ్లమూరు వద్ద నిర్మించిన మరో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. రూ.10కోట్లతో నిర్మించిన వెల్లంపల్లి-తాళ్లూరు రోడ్డు, రూ.12కోట్లతో నిర్మించిన రాయవరం-దొనకొండ రోడ్డును సీఎం చంద్రబాబు సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. ఎత్తిపోతల పథకాలు పూర్తి కావడంతో సుమారు 7వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలగడం పట్ల ఆ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేశారు. 50 ఏళ్లుగా ఎదురు చూస్తున్న దోర్నపువాగుపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు పలు రోడ్లు అభివృద్ధి చెందడంతో అనేక గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


సంక్రాంతి ముగ్గును పరిశీలిస్తున్న చంద్రబాబు


చంద్రబాబును చూసేందుకు పరుగుపెడుతున్న జనం


ముస్లింలకు చెక్కు అందజేస్తున్న బాబు


దర్శి నియోజకవర్గ నేతలతో చంద్రబాబు


శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న చంద్రబాబు


చంద్రబాబుతో బ్రహ్మయ్య


ఎద్దుల బండిపై చర్నాకోలాను రివ్వున తిప్పుతున్న చంద్రబాబు, పక్కన మంత్రి శిద్దా


వివిధ వేషధారులు


ముస్లింలకు దుల్హన్ పథకం అందజేస్తున్న చంద్రబాబు


చిన్నారికి బాలామృతం అందజేస్తున్న చంద్రబాబు

What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:

1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.




A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.

The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

ఎర్రగొండపాలెం

ఎర్రగొండపాలెం - పుల్లలచెరువు - పెద్ద దోర్నాల - పెద్దారవీడు - త్రిపురాంతకం

దేవాదాయ భూములపై ప్రకటన

పుల్లలచెరువు, జనవరి 2: రెవెన్యూ పరిధిలోని దేవుడి మాన్యం, దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలాలను నిషేధిత భూములుగా ప్రకటిస్తూ ఆయా పంచాయతీ కార్యదర్శులకు జాబితా అందించినట్లు మా ర్యాపురం చెన్నకేశవస్వామి ఆలయ ఈ వో బి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయ శాఖ జాబితాపై అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లో తన సెల్ నెంబర్ 9885961969కు సంప్రదించాలని సూచించారు.

సంక్షిప్తం



దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్ద దోర్నాల, జనవరి 2: తమపై అమానుషంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నల్లగుంట్ల సర్పంచి వాదం సరోజిని మంగళవారం నటరాజ్ సెంటరులో రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 30వ తేదీ రాత్రిన తన భర్త పంట పరిశీలించేందుకు వెళ్లగా పక్క పొలం యజమాని మొద్దు, మల్లేశ్వర రావు తన పొలంపై టార్చిలైటు ఎందుకు వేశావని దూషించడంతో పాటు మరుసటి రోజు ఇంటికి వచ్చి ఘర్షణకు దిగి కులం పేరుతో దూషించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.



పౌష్టికాహారంతో తల్లీబిడ్డకు ఆరోగ్యం

ఎర్రగొండపాలెం, జనవరి 2: గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వైద్యుల సలహాలు పాటించాలని డాక్టరు మన్నె రవీంద్ర అన్నారు.

అమానిగుడిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, డాక్టర్ మన్నె రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.మన్నె రవీంద్ర మాట్లాడుతూ పేద గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పౌష్టిక ఆహార లోపం లేకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. మాతాశిశు మరణాలను నివారించేందుకు బాలామృతం పథం ప్రవేశ పెట్టారన్నారు. అంగన్‌వాడీ సేవలను తల్లులు, పిల్లలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జరిగిన సీమంతాల్లో ఎమ్మెల్యే డేవిడ్ రాజు, డా.మన్నె, సర్పంచ్ వరలక్ష్మి పసుపు, కుంకుమ, జాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు పద్మావతి, పార్వతి, ఉమాదేవి, ఆయాలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

8 జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

ఎర్రగొండపాలెం, జనవరి 2 : అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు అన్నారు. మంగళవారం అమానిగుడిపాడులో జన్మభూమి గ్రామసభ ఎంపీడీవో టి.హనుమంతరావు అధ్యక్షత జరిగింది. అమానిగుడిపాడులో రెండేళ్లుగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రూ.3.28 కోట్లతో 6కి.మీ బీటీ నిర్మాణం పూర్తయిందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. అమానిగుడిపాడు గ్రామం టీడీపీకి పుట్టినిల్లు అని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టరు మన్నెరవీంద్ర అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, తహసీల్దార్ ఎం.రత్నకుమారి, జడ్పీటీసీ ఎం.మంత్రునాయక్, సర్పంచి వడ్లమూడి వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు చిట్యాల వెంగళరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యుడు వడ్లమూడి.లింగయ్య, డా.కృష్ణనాయక్, పీఆర్ ఏఈ బసివిరెడ్డి, ఈవోపీఆర్‌డీ కృష్ణమూర్తి, ఏపీవో సాంబశివయ్య, ఏఆర్‌ఐ కేశవభట్టు, వీఆర్వో కోటేశ్వరరావు, నీటి సంఘంఅధ్యక్షుడు గాలెయ్య పాల్గొన్నారు.

పుల్లలచెరువు: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ద్వారా పుల్లలచెరువు మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కట్టుబడి వుందని త్వరలోనే రూ.92 కోట్లు తీగలేరు కాలువను చిన్నకండ్లేకు అనుసంధానం చేయిస్తానని ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పుల్లలచెరువు, చాపలమడుగులో జన్మభూమి-మావూరు గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఐ.సులోచన, హౌసింగ్ ఏఈ రమణమూర్తి, ఈవోఆర్డీ వెంకటరెడ్డి, ఇరిగేషన్ ఏఈ చంద్రశేఖర్, ఏవో జవహార్‌లాల్ నాయక్, ఎంఆర్‌ఐ సుబ్బారావు, ఏఆర్‌ఐ వీరయ్య, అధికారులు, టీడీపీ నాయకులు కోటయ్య, మేడికొండ లక్ష్మీనారాయణ, గజ్వేల్లి భాస్కర్, కె.కుమార్ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మావూరు గ్రామ సభలు నిర్వహిస్తోందని ఎంపీడీవో కె.మాణిక్యరావు అన్నారు. పాతఅన్నసముద్రం, కొత్తఅన్నసముద్రంలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలు మంజూరు చేస్తుందని అన్నారు. అనంతరం ప్రగతి నివేదికలను అధికారులు చదివి వినిపించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చినబాబు, డీటీ హరనాధబాబు, ఏవో బాలాజీనాయక్, ఎంఈవో మల్లిఖార్జుననాయక్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్‌ఎస్‌పీ, విద్యుత్, ఇరిగేషన్, హౌసింగ్ ఏఈఈలు, ఎంపీపీ చెన్నమ్మమ, టీడీపీ అధ్యక్షుడు సీతారామయ్య, గురవయ్య, జయప్రకాష్, రఘురాములు, డీసీ అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. త్రిపురాంతకం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, సంతోషం, సంక్షేమం, సంతృప్తి అనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కలల్పించారు. గొల్లపల్లిలోవీఆర్వో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

పెద్ద దోర్నాల: గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఎంవీ ప్రభాకర్ అన్నారు. నల్లగుంట్ల, వై.చెర్లోపల్లిలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఎంపీడీవో బి.శ్రీనివాసులు ముఖ్యమంత్రి సందేశాన్ని విన్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండలంలో జరిగిన ప్రగతి పనుల నివేదికను వివరించారు. తాగు నీటి సమస్యకు శాశ్విత పరిష్కార చర్యలు చేపట్టాలని నల్లగుంట్ల ప్రజలు సభ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జయచంద్రారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, ఎంఈవో మస్తాన్‌నాయక్, డీడీపీహెచ్.మహేశ్వరుడు, ఏవో వసంతరావు, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అమానిగుడిపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు



పుల్లలచెరువులో చంద్రన్న కానుకలు అందజేత

పెద్దారవీడు, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి- మాఊరు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ రమణారావు అన్నారు. మంగళవారం గుండంచర్ల, కలనూతల గ్రామాలలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యం లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్‌పీ వెంకటరెడ్డి, ఆర్‌ఐ భ్రమరాంబ, వ్యవసాయ శాఖాధికారి గురుకుమార్, హౌసింగ్ ఏఈ నిరీక్షణబాబు, పశువైద్యాధికారి అరుణ్ కుమార్, ఏపీవో సుజాత, పంచాయతీరాజ్ ఏఈ సుబ్బారావు, సర్పంచ్ గంగుల ఎల్లయ్య, ఎంపీటీసీ బాలరంగాచారి, కలనూతల సర్పంచ్ యానా వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర నాయక్, ఇండ్లా రామకృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, దద్దనాల రామిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మావూరు గ్రామ సభలు నిర్వహిస్తోందని ఎంపీడీవో కె.మాణిక్యరావు అన్నారు. పాతఅన్నసముద్రం, కొత్తఅన్నసముద్రంలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలు మంజూరు చేస్తుందని అన్నారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చినబాబు, డీటీ హరనాధబాబు, ఏవో బాలాజీనాయక్, ఎంఈవో మల్లిఖార్జుననాయక్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్‌ఎస్‌పీ, విద్యుత్, ఇరిగేషన్, హౌసింగ్ ఏఈఈలు, ఎంపీపీ చెన్నమ్మమ, టీడీపీ అధ్యక్షుడు సీతారామయ్య, గురవయ్య, జయప్రకాష్, రఘురాములు, డీసీ అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. త్రిపురాంతకం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, సంతోషం, సంక్షేమం, సంతృప్తి అనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కలల్పించారు. గొల్లపల్లిలోవీఆర్వో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

ప్రజా సమస్యలపై స్పందించండి

అధికార పక్షానికి ఎమ్మెల్యే సురేష్ సూచన

త్రిపురాంతకం, జనవరి 2: జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయని ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పరిస్థితి మరీ దారుణంగా ఉందని సంతనూతలపాడు ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. స్థానిక ఎన్నెస్పీ అతిథి గృహంలో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన అధికారులతో మాట్లాడుతూ సాగర్ ఆయకట్టులో వేల ఎకరాలు ఉందని, నీరున్నా వరి పండించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో గతంలో వరి పండించే వారని ప్రజలు అనుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. త్రిపురాంతకం చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి నీరు అందించి భూగర్భజలాలు పెంచాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న కేజీ రోడ్ అమరావతి వెళ్లేందుకు ప్రధానంగా మారిందని, దీనిని 4 లైన్లు, 6 లైన్లుగా మారుస్తామని అధికారులన్నా ఇంత వరకూ చర్యలు చేపట్టలేదన్నారు. జన్మభూమి గ్రామ సభల వల్ల ఒరిగేదేమీ లేదని, 4 గంటల సభతో సమస్యలు ఎలా తీరుతాయని ప్రశ్నించారు. అర్జీలు లక్షల్లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం జన్మభూమిలో పింఛన్‌లు, రేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి కూడా కనిపించటం లేదని ప్రచార ఆర్భాటం తప్ప, ప్రయోజనం లేదన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు చంద్రమౌళిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కోట్ల సుబ్బారెడ్డి, ఎస్.పోలిరెడ్డి, డి.గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి, వజ్రాల కోటిరెడ్డి, ఆర్. పిచ్చయ్య, బాల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏ.సురేష్

అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

వసతుల కరువుతో ఇబ్బందులు

పెద్దారవీడు: పలు అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయి. దీంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్నారులకు విద్యా బోధన, బాలింతలకు, కిశోర బాలికలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పక్కా భవనాలు లేకపోవటంతో అసౌకర్యాల నడుమున కేంద్రాలు కొనసాగుతున్నాయి. మండలంలోని 19 పంచాయతీలకుగాను 71 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 3 ఉన్నాయి. ఈ కేంద్రాలలో మొత్తం 1456 మంది ఉన్నారు. వీరిలో 857 మంది బాలికలు, 7 నుంచి 3 సంవత్సరాలు లోపు బాలురులు 1701 మంది, 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలు 1456 మంది, బాలింతలు 351 మంది, గర్భిణులు 372 మంది ఉన్నట్లు రికార్డుల లెక్క. వీటిలో 20 కేంద్రాలకు మాత్రమే పక్కా భవనాలు ఉన్నాయని, మిగతా 41 కేంద్రాలు అద్దె భవనాల్లో వసతుల కరువుతో నడుస్తున్నాయి. వీటిలో 14 మాత్రం వివిధ దశలలో నిర్మాణాలు జరుగుతున్నాయి. వంట గది, పిల్లలకు చదువు, ఆటలు ఆడించడం, ఆట వస్తువులు, నెలసరి సరుకులు ఒకే గదిలో ఉండడంతో తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులను ఆడించాలంటే సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకుగదులలో చిన్నారులు భోజనం చేయటానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సీడీపీవో షేక్ రమీజాభాను మాట్లాడుతూ అద్దె భవనాల్లో నడుస్తున్న కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని ఉన్నతాధికారులకు విన్నవించామన్నారు. స్థలాలను సేకరించి ప్రతిపాదనలు పంపించామని, కొన్ని చోట్ల ఉపాధి హామీ కింద వివిధ దశలల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. కొన్ని గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు పూర్తి స్థాయిలో, కొన్ని చోట్లలో స్థలాల సమస్య కూడా ఉందని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలాల కోసం గ్రామాల్లో దాతల ముందుకు రావాలని ఆమె కోరారు.

సమైక్యంగా పోరాడాలి

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 2: మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు సమైక్యంగా పోరాటం చేయాలని పీపుల్స్ యాక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పులుగుజ్జు సురేష్ డిమాండు చేశారు. స్థానిక ఎబియం ఉన్నత పాఠశాలలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశంలో పోస్టర్లు విడుదల చేశారు.



పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

మార్కాపురం, జనవరి 2: పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 2వ వార్డు, ఇడుపూరు గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గానికి కొత్తగా 2 వేల పెన్షన్‌లు మంజూరయ్యాయన్నారు. ఏకలవ్య కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా ప్రాధాన్యతా క్రమంలో మౌలికవసతులన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో 3,600 పక్కా గృహాలు మంజూరుకు ప్రతిపాదనలు పంపటం జరిగిందన్నారు. పట్టణంలో 1,2,3 వార్డులలో, మండలంలోని ఇడుపూరు, బోడపాడు గ్రామాలలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. జన్మభూమి పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం చైర్మన్ నాగేశ్వరరావు 2వ వార్డులో జరిగిన గ్రామసభకు హాజరయ్యారు. మూడు వార్డులలో కొత్తగా మంజూరైన 42 రేషన్ కార్డులు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో



గ్రామసభలో మాట్లాడుతున్న పొదిలి ఎంపీడీవో రత్నజ్యోతి

మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక, కమిషనర్ షేక్ ఫజులుల్లా, కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్, డీఈ సుభాని, ఎంపీడీవో బివియన్ సాయికుమార్, ఇడుపూరు సర్పంచ్ జవ్వాజి రామాంజులరెడ్డి, అన్ని శాఖల అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పొదిలిలో... ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రత్నజ్యోతి అన్నారు. మండలంలోని ఏలూరు ఉప్పలపాడు మంగళవారం జన్మభూమి మాఊరు

జన్మభూమి గ్రామసభల్లో మాజీ ఎమ్మెల్యే కందుల



గ్రామసభలో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే కందుల

గ్రామసభలు జరిగాయి. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసేందుకు ప్రభుత్వం జన్మభూమి చేపట్టిందన్నారు. ఎంపీటీసీ శ్రీనివాసులు మాట్లాడుతూ గత జన్మబూమి గ్రామసభలో రేషన్‌కారులు, పింఛన్ల కోసం అర్జీలు ఇచ్చినప్పటికీ మంజూరు కాలేదన్నారు. జడ్పీటీసీ వి.సాయిరాజేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలన్నారు. ఈసందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఉప్పలపాడులో 54, ఏలూరులో 155అర్జీలను ప్రజలు గ్రామసభలో అందజేసారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ డీఈ లక్ష్మినారాయణ, ఎంపీపీ కె.నరసింహారావు, టీడీపీ మండల అధ్యక్షుడు పెదబాబు, జన్మభూమి కమిటీ సభ్యుడు వెంకటేశ్వరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జాని బేగ్, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ నారాయణస్వామి, హౌసింగ్ ఏఈ నారాయణరెడ్డి, పశువైద్యాధికారి వేణు, ఈవోఆర్‌డి రంగనాయకులు, వైద్యాధికారిని షాహిద, తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడులో...మండలంలోని నాగెళ్ళముడుపు, తాడివారిపల్లి మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలో 188 మందికి రేషన్ కార్డులు మంజూరు అ యినట్లు తెలిపారు. నాగెళ్ళముడుపులో 90 లక్షల రూపాయలతో త్వరలో సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. తాడివారిపల్లి నుంచి కొత్తూరు వరకు తారు రోడ్డు వేయించాలని, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మంజూరైన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ , వైద్యాధికారి రాహుల్ జన్మభూమి పరిశీలకులు నాయిబ్రాహ్మణ సంఘం చైర్మన్ నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ జి.అంజిరెడ్డి, ఆర్‌డబ్ల్యుయస్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీపీ పులివేముల ఏసుదాసు, సర్పంచ్‌లు జానమాల జాన్‌రత్నం, నర్సమ్మ పీఆర్ ఏఈ సుబ్రమణ్య ప్రసాదు, ఈవోఆర్డీ వీరభద్రాచారి, ఎంఈవో డి.సుజాత, హౌసింగ్ ఎ.ఇ బలరాం రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మినాయక్, పశువైద్యాధికారి వెంకట సురేష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రసాబసాగా మారిన గ్రామసభ

మండలంలోని నాగెళ్ళముడుపులో జరిగిన జన్మభూమి- మా ఊ రు గ్రామసభ రసాబసాగా మారింది. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతున్న సమయంలో అనర్హులకు పెన్షన్‌లు మంజూరయ్యాయని గ్రామస్థులు నారాయణరెడ్డితో వాగ్వివాదం చేశారు. దీంతో టీడీపీ కార్యకర్తలు, వైసీపీ కార్యకర్తలు వాగ్వివాదం చేసుకోవటంతో 30 నిమిషాలు గ్రామసభ నిలి చిపోయింది. అర్హులైన ప్రతి ఒ క్కరికీ పెన్షన్‌లు మంజూరు చేయిస్తానని కందుల హామీ ఇవ్వటంతో సభ సజావుగా జరిగింది.

కొనకనమిట్లలో... ప్రజా సమస్యల పరిష్కారంకోసం జన్మ



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ రామనారాయణరెడ్డి

భూమి గ్రామ సభలు నిర్వహించటం జరుగుతుందని ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని గనివినపాడు, వాగుమడుగులలో జన్మభూమి గ్రామసభలు సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వం పేద ప్రజలకోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు సర్పంచ్‌లు రమాదేవి, వెంకటేశ్వర్లు, హోసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఎంఈవో డాంగే, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



వైద్యుల నిరసన

మార్కాపురం, జనవరి 2: జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటుకు బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం పట్టణంలోని వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. ఆరోగ్య విధానాల రూపకల్పనలో కార్పోరేట్ సంస్థలకు మేలు కలిగేలా ప్రతిపాదించిన ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం శాఖ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మాదవరావు, కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్, డాక్టర్ పిచ్చిరెడ్డి, డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ విజయ్, డాక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.



నిందితులను శిక్షించాలి

పెద్ద.దోర్నాల, జనవరి 2: నల్లగుంట్ల సర్పంచి వాదం సరోజినీ, భర్త రామాంజనేయులు కుటుంబసభ్యులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి యం.పీటర్‌మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక శివసదన్‌లో మంగళవారం జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరయిన పీటర్ మాదిగ మాట్లాడుతూ ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలు పరిశీలించి న్యాయం చేయాలని, దాడులు చేసినవారిని శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుమలయ్య, భూషి, చేదూరి గంగయ్య,శ్రీనివాసులు, లక్ష్మి, విల్సన్, సధాకర్, విలియంకేరి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

మార్కాపురం

సాయిబాలాజీ - హలో
జగదీశ్వరీ - టైగర్ జిందా హై
విజయ - ఆక్సిజన్
శ్రీనివాస - ఎంసీఏ
రాధాకృష్ణ - ఇ ఈ
విశ్వేశ్వర - 10

పొదిలి

వెంకటేశ్వర - హలో
హరికృష్ణ - ఒక్క క్షణం
హరికృష్ణ - ఎంసీఏ

నకిలీ విత్తనాలతో వంగ రైతు బెంగ



కాయలు కాయని వంగ చెట్లను పీకివేస్తున్న రైతు



మేకలకు మేతగా మారిన వంగ తోట

మార్కాపురం, జనవరి 3: కష్టపడి పంట పండించాలని దాని ద్వారా వ చ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోవాలని ఆరుగాలం శ్రమించే రైతుకు ఏదో ఒక రూపంలో నష్టం వాటిల్లుతూనే ఉంది. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇవి ఒక వైపైతే ప్రతికూల వాతావరణ పరిస్థితులు మరోవైపు. పెద్దారవీడు మండలం తోకపల్లి సమీపంలో గుండారపు నరసింహారావు తనకున్న ఎకరా 30 సెంట్లు పొలంలో కూరగాయలు సాగు చేశాడు. నీటి వసతి ఉండటంతో 70 సెంట్ల భూమిలో వంగ, 60 సెంట్ల భూమిలో బెండ సాగు చేసి డ్రిప్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. బాగా ఎదుగుదల కనిపిస్తుండటంతో దిగుబడి బాగా వస్తుందని సంబర పడిపోయాడు. ఇంతలో బెండ పంటపై పురుగుల ఉధృతి అధికమవటంతో ఎక్కువగా మందులు పిచికారి చేయలేక పంట చేతికి రాక దానిని వదిలివేయటంతో నిలువునా ఎండిపోయింది. వంగ తోట ఏపుగా పెరుగుతుందని ఆశపడినప్పటికీ ఎన్ని రోజులు చూసినా కాయలు మాత్రం కనిపించలేదని రైతు తెలిపారు. అప్పటికే విత్తనాలు నకిలీవని కాయలు కాసే పరిస్థితి లేదని అర్ధమవటంతో తోటను పూర్తిగా పీకివేశాడు. తోట మేకలకు మేతగా మారటంతో అప్పటికే ఖర్చు చేసిన దాదాపు 50 వేల రూపాయలు నష్టపోయానని రైతు వాపోయాడు.

8న శ్రీసాధనలో వ్యాసరచన, వకృత్వ పోటీలు


మార్కాపురంవన్‌టౌన్, జనవరి 2: స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యువతకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూధన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల, ఇంటర్ స్థాయి విద్యార్థులకు 'జూనియర్ స్థాయిలో బాధ్యతగల ఓటరుగా ఎలా తయారు కాగలడు' అనే అంశంపై, సీనియర్స్ స్థాయిలో డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థులకు 'భారత రాజ్యాంగం అందులో యువజన పాత్ర ఏమిటి' అనే అంశాలపై వకృత్వ, వ్యాసరచన పోటీలు ఈ నెల 8న ఉదయం 11 గంటలకు ఎంఈవో కార్యాలయంలో జూనియర్ స్థాయిలో, శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో సీనియర్ స్థాయిలో నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు డాక్టర్ కె.మధుసూధన్ 08596-222456, 9246468076, బి.రాందాస్ నాయక్ 8978181909 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

నేడు మహిళా విద్య చైతన్య సదస్సు

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 2: స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాల అభివృద్ధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా విద్య చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు యన్.శ్రీనివాసరావు, పి.యల్.ప్రసాదు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్కాపురంవన్‌టౌన్, జనవరి 2: మార్కాపురం పట్టణంలో 11 కె.వి. విద్యుత్ కేబుల్ నూతనంగా ఏర్పాటు చేస్తున్నందున బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకు పట్టణంలో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ బాలంకయ్య మంగళవారం తెలిపారు.



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి





బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, వేదికపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

సీఎం పర్యటన సక్సెస్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

జిల్లాలో జన్మభూమి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతమైంది. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమ ప్రారంభానికి ముఖ్యమంత్రి ఈసారి దర్శి నియోజకవర్గాన్ని ఎంచుకోగా అటు మంత్రి శిద్దా, అటు అధికార యంత్రాంగం ఊహించినదానికంటే ఎక్కువ విజయవంతం చేశారు. దర్శిలో సభకు భారీగా ప్రజలు తరలివచ్చారు. సంక్రాంతి శోభను ప్రతిబింబించేలా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధికారులు సమీకరించిన మహిళలకు మించి దర్శి నియోజకవర్గంలోని తెలుగుదేశం క్యాడర్, సాధారణ ప్రజలను సభకు రప్పించంలో మంత్రి శిద్దా రాఘవరావు సఫలీకృతులయ్యారు. తద్వారా నియోజకవర్గంలో తనకున్న పట్టును మరోసారి నిరూపించుకున్నారు.

రాష్ట్రంలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఈసారి వినూత్నంగా నిర్వహించాలని నిర్ణయించుకుంది. ప్రతి రోజూ ప్రతిగ్రామంలో సభ జరిగేలా కార్యాచరణ రూపొందించింది. ప్రతి రోజూ ప్రజలు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినే ఏర్పాట్లు కూడా చేశారు. రోజుకో అంశాన్ని ఎంపిక చేసుకుని చర్చ నిర్వహించడం ద్వారా ఆయా గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలను జన్మభూమి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి వారికి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించే ఉద్దేశం కూడా లేకపోలేదు. వీటికితోడు సంక్షేమ కార్యక్రమాలను కూడా చేర్చారు. మరో ఏడాదిలో ఎన్నికలు రాబోతున్న నేపథ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. దీని ప్రారంభానికి మన జిల్లాను, ప్రత్యేకించి దర్శి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి ఎంచుకున్నారు. ఆయన నమ్మకం వమ్ము కాకుండా అటు మంత్రి శిద్దా రాఘవరావు, ఇటు అధికార యంత్రాంగం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమాల నిర్వహణ, అశేషంగా తరలివచ్చిన ప్రజలను చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభం నుంచి చివరి వరకూ ఉత్సాహంగా కన్పించారు. తన ప్రసంగంలో ప్రజలను ఆకట్టుకునేందుకు మంచి ప్రయత్నం చేశారు. గతంలో మాదిరిగా తన గురించి, తన ప్రభుత్వం, పార్టీ గురించి చెప్పుకోవడానికే పరిమితం కాకుండా ప్రజల సంతోషంగా ఉండాలంటే ఏం చేయాలన్న అంశానికి ప్రాధాన్యం ఇచ్చి మాట్లాడారు. అదే సందర్భంలో వ్యవసనాలకు బానిసలు కావొద్దంటూ ప్రజలను హెచ్చరికలు చేశారు. పండుగల పేరుతో జూదాలకు, క్రీడల పట్ల ఆసక్తితో బెట్టింగ్‌లకు లోనవుతున్న అంశాలను ఎత్తిచూపుతూ వాటికి దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

డెయిరీ మినహా అన్నింటికీ ప్రాధాన్యం

జిల్లాకు సంబంధించిన అనేక విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. వెలిగొండ ప్రాజెక్టు, దొనకొండ కారిడార్, మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు తదితర అంశాలతోపాటు దర్శి ప్రాంత ప్రజల అభివృద్ధికి ఉద్దేశించిన పథకాలను ప్రస్తావించారు. అయితే ప్రస్తుతం జిల్లాలో ప్రధాన సమస్యగా ఉన్న ఒంగోలు డెయిరీ వ్యవహారంపై ఆయన మాట్లాడకపోవడం పాల ఉత్పత్తిదారులకు తీవ్ర నిరాశకు గురి చేసింది. డెయిరీ సంక్షోభానికి కారుకులెవరు, కారణాలేమిటి? అన్న విషయాలను పక్కన పెడితే ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్న పాల ఉత్పత్తిదారులు, ఉద్యోగుల బకాయిల ను చెల్లించి వారికి చేయూతనందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యక్ష జోక్యంతోనే ఆ ప్రయత్నం జరిగింది. పైపెచ్చు మంత్రి శిద్దా రాఘవరావు ముఖ్యమంత్రికి సమస్యను సావధానంగా వివరించిన తర్వాతే ఆయన కదిలారని అంటున్నారు. దీంతో దర్శిలో జరిగే కార్యక్రమం, శిద్దా పక్కనే ఉంటున్నందున డెయిరీ సమస్యపై ముఖ్యమంత్రి పూర్తిస్థాయి భరోసా ఇస్తారని ఆశించిన పాల ఉత్పత్తిదారులు, ఉద్యోగులు డీలా పడ్డారు. అయితే ఇక్కడ ప్రస్తావించకపోయినా ప్రభుత్వం తనవంతు సహకారం ఇచ్చే ప్రయత్నాలను కొనసాగిస్తున్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీడీపీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. మంత్రి శిద్దా విజ్ఞప్తి మేరకు దర్శి పంచాయతీకి అదనంగా 1500 గృహాలు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్‌లో 5000 ఎకరాల స్థలాన్ని రక్షణ శాఖకు కేటాయించడం జరుగుతుందని సీఎం చెప్పడం కూడా కారిడార్ ఏర్పాటుకు భరోసా ఇచ్చినట్లయింది. కాగా, చివరిలో మంత్రి శిద్దాను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అన్ని రకాలుగానూ కార్యక్రమం బ్రహ్మాండంగా జరిగింది. ఇలానే ముందుకు వెళ్లండి అని అన్నట్లు తెలిసింది. ఒకట్రెండు సందర్భాల్లో ఆయన అలా వ్యాఖ్యానించడం విశేషం. అదే విధంగా కలెక్టర్ వినయ్‌చంద్‌ను కూడా ముఖ్యమంత్రి అభినందిస్తూ యంత్రాంగం బాగా పని చేసింది ముమ్ముందు కూడా ఇలాగే పని చేయండి అని అన్నట్లు సమాచారం.

అందరినీ దారిలో పెడతా

అద్దంకి : 'చాలా మంది అధికారులు తమ పనితీరును మార్చుకున్నారు. కొద్ది మందిని మార్చడం కష్టంగా ఉంది. మా పార్టీ నాయకుల్లోనూ అలాంటి వారు కొంత మంది ఉన్నారు. వీరి లెక్కలన్నీ చిత్రగుప్తుడిలా రాస్తా. వారిని ఎలా మార్చాలో, వారితో ఎలా పని చేయించాలో నాకు తెలుసు! అందుకు ప్రజాబలం నాకు కొండంత అండగా ఉంది'

అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దర్శిలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పనిచేయని అధికారులకు ఆయన పరోక్షంగా కొన్ని హెచ్చరికలు చేశారు. ప్రజలు ఫిర్యాదులను ఏరూపంలో చేసినా వాటిని పరిష్కరించే బాధ్యత నాది అన్నారు. ఇప్పటి వరకు జరిగిన నాలుగు విడతల జన్మభూమి, ఇంటింటికీ తెలుగుదేశం, మీకోసం, 1100 ద్వారా అందిన ఫిర్యాదులన్నింటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత కాల్ సెంటర్ నుంచి ఫోన్ చేయడం జరుగుతుందని అర్జీదారుడు సంతృప్తి చెందకపోతే మరలా ఆ సమస్య పరిష్కారంపై అధికారులకు ఆదేశిస్తున్నామన్నారు. పేదల సంతృప్తే తన ధ్యేయమని అందుకోసం కోసం వెంటపడి పని చేయిస్తానన్నారు. అధికారులు సమస్య పరిష్కరించకపోతే చిత్ర గుప్తుని లెక్క రాసి పెడతానన్నారు. ముమ్ముందు అన్ని కార్యాలయాల్లో కంప్యూటర్ ద్వారా పాలన కొనసాగిస్తామన్నారు. అన్నింటికీ జవాబుదారీతనం ఉండే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు.

ఎన్నికలు నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి)

చేటుచేసుకుని కొత్త ఛైర్మన్ ఎన్నికను చివరి క్షణంలో ప్రభుత్వం నిలిపివేసిన విషయం విదితమే. దీన్ని సవాల్ చేస్తూ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు, ప్రస్తుత డైరెక్టర్ అయిన చిట్టిపోతు మస్తాన్‌రావుతో సహా 16 మంది డైరెక్టర్ హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు మంగళవారం తీర్పును వెల్లడించింది. ఈ ఎన్నికల ప్రక్రియ ఎక్కడ నిలిచిందో అక్కడి నుంచి తిరిగి ప్రారంభించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ అయి సమావేశానికి రెండ్రోజుల ముందు వాయిదా వేశారు. కోర్టు తీర్పు మేరకు అక్కడి నుంచి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంది. ప్రస్తుత పాలక మండలి గడువు ఫిబ్రవరి 5తో ముగుస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వ న్యాయవాది తన వాదనను వినిపించినప్పటికీ న్యాయమూర్తి తోసిపుచ్చారు.

డీసీసీబీ ఛైర్మన్‌గా ఈదర మోహన్ రాజీనామా చేయడం, ఆ తర్వాత వైస్ ఛైర్మన్‌గా ఇన్‌చార్జి ఛైర్మన్‌ను నియమించిన సహకార శాఖ అధికారులు నిబంధనల ప్రకారం ఛైర్మన్ ఎన్నికకు సిద్ధమైన విషయం విదితమే. అయితే ఛైర్మన్ అభ్యర్థి విషయంలో అధికార పార్టీలో ఏకాభిప్రాయం కుదర లేదు. ఈ విషయంలో నేతల మధ్య విభేదాలు కూడా నెలకొనే సూచనలు కన్పించడంతో ప్రభుత్వం బ్యాంకు లావాదేవీలపై విచారణకు ఆదేశించి మొత్తం పాలక మండలిని రద్దు చేయాలని నిర్ణయించింది. అప్పటికే ఛైర్మన్ ఎన్నికకు సహకార శాఖ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి ఉండటంతో శాంతిభద్రతల సమస్యను చూపి ఎన్నికను నిలిపివేసింది. ఈ నేపథ్యంలో ఛైర్మన్ పదవిని ఆశించిన మస్తానయ్య 16 మంది డైరెక్టర్‌ల మద్దతో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తద్వారా డైరెక్టర్‌లు తన పట్ల సానుకూలంగా ఉన్నారని నిరూపించుకున్న ఆయన పార్టీలో శాసనసభ్యులు, ముఖ్య నాయకుల మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు. దీంతో కోర్టు తీర్పును గౌరవించి ప్రభుత్వం ఎన్నికలకు మొగ్గుచూపుతుందా? లేక మరేదైనా ప్రయతానలు కొనసాగిస్తుందా? అనేది చూడాల్సి ఉంది.



వ్యక్తిగత లబ్ధిదారుల వివరాలు కరదీపికను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు



గంగిరెద్దును ఆసక్తిగా చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆరు మాసాల్లో వెలిగొండ తొలిదశ పూర్తి

ఒంగోలు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ పనులను ఈ ఏడాది జూన్ ఆఖరుకు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలోని కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని పునరుద్ఘాటించారు. దర్శిలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వెలిగొండ పనులను వేగవంతం వేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ డిసెంబరు ఆఖరు నాటికి రెండో టన్నెల్ పనులు కూడా పూర్తవుతాయన్నారు. అందుకోసం ప్రస్తుతం ఉన్న ఏజెన్సీలను రద్దు చేసి కొత్త ఏజెన్సీలతో పనులు చేపడుతున్నామని చెప్పారు. అందుకు సంబంధించిన అనుమతులను రెండు రోజుల్లో ఇవ్వనున్నట్లు తెలిపారు. దొనకొండను పారిశ్రామికంగా అబివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు ప్రభుత్వ పరంగా తీసుకుంటున్నామని, అయితే అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అక్కడ భూములు అందుబాటులో ఉన్నాయని, పరిశ్రమలు పెట్టేందుకు కూడా పలు కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయన్న సీఎం భూములు ఇచ్చే విషయంలో స్థానిక ప్రజానీకం సంపూర్ణంగా సహకరిస్తేనే పరిశ్రమల ఏర్పాటుకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి మీరు సహకరించాలంటూ ప్రజలను కోరారు. సాగర్ కాలువల ఆధునీకరణ కోసం రూ. 150 కోట్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు గతంలో ప్రకటించిన మైనింగ్ యూనివర్శిటీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అది ఎక్కడ అన్నది ఆలోచించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడుకు నీటిని తరలించే కొండపనాయుడు కాలువను త్వరితగతిన పూర్తి చేసి నీరు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో పప్పు, చిరుధాన్యాల పరిశోధనా సంస్థ ఏర్పాటును కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు మంజూరైన ట్రిపుల్ ఐటీ నిర్మాణ పనులను త్వరలోనే చేపట్టనున్నట్లు చెప్పారు. మైనింగ్ భూముల్లో దానిని నిర్మించేందుకు అనుమతిస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు మంత్రి శిద్దా రాఘవరావు జిల్లాకు సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్ళారు. సభలో ఇన్‌చార్జి మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్సీ కరణం బలరాం, జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు, వైస్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు నారపశెట్టి పాపారావు, దివి శివరాం, యువ నాయకులు శిద్దా సుధీర్, కరణం వెంకటేష్, కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మి, పలువురు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆసుపత్రుల బ్లాక్ డే

- ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన
- జిల్లా వ్యాప్తంగా నిలిచిన వైద్యసేవలు



ఎన్ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్న వైద్యులు

ఒంగోలు నగరం, డిసెంబర్ 2 : జిల్లాలో మంగళవారం ప్రయివేట్ ఆసుపత్రులు బ్లాక్‌డేని పాటించాయి. కేంద్ర మంత్రి మండలి ఆమోదించిన జాతీయ వైద్య కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యులు నిరసన తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లాలోని ప్రయివేట్ వైద్యశాలలు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్య సేవలను నిలిపివేశాయి. జిల్లా వ్యాప్తంగా అనేక ఆసుపత్రుల్లో వైద్యసేవలు స్తంభించాయి. అత్యవసర సేవలను మాత్రం కొనసాగాయి. ఎన్ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు స్థానిక ఐఎంఏ వైద్యశాలలో సమావేశమయ్యారు. దేశ వైద్యఆరోగ్య రంగంలో చెడు ప్రభావం చూపే ఎన్ఎంసీ బిల్లును వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి జయశేఖర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన మెడికల్ కౌన్సిల్‌ను రద్దు చేసి, వైద్యరంగంలో నిరంకుశ పోకడలకు దారితీసే ఎన్ఎంసీ బిల్లును తీసుకురావడం శోచనీయమన్నారు. వైద్యవిద్యలో ప్రయివేట్ రంగంలో పెద్ద ఎత్తున ఫీజులపై నియంత్రణ ఎత్తివేయడం ద్వారా ఎన్ఎంసీ సభ్యులు అవినీతికి పాల్పడే అవకాశం ఉందన్నారు. ఐదున్నర సంవత్సరాలు కష్టపడి ఎంబీబీఎస్ చదివి, పరీక్షల్లో ఉత్తీర్ణులై, ఇంటర్న్‌షిప్ ద్వారా శిక్షణ పొందిన అల్లోపతి వైద్యులకు ఈఎక్స్‌టీ, ఎఫ్‌ఈఎక్స్‌టీ పరీక్ష పెట్టగం, శాస్త్రీయత లేని ఆయుష్ వైద్యులకు ఏ పరీక్షా లేకుండా రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వడం ఏ మాత్రం సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం బ్రిడ్జి కోర్సుల పేరుతో అర్హత లేని వారితో వైద్యం చేయించి, ప్రజారోగ్యంతో చెలగాటమాడుతుందన్నారు. దేశ ఆరోగ్య విధానాల రూపకల్పనలో ఐఎంఏ వంటి సంస్థలను భాగస్వాములను చేయాలని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయ్యే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను చేతనం చేసి కొనసాగించాలన్నారు. ఆరోగ్య విధానాల రూపకల్పనలో బ్యూరోకాట్ల ప్రమేయాన్ని పరిమితం చేయాలన్నారు. ఆల్ ఇండియా వైద్య సర్వీసుల కేడర్‌ను ప్రతిపాదించిన బోర్ కమిటీ సిఫార్సులను ఆమోదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఒంగోలు బ్రాంచి అధ్యక్షుడు డాక్టర్ ఎం.వీరయ్యచౌదరి, కార్యదర్శి డా.మన్నె ఆంజనేయులు, కోశాధికారి డా.జాలాది మణిబాబు, డా.నల్లూరి రాఘవరావు, జాయింట్ సెక్రటరీ డా. ఫణిదర్, ఆప్నా నాయకులు డా. ఆలూరి భాస్కరరావు, డాక్టర్ మణిమాల, డా.సరోజని, డాక్టర్ హిమబిందు, డా.హేమావతి, డాక్టర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్‌లో 'ప్రకాశం' ఫస్టు

ఒంగోలు విద్య, జనవరి 2: పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానంలో ఈ- హాజరు నమోదులో జిల్లా గత నాలుగు రోజులుగా ప్రథమ స్థానంలో ఉన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వి.ఎస్.సుబ్బారావు తెలిపారు. జిల్లాలోని 3,100 పాఠశాలల్లో 93.70 శాతం ఉపాధ్యాయులు తమ హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేశారని తెలిపారు. వరుసగా గత నాలుగు రోజులుగా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినందకు పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయ ఐటీ సెల్ ఇన్‌చార్జిలు శ్రీనివాస్, రమేష్‌లు డీఈవో సుబ్బారావును, ఏఎస్‌వో జె. కృష్ణకుమార్‌ను, జిల్లా నోడల్ పర్సన్ పి.అజీంబాషాను, మండల నోడల్ పర్సన్‌లను అభినందిస్తూ సందేశం పంపారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ఇ-హాజరునమోదులో ముందుండాలని వారు అకాంక్షించారు.

స్లాస్ పరీక్ష వాయిదా

ఒంగోలు విద్య, జనవరి 2: స్టేట్ లెవెల్ అచీవ్‌మెంట్ సర్వే-2017 పరీక్షను వాయిదా వేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్లాస్ -2017 పరీక్ష ఈనెల 5 నుంచి 8 వరకు పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉంది. అయితే మంగళవారం నుంచి ఈనెల 11వ తేది వరకు జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నిర్దేశించిన అంశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లా విద్యాధికారులు స్లాస్ -2017 పరీక్షను వాయిదా వేయమని కోరారు. డీఈవోల విజ్ఞప్తి మేరకు పరీక్షను వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సర్వే పరీక్షను తరువాత ఎప్పుడు నిర్వహించేది షెడ్యూలు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

సా...గుతోంది

- సిమెంటు రోడ్డు నిర్మాణానికి గ్రహణం
- రోజులుగా నిలిచిపోయిన పనులు
- కొద్దిపాటి పనులు పూర్తి కాని వైనం



నిలిచిపోయిన సిమెంటు రోడ్డు పనులు

మార్కాపురం, జనవరి 2: పట్టణంలో రూ.11 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభం కావడం, వెంటనే నిలిచిపోవడం జరుగుతోంది. ఒప్పందం ప్రకారం ఫిబ్రవరి 28 నాటికి పూర్తి కావాల్సి ఉండగా కొద్దిపాటి పనులు మాత్రమే జరిగాయి. దీంతో రోడ్డు నిర్మాణం పూర్తిపై నీలినీడలు కమ్ముకున్నాయి. పట్టణంలో మార్కెట్‌యార్డువైపూ, తర్లుపాడు రోడ్డువైపూ ఇరువైపులా సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని రూ.11 కోట్లతో 2016 నవంబరులో ప్రారంభించారు. ఒంగోలుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ టెండరు ద్వారా ఈ పనిని దక్కించుకున్నాడు. గతేడాది ప్రభుత్వం రూ.11 కోట్లను విడుదల చేసింది. సిమెంట్‌రోడ్లు నిర్మాణంతోపాటు మధ్యలో డివైడర్ ఏర్పాటుకు రూ.9 కోట్ల 23లక్షలు మంజూరుకాగా మిగిలిన మొత్తం సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుకు విద్యుత్ లైన్లు పునరుద్ధరకు కేటాయించారు. ప్రస్తుతం ఆర్టీసీ డిపో వద్ద నుంచి మార్కెట్‌యార్డు వద్ద హైవే వరకు వేయాల్సిన సిమెంట్ రోడ్డు పనిని ప్రారంభించినప్పటికీ కొద్దిపాటి పని జరగగానే ఇప్పటికి రెండు సార్లు పనులు నిలిపివేశారు. దీనికి కారణం మొదటి సారి అక్కడ వాడుతున్న ఇసుక సరైనది కాదని అధికారులకు కొందరు ఫిర్యాదుచేసి పనులు నిలిపివేయాలని చెప్పినట్లు తెలుస్తోంది. ఆ తరువాత తిరిగి మెటీరియల్‌ను మార్చి ఒక వారం రోజుల పాటు పని జరిగిన తరువాత మళ్లీ ఇప్పుడు 10 రోజులుగా పనులు నిలి చిపోయాయి. పదే పదే పనులు నిలిచిపోవటానికి కాంట్రాక్టర్ అశ్రద్ధో, కాంట్రాక్టరుతో విభేదించి పనులను ఆపివేశారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు చొరవ తీసుకొని రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం వుంది.

జీఎస్టీ రిటర్నులలో సవరణలకు అవకాశం

- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ
- వ్యాపారులకు ఉపశమనం

ఒంగోలు కర్నూల్‌రోడ్డు, జనవరి 2: జీఎస్టీ రిటర్నులలో తప్పుల సవరణలకు అవకాశం కల్పిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జీఎస్టీ కింద నమోదై జరి పిన లావాదేవీలపై నెలవారీ రిటర్నులు దాఖలు చేసే జీఎస్టీ ఆర్-3 బి వ్యాపారులు రిటర్నులలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు ఈ ఉత్తర్వులు అవకాశం కల్పిస్తున్నాయి. జిల్లాలోని జీఎస్టీ ఆర్-3బి కాంపోజిషన్ పథకం పరిధిలోని పన్ను చెల్లింపుదారులు మినహా మిగిలిన వ్యాపారులందరూ ప్రతినెలా జరిపిన లావాదేవీలపై ఆన్‌లైన్‌లో రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. వీరు 2018 మార్చి వరకు ప్రతినెలా, ఆ తరువాత నెల 20వ తేదీలోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఇందులో నెలవారీ రిటర్నులు తొలుత లెక్కించిన జీఎస్టీలో తప్పులుంటే వాటిని సరిదిద్దుకుని మళ్ళీ రిటర్నులు దాఖలు చేయవచ్చు.

పెనాల్టీ భయం అక్కరలేదు

జీఎస్టీ ఆర్-3బి కింద వ్యాపారులు చేసిన రిటర్నులలో తప్పులు సరిదిద్దుకుంటే పెనాల్టీ పడుతున్న భయం అవసరం లేదని అధికారులు అంటున్నారు. ఇలా సరిదిద్దుకోవటం ద్వారా సరైన టాక్సు క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకొనే వెసులు బాటు కూడా కలుగుతుందని ఉత_ర్వులలో సూచించారు. దేశవ్యాప్తంగా జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత వ్యాపారులు వారు నిర్వహించిన లావాదేవీలై పన్ను చెల్లింపులను సరిగ్గా లెక్కించటం కష్టతరమవుతుందన్నది. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఉత్తర్వుల ద్వారా గతంలో వేసిన రిటర్ను ఫామ్‌లో మార్పులు చేర్పులు చేసుకోనేందుకు వ్యాపారులకు అవకాశం వుండటంతో వారికి ఉపశమనం కలుగుతుందని శాఖాధికారులు వెల్లడిస్తున్నారు.

నగర పంచాయతీకి నిధుల కొరత

- మారని చీమకుర్తి రూపురేఖలు
- డీపీఆర్‌లకే పరిమితమైన అభివృద్ధి పనులు
- పట్టణ వాసులకు ఆటవిడుపు కరువు
- నేడు మంత్రి నారాయణ రాక



చీమకుర్తి నగర పంచాయతీ కార్యాలయం

చీమకుర్తి, జనవరి 2: చీమకుర్తికి నగర పంచాయతీ హోదా వచ్చి ఆరేళ్లు పూర్తయింది. పేరుకే నగర పంచాయతీ తప్ప అప్పటికీ ఇప్పటికీ పట్టణ రూపురేఖల్లో ఎటువంటి మార్పు చోటు చేసుకోకపోవడం గమనార్హం. అబివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి ఆక్కడే అన్న చందంగా మారింది. పన్నుల భారం తమకు అదనం అన్న భావన పట్టణ ప్రజల్లో ఉంది. గెలాక్సీ పట్టణంగా పేరుగాంచిన చీమకుర్తి పట్టణంలో పచ్చదనం, పారిశుధ్యం కొరవడగా గ్రానైట్ పరిశ్రమల పుణ్యమా అని దుమ్ము, ధూళి ప్రజల పాలిట శాపంగా మారింది. పంచాయతీగా ఉన్నప్పుడు గ్రానైట్ పరిశ్రమ నుంచి ఏటా మూడు కోట్ల రూపాయలు వరకు ఆదాయం సమకూరేది. దీంతో పలు ఆభివృద్ధి పనులు చేపట్టేవారు. ప్రస్తుతం మున్సిపాలిటీ హోదాతో అందాల్సిన రాయల్టీ నిలిచిపోయి నిధుల కొరత ఏర్పడింది. పన్నుల రూపేణా వచ్చే నిధులు కార్యాయ నిర్వహణ, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలకే సరిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులను నిర్దేశించిన పనులకే ఉపయోగించాల్సి ఉంది. దీంతో ఇతరత్రా పనులు నిర్వహించాలంటే నిధుల సమస్య ఎదురవుతుంది.

పచ్చదనం, ఆహ్లాదం కరువు

పట్టణంలో కనీసం ఒక పార్కు కూడా లేకపోవడంతో పట్టణ వాసులకు ఆటవిడుపు కరువయింది. డంపింగ్ యార్డు ఏర్పాటుకు ఇతరత్రా ఆభివద్ధి పనులకు నిధులతో పాటు స్థల సమస్యకూడా ప్రధాన అవరోధంగా మారింది. నగర పంచాయతీ నూతన కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరై ఐదేళ్ళు దాటుతున్నా ఇంతవరకు నిర్మాణ పనులకు భూమి పూజకు కూడా నోచుకోలేకపోయింది. రెవెన్యూ అధికారులు స్థల ఆనుమతిలో తీవ్రజాప్యం చేస్తున్నారు. దీంతో ఇరుకు గదుల్లోనే ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తోంది.

పీడిస్తున్న నీటి సమస్య

ఇక పట్టణాన్ని తాగునీటి సమస్యపట్టి పీడిస్తోంది. చెంతనే రామతీర్థం ఉన్నా తాగు నీటి కోసం కటకటలాడే పరిస్థితి. సుదూరంగా ఉన్న కనిగిరి, కందుకూరు ప్రాంతాలకు రామతీర్థం నుంచి తాగునీరు సరఫరా అవుతోంది. కానీ పక్కనే ఉన్న చీమకుర్తికి మాత్రం నీరు అందడంలేదు. రిజర్వాయర్ నుంచి నేరుగా పట్టణానికి తాగునీటి సరఫరా చేసే పథకంపై నగర పంచాయతీ అధికారులు ఇప్పటికే పలుమార్లు డీపీఆర్‌ను తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. తాజాగా రూ.82 కోట్ల అంచనాతో నివేదికలు అందజేశారు. వాటికి ఇంతవరకు అనుమతి లభించలేదు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఆస్తవ్యస్తంగా ఉండడంతో జబ్బులకు హేతువుగా మారింది. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులకు కేరాఫ్‌గా చీమకుర్తి నిలిచింది. మన్యం తరువాత రాష్ట్రంలోనే అత్యధిక విషజ్వరాలు పట్టణంలో నమోదు కావడం పట్టణ పారిశుధ్యానికి ఆద్దం పడుతోంది. ఇక పక్కాగృహాలు, పేదలకు నివేశన స్థలాలు నగర పంచాయతీ అయిన తరువాత దక్కలేదు. ఈ పరిస్థితుల్లో తొలిసారిగా మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ బుధవారం పట్టణంలోని గ్రామ సభకు హాజరు కానున్నారు. సహచర మంత్రి శిద్దా రాఘవరావు స్వస్థలమైన చీమకుర్తి పట్టణ అభివృద్ధిపై మంత్రి నారాయణ దృషి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- జన్మభూమి-మావూరు సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి
- నేకునాంబాద్ రోడ్డుకు రూ.1.80 కోట్లు మంజూరు





మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

బేస్తవారపేట, జనవరి 2: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం బేస్తవారపేట మండలంలోని నేకునాంబాద్‌లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పంటల నష్టపరిహారం నమోదు కార్యక్రమాన్ని పారదృకంగా చేపట్టాలన్నారు. విద్యుత్ అధికారులు రైతులకు సహకరించాలని ఎటువంటి నోటీసులు లేకుండ విద్యుత్ కనెక్షన్లు తొలగించడం సరైన పద్ధతి కదన్నారు. నేకునాంబాద్, చింతలపాలెం, గొట్టిమిండ్లలో రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటులో ఆలస్యం జరుగుతుందని రైతులు వివరించగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. త్వరతిగతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. నేకునాంబాద్ రోడ్డు నిర్మాణానికి రూ. 1.80 కోట్లు నిధులు మంజూరయ్యాయని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బేస్తవారపేట నుంచి నేకునాంబాద్ మీదుగా కోనపల్లె అడ్డరోడ్డు వరకు ఈరోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామంలో 14 మందికి నూతన పింఛన్లు, అర్హులందరికీ రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ చేశారు. అంగన్‌వాడి ఆధ్వర్యంలో గర్భినులకు సీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. చౌకధరల దుకాణంలో చంద్రన్న సంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, సర్పంచి యామా సుహాసిని, యామా శ్రీనివాసులు, తహసీల్దార్ కె.నాగేశ్వరరావు, చెట్టిచెర్ల సర్పంచి తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి, హౌసింగ్ అధికారి గోరంట్లయ్య, ఎంఈవో జింకా వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ ఒంగోలు అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జగ్గంబోట్ల కృష్ణాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎంపీడీవో యం.దస్తగిరి పాల్గొని అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శెట్లెం రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి



పౌష్టికాహారం అందజేత అభినందనీయం

బల్లికురవ, జనవరి 2: విద్యార్థులకు అసిస్ట్ సంస్థ పౌష్టికాహారం అందజేత అభినందనీయమని ఎంఈవో వీరరాఘవులు అన్నారు. మంగళవారం పాఠశాలలో జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు పుల్లారావు, పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



డిజిటల్ విద్యాబోధనా పరికరాలు ప్రారంభం

పంగులూరు: జనవరి2: దృశ్య శ్రవణ పరికరాలు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఎంతో దోహదపడతాయని సర్పంచ్ చింతల విజయలక్ష్మీ అన్నారు. మండలంలోని కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతిని సర్పంచ్ చింతల విజయలక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు చింతల సహదేవుడు మాట్లాడుతూ పాఠశాలను దేవాలయంగా బావించి పవిత్రంగా వుంచాలని విద్యల్లో రాణించి మంచి పేరు తేవాలని కోరారు. పాఠశాల ఆస్తుల పరిరక్షణకు స్వంత నిధులతో ఏడాది పాటు వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ బుల్లోడు, స్థలదాత బొప్పాడి సుబ్బారావు, బొప్పాడి శ్రీనివాసరావు, రావుల స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



రికార్డుల పరిశీలన

సంతమాగులూరు, జనవరి2: గ్రంథాలయ సేవలు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి వెన్నా పోలిరెడ్డి అన్నారు. మంగళవారం సంతమాగులూరు గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. గ్రంథ పాలకుడు గడ్డం విజయ బాస్కర్‌ను అభినందించారు.

సినిమాలు

అద్దంకి
వీఎన్ఎస్ - మళ్లీ రావా
మిని వీఎన్ఎస్ - సప్తగిరి
కళామందిర్ - జవాన్
శ్రీరామ - ఏంజెల్

మేదరమెట్ల
నారాయణ చిత్రాలయ - గృహం

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

8 ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

అద్దంకిటౌన్, జనవరి 2: అర్హులందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం అద్దంకి మండలంలోని ధర్మవరం, శింగరకొండ పాలెం గ్రామాలలో ఎంపీడీవో హేమాద్రినాయుడు, తహసీల్దార్ పాలపర్తి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ధర్మవరం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమాలు ద్వారా అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలన్నారు. వెలుగు పథకం కింద 116 మంది విద్యార్థులకు 1,39, 200 రూపాయల చెక్కును అందజేశారు. ఇరువురికి చంద్రన్న బీమ పథకం ద్వారా 4 లక్షల రూపాయలు చెక్కులను అందజేశారు. 59 గ్రూపులకు వడ్డీలేని రుణాలు, 12 గ్రూపులకు బ్యాంక్‌లోన్లు సంబంధించిన చెక్కులను అందజేశారు. కొత్తగా మంజూరు అయిన 33 రేషన్



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ ప్రభావతి

కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు, ఇళ్ళస్థలాల కోసం, భూ సమస్యలు, హౌసింగ్ వంటి వాటికోసం 36 దరకాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో హేమాద్రినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వల్లెపు ఆంజనేయులు, ఎంపీపీ కరి అరుణ, సర్పంచ్ అవిశన నాగమ్మ, ఎపియం



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ పార్వతి

వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, వైద్యాధికారులు, ఎన్ పిఎంలు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

అద్దంకి నగర పంచాయితీలో...

అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని 1వ వార్డులోని కొత్త దామావారిపాలెంలో రామాలయం వద్ద టిపిబివో టి.వి. సాంబశివరావు ఆధ్వర్యంలోను, 2వ వార్డులోని ఎంపీపీ స్కూల్ ఆవరణంలో టిపిఓ సిహెచ్.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగియి. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్ పర్సన్ పరిమి దయామణి, కమిషనర్ డివియస్ నారాయణరావ లు పాల్గొన్నారు.

మేదరమెట్లలో... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొరిశపాడు ఎంపీపీ రావి ప్రభావతి తెలిపారు. మంగళవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పమిడిపాడులో జరిగిన గ్రామసభకు ఇన్‌చార్జి ఈవోఆర్డీ లక్ష్మీకాంత్ అధ్యక్షత వహించారు. 25 మంది రైతులకు 9,18,619 రూపాయల విలువైన శనగలు నూర్పే మిషన్‌లు, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్, నాగళ్ళు, గొర్రులు అందజేశామని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. జన్మభూమి కార్య క్రమంలో మరుగుదొడ్ల నిర్మాణానికి 50, పింఛన్‌ల కొరకు 7, రేషన్ కార్డుల కొరకు 2, గృహ నిర్మాణానికి 5, మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ శివనాగిరెడ్డి, సర్పంచ్ రావి శ్రీధర్ ఎంఈవో పున్నయ్య, ఏపిఎం దేవరాజ్, ఏపివో గాయత్రి లక్ష్మి, హౌసింగ్, పంచాయతీ రాజ్ ఏఈలు హరిత, ప్రసాద్‌లు, డాక్టర్ ఉమా శంకర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంగులూరులో... ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్యాంప్రసాద్ కోరారు. మండలంలోని జనకవరం ఆరికట్లవారి పాలెం కొండమూరు గ్రామాలలో సర్పంచ్‌లు ఉదయగిరి వెంకాయమ్మ, స్వయంపు ఆంజనేయులు, పాలిపోగు పున్నమ్మ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి. తహసీల్దార్ పి.పార్వతి ఎంపీడీవో శ్యాంప్రసాద్‌లు అర్హులకు రేషన్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు ఏమని సుబ్బారావు, బ్రహ్మయ్య, బాల బ్రహ్మచారి, రామ్‌కుమార్, ఏవో నిర్మలాదేవి ఏపిఎం అనూరాధ, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏజెండ్ల విశ్రాంతమ్మ, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ వైద్యశిబ్బందితో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

సంతమాగులూరులో... ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు అన్నారు. 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పత్తేపురం, మామిళ్ళపల్లి గ్రామాలలో సర్పంచులు కొల్లి రత్తాయమ్మ, చిమట అంజమ్మ అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస కుమార్, తహసీల్దార్ సుధాకరరావు, ఏఈలు వెంకట్, శ్రీనివాసరావు, ఏపీఓ శైలజ, ఏపీఎం హనుమంతరావు, ఏఓ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామ సభ వెల వెల

బల్లికురవలో... జన్మభూమి మా ఊరు కార్యక్రమం మొదటి రోజు సోమవారం వి.కొప్పెరపాడు, ఎస్ఎల్‌గుడిపాడు గ్రామాల్లో జరిగింది. 9 గంటలకు కొప్పెరపాడులో ప్రారంభం కావాల్సిన గ్రామ సభ 11 గంటలకు మొదలయ్యింది. ప్రజలు సభకు పెద్ద ఎత్తున రాకపోవడంతో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. అన్నిశాఖల అధికారుల సకాలంలో రాలేదు. దీంతో



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ ఏడుకొండలు

జన్మభూమి మా ఊరు కార్యక్రమం సరిగ్గా జరగలేదని ప్రజలు చర్చించుకున్నారు. 11.30 గంటలకు మొదలైన గ్రామ సభలో ఉపాధి హామీ పథకంలో పనులు చేసి 5 నెలలు గడుస్తున్నా కూలీ డబ్బులు రాలేదని మహిళలు ఫిర్యాదు చేశారు. ఈ సభలో ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, డిప్యూటీ తహసీల్దార్ సింగారావు, ఎంఈవో వీరరాఘవులు, ఏపీవో మురళీ, ఏవో



వి.కొప్పెరపాడులో ప్రజలు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

కుమారి, ఎఈ మాధవరెడ్డి, సర్పంచ్‌లు అలిమాబీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్నగారి సంతలో నేటి కూరగాయల ధరలు

మేదరమెట్ల, జనవరి 2: మేదరమెట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం నిర్వహించే అన్నగారి సంతలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. అరటి కాయ ఒకటి రూ. 5, సొరకాయ ఒకటి రూ. 10, దోసకాయ రూ. 20, పొట్లకాయలు రూ. 20, వంకాయలు రూ. 25, గుత్తి వంకాయ రూ. 20, టమోటా రూ. 10, క్యాబేజి రూ. 20, మునగకాయలు రూ. 80, బెండకాయలు రూ. 25, పందిరి కాకర కాయ రూ. 30, నేల కాకర కాయలు రూ 25, పందిరి చిక్కుడు(బ్లాక్), రూ. 30, పందిరి చిక్కుడు(వైట్), రూ 40, దొండకాయలు రూ. 20, గోరుచిక్కుడు రూ.25, నేల బీరకాయలు రూ. 30, కీరదోసకాయలు రూ. 20, మిర్చి రూ. 20, క్యాప్సికం రూ. 40, బీట్ రూట్ రూ.40, క్యారెట్ రూ. 45, ముల్లంగి రూ. 20, బంగాళ దుంపలు రూ. 20, చేమ దుంప రూ. 35, తోట కూర 2 కట్ట రూ. 10, చుక్కకూర 3 కట్టలు రూ. 10, మెంతికూర 2 కట్టలు రూ. 10, కొయ్య తోట కూర 3 కట్ట లు 10, గోంగూర 3 కట్ట లు 10, పొన్నగంటి కూర 3 కట్ట లు 10, పాలకూర 3 కట్ట లు రూ. 10, కొతిమీర ఒక కట్ట రూ. 5, కోడి గుడ్లు 2 రూ. 10.00. పెద్ద ఉల్లిపాయలు రూ. 45, లు.

నేడు జన్మభూమి గ్రామసభలు

మేదరమెట్ల, జనవరి 2: 5 విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రావినూతల, కుర్రవాని పాలెం గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం జరుగుతుందని ఈవోఆర్డీ లక్ష్మీకాంత్ తెలిపారు.

సంతమాగులూరులో... జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 9 గంటలకు ఎంపీడీవో శ్రీనివాసకుమార్ బండివారిపాలెం గ్రామంలో, తహసీల్దార్ సుదాకరరావు కుందుర్రులో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసకుమార్ బుధవారం తెలిపారు.

అద్దంకి బ్రాంచి కెనాల్‌కు 1030 క్యూసెక్కులు నీరు

సంతమాగులూరు, జనవరి2: త్రాగునీరు, ఆరుతడుల అవసరాలకోసం విడుదల చేసిన సాగరు జలాలు మంగళవారం జిల్లా సరిహద్దు అయిన 18/0 అడవిపాలెం వద్దకు 1030 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు ఎన్ఎస్‌పీ డీఈ అప్పారావు తెలిపారు. చివరి ఆయకట్టుకు నీరందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యుల బంద్

చీరాల, జనవరి 2: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్(ఎన్‌ఎంసీ) బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ప్రైవేటు వైద్యులు తమ సేవలను నిలిపివేశారు. అనంతరం స్థానిక ఐఎంఏ హాలులో నిర్వహించిన సమావేశంలో ఐఎంఏ చీరాల శాఖ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్‌ఎంసీ అమలు జరిగితే ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను వివరించారు.

సమస్యల పరిష్కారానికి వేదిక 'జన్మభూమి'

ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్

వేటపాలెం, జనవరి 2: జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికలు అని ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గోరీల తోటలో ఏర్పాటు చేసిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అధికారులు ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తూ పేదరిక నిర్మూలనకు టీడీపీ కృషి చేస్తుందని తెలిపారు. పది రోజుల పాటు అధికారులు గ్రామాల్లో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. గ్రామం అభివృద్ధికి ప్రజలు సహకారం అందించాలన్నారు. గ్రామం మధ్యలో గోరీల తోట అపరిశుభ్రంగా ఉందన్నారు. గ్రామంలో ఈ తోట వివాదంలో 30 సంవత్సరాలుగా రెండు సామాజిక వర్గాలు ఘర్షణ పడటం జరిగిందని తెలిపారు. అయితే రెండు సామాజిక వర్గాల పెద్దలతో మాట్లాడి గోరీల తోటను అభివృద్ధి చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. రాబోవు కొద్ది రోజుల్లో గోరీల తోటను సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామంలో తూర్పు, పడమర వైపు రెండు ప్రధాన డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆదాయం పెంచడానికి మూడు కొత్త షాపింగ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు కొత్తరేషన్ కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. వెలుగు ఏపీఎం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలం పరిధిలోని 1351 గ్రూపులకు పావలా వడ్డికి 2015 సెప్టెంబర్ నుంచి 2016 జూన్ వరకు రూ. 1.92 కోట్లు నిధులు విడుదలయ్యాని తెలిపారు. వేటపాలెం గ్రామంలో 276 గూపులుకు రూ. 33.62 లక్షలు పావల వడ్డీ నిధులు గ్రూపుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలో 2,406 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేసినట్లు తెలిపారు. వేటపాలెం గ్రామంలో 302 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలకు జమచేయడం జరుగుతుందని తెలిపారు. తహసీల్దార్ కేఎల్ మహేశ్వరరావు మాట్లాడుతూ కొత్తరేషన్ కార్డుల కోసం 606 దఖాస్తులు రాగా అన్ని అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వేటపాలెం మండలానికి 414 కార్డులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో 56 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే నేతాజీ, ఎంపీపీ బండ్ల తిరుమలాదేవి, సర్పంచి కర్పూరపు రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు పృధ్వి చంద్రమోహన్, ఉప సర్పంచి శ్రీనివాసగుప్తా, పందిళ్లపల్లి సర్పంచి యాదల సుధాకర్‌రావు, కార్యదర్శి గౌస్‌భాషా, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆమంచి


వేటపాలెంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే


మంజూరు పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రమేష్‌బాబు

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

చీరాల, జనవరి 2: అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని దేవినూతలలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే ఆమంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల ఫలాలు పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తొలి రోజు సంక్షేమం, సంతృప్తి అనే అంశాలపై చర్చ సాగింది. ముందుగా మండల ప్రత్యేకాధికారి ఏడీఏ రాజకుమారి, తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు ప్రమాణపత్రాన్ని చదివి వినిపించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకమైన పాలనే సీఎం లక్ష్యం

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందే విధంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు అన్నారు. ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 1, 2, 3, 4వార్డులలో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ అర్హులు ప్రభుత్వపరంగా అందే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వపరంగా చేపడుతున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. ముందుగా జన్మభూమి మా ఊరు ప్రమాణపత్రాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

బీసీ ఫెడరేషన్ ప్రతినిధి గుంటుపల్లి సుబ్బారావు

చీరాల, జనవరి 2: సేవా కార్యక్రమాల ద్వారా తోటివారికి సాయపడటం అభినందనీయమని బీసీ ఫెడరేషన్ ప్రతినిధి డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజ్‌లు పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఈ నెల 8, 9, 10 తేదీలలో కనిగిరిలో జరగనున్న సీపీఎం జిల్లా మహాసభల నేపథ్యంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఎం ప్రతినిధులు ఎన్.బాబూరావు, డి.నాగేశ్వరరావు, ఎం.వసంతరావు తదితరులు మాట్లాడుతూ జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రక్తదాతలకు పానీయాలు అందిస్తున్న నాయకులు

మాజీ మంత్రి లక్ష్మీపద్మావతి జన్మదిన వేడుకలు

చీరాల, జనవరి 2: మాజీమంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి 77వ జన్మదిన వేడుకలను చీరాలలో ఘనంగా నిర్వహించారు. నాయకులు పొద వీరయ్య, కొల్లూరి నాయుడమ్మ, సీతారామిరెడ్డి తదితరులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చిన్నారుల భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళామండలి సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.


జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


చిన్నారి నృత్యప్రదర్శన

సంక్షిప్తం

నేడు టెట్, డీఎస్సీపై అవగాహనా సదస్సు

చీరాల, జనవరి 2: స్థానిక ముంతా వారి సెంటర్‌లోని వీఎస్ ఇన్‌స్టిట్యూట్‌లో బుధవారం టెట్, డీఎస్సీపై ఉచిత అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి ఎన్.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

రేపు డప్పు శ్రీను భజనాకార్యక్రమం

చీరాల, జనవరి 2: స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో రేపు గురువారం సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు డప్పు శ్రీను భజనా కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమం 18వ సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహక ప్రతినిధి తెలిపారు. కార్యక్రమానికి అయ్యప్ప, భవానీ, శివ, వెంకటేశ్వర మాలధారులను ఆహ్వానిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

నోట్‌పుస్తకాలు పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న మస్తాన్ రావు

చీరాల, జనవరి 2: స్థానిక కస్తూర్బా బాలికోన్నత పాఠశాలలో మంగళవారం వూర మస్తాన్‌రావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థినులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఎంజీసీ కాలనీ ప్రెసిడెంట్ చారుగుళ్ళ గురుప్రసాద్, ఉపాధ్యాయులు మన్నవ మురళీకృష్ణ, పవని భానుచంద్రమూర్తి పాల్గొన్నారు.

నేడు సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

చీరాల, జనవరి 2: భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక గడియారస్తంభం సెంటర్‌లోని మహాత్మాజ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించనున్నట్లు బీసీ ఫెడరేషన్ ప్రచారకార్యదర్శి కొప్పోలు శివరామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సినిమాలు

చీరాల

మోహన్	- హలో
సంగం	- ఎంసీఏ
సాయిప్యాలెస్	- ఒక్కక్షణం
శాంతి	- 2 కంట్రీస్

దర్శి



తెలుగు తమ్ముళ్ల బైక్ ర్యాలీ

ముండ్లమూరు, జనవరి 2 : దర్శిలో జరిగిన సీఎం సభకు మండలంలోని టీడీపీ నాయకులు, పెద్దఎత్తున తరలివెళ్లారు. ఎంపీపీ మందలపు వెంకట్రావు తన స్వగ్రామమైన శంకరాపురం నుంచి మోటారుసైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. పెదఉల్లగల్లు బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

[redacted] సీఎం సభలో సైడ్‌లైట్స్

- నిర్ణీత సమయానికి జరిగిన సీఎం చంద్రబాబు సభ
- మధ్యాహ్నం1.05 నిమిషాలకు హెలీకాప్టర్‌ద్వారా సీఎం చేరుకున్నారు.
- 15 నిమిషాలపాటు బస్సులో స్థానిక నాయకులతో సీఎం చర్చలు
- 1.20 నిమిషాలకు క్రీడా ప్రాంగణానికి చేరిక
- ఎద్దులబండి ఎక్కిన చంద్రబాబు
- సుమారు 20 నిమిషాలపాటు మహిళలు వేసిన ముగ్గులను, యువకుల ఆటల పోటీలను తిలకించిన వైనం
- కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన గొబ్బెమ్మలను, ప్రశాంత స్కూల్ విద్యార్థుల కోలాట ప్రదర్శనకు సీఎం ప్రశంసలు
- 1.45 నిమిషాలకు స్టాల్స్ సందర్శన
- స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన పండుగప్ప చేపలు, పీతలు ఎక్కడ నుంచి తెప్పించారని ప్రశ్నించిన చంద్రబాబు
- దర్శి చెరువులోనివని అధికారులు వివరణ
- ఎత్తిపోతల పథకాలు, రోడ్లు, దోర్నపువాగు బ్రిడ్జి, దర్శి నూతన తహసీల్దార్ కార్యాలయానికి ప్రారంభోత్సవం.
- అన్ని శిలాఫలకలను ఒకేచోట ఏర్పాటు చేసిన అధికారులు
- మధ్యాహ్నం 2 గంటలకు వేదికపై జ్యోతి ప్రజ్వలన
- గంటన్నర సేపు సాగిన సీఎం ప్రసంగం
- గురుకుల పాఠశాల విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్
- విజయకుమార్ అనే విద్యార్థి అనర్గళ ప్రసంగానికి ముగ్ధుడైన సీఎం. రూ.50వేల ప్రోత్సాహక బహుమతి ప్రకటన
- ముస్లిం, హిందూ, క్రైస్తవ మతాధిపతుల దీవెనలు అందుకున్న సీఎం
- చంద్రన్న పెళ్లి కానుక పథకాన్ని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటన
- దర్శి పంచాయతీలో జరిగిన అభివృద్ధిని వివరించిన అధికారులు
- సాధికారిక మిత్ర సభ్యులకు చంద్రబాబు అభినందనలు
- కిక్కిరిసిన స్థలాస్థలి
- అంచనాలకు మించి హాజరైన ప్రజలు. భోజనాలు చాలక అవస్థలు పడిన జనం
- సాయంత్రం 4.50కు ముగిసిన సభ
- 4.55కు హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎం చంద్రబాబు
- 5 గంటలకు హెలికాప్టర్‌లో విజయవాడ వెళ్లిన చంద్రబాబు
- సభ ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- సీఎం విజయ వంతం కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు

- దర్శి

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	హలో
శ్రీనివాస	ప్రాజెక్ట్ జెడ్
శివశంకర్	మిడిల్ క్లాస్ అబ్బాయి
భాస్కర్	ఒక్క క్షణం

వెంటాడుతున్న వర్షాభావం

- వెంటాడిన వర్షాభావం
- కంది రైతు కుదేలు
- మెట్ట ప్రాంతాల్లో తగ్గిన దిగుబడులు
- నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులు

దర్శి, జనవరి 2 : దర్శి వ్యవసాయ సబ్‌డివిజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో చాలా పంటలు ఎండిపోయాయి. 70వేల ఎకరాలలో కందిపైరు సాగుచేయగా 35శాతం మాత్రమే పంట పండింది. మిగిలిన పైరు ఎండిపోయింది. ఎకరాకు క్వింటా దిగుబడి వచ్చే అవకాశం లేదని రైతులు అంటున్నారు. దర్శి మండలంలో 22వేల ఎకరాల్లో కంది సాగుచేశారు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో సాగుచేసిన 10వేల ఎకరాల్లో ఓ మోస్తరుగా పంట పండింది. మెట్టప్రాంతాలైన చందలూరు, అబ్బాయిపాలెం, తుమ్మెదలపాడు, బసిరెడ్డిపల్లి, కట్టసింగనపాలెం, బండివెలిగండ్ల, పులిమివారిపల్లి, మారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో 12వేల ఎకరాల్లో సాగుచేసిన కంది పూర్తిగా దెబ్బతింది. గత మూడు నెలలుగా వర్షం కురవకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఆ గ్రామాలకు సాగర్‌జలాలు కూడా అందలేదు. కేవలం వర్షాధారంతో సాగు చేయడంతో ఆశించిన స్థాయిలో పంట లు పండలేదనిపిస్తోంది. చందలూరులో 1200ఎకరాల్లో కంది సాగుచేయగా సుమారు 1000 ఎకరాల్లో పంట దెబ్బ తింది. దీంతో సుమారు 300 కుటుంబాలకు నష్టం జరిగింది. దొనకొండ మండలంలో 15వేల ఎకరాల్లో కంది, 5వేల ఎకరాల్లో పత్తి, 200 ఎకరాల్లో బబ్బర్లు, 1000 ఎకరాలో ఆముదం సాగు చేశారు. సుమారు 10వేల ఎకరాల్లో కంది ఎండిపోయింది. తాళ్ళూరు మండలంలో 12,500 ఎకరాల్లో కంది సాగుచేయగా సాగర్‌జలాలు అందుబాటులో ఉండడంతో ఓ మోస్తరుగా పంట పండింది. కురిచేడు మండలంలో 11వేల ఎకరాల్లో కంది సాగుచేయగా మెట్ట ప్రాంతాల్లో 5వేల ఎకరాల్లో సాగుచేసిన కందిపైరు దెబ్బతింది. ముండ్లమూరు మండలంలో 16వేల ఎకరాల్లో కంది సాగుచేయగా 50శాతం పైరు దెబ్బతింది.



పంటనష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులు

నష్టంపై అంచనా

దర్శి వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో దెబ్బతిన్న పంట నష్టాన్ని రెవెన్యూ, వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. చాలావరకూ కంది పంటకు నష్టం ఏర్పడడంతో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. కాగా, దర్శి వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో కంది, పత్తి, ఆముదం, సజ్జ, జొన్న తదితర వాటిని సాగుచేశారు. సజ్జ, జొన్న పైర్లు గతంలోనే ఎండిపోయాయి. పత్తి పంట ఎకరాకు 5 క్విం టాళ్ళ చొప్పున దిగుబడి వచ్చింది. ఆముదం పంట ఎకరాకు మూడు క్వింటాళ్ళ చొప్పున దిగుబడి వచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 33శాతానికి పైగా దెబ్బతిన్న పంటలను మాత్రమే అధికారులు పరిగణలోనికి తీసుకొని నష్టాన్ని అంచనా వేస్తున్నారు. అయితే నిబంధనలు సడలించి అన్ని పంటలకు నష్ట పరిహారం అందేలా చూడాలని ప్రజాప్రతినిధులను, అధికారులను రైతులు కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ముండ్లమూరు, జనవరి 2 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఎంపీడీవో ఎం వెంకటరెడ్డి చెప్పారు. తూర్పు కంభంపాడు, నూజిళ్ళపల్లిలో మంగళవారం జన్మ భూమి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ఆయా గ్రామాల సర్పంచులు కంచర్ల హనుమంతరావు, పందిరి వెంకట్రావు అధ్యక్షత వహించారు. శంకరాపురం నుంచి కంభంపాడుకు తారురోడ్డు ఏర్పాటు చేయాలని తూర్పు కంభంపాడులో గ్రామస్థులు ఎంపీడీవో వెంకటరెడ్డిని కోరారు. అనంతరం గ్రామస్థుల నుండి అర్జీలను స్వీకరించారు. నూజిళ్ళపల్లిలో జరిగి గ్రామసభలో ఈఓఆర్డీ బి చూడామణి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె రవికుమార్, వ్యవసాయాధికారి జెడ్ శ్రీధర్, ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు, ఈసీ విజయశేఖర్, పంచాయతీ కార్యదర్శి వేణు, వీఆర్‌ఓ పెద్దన్న, జన్మభూమి కమిటీ సభ్యులు మానం నాగేశ్వరరావు, కిలారి హనుమంతరావు, చాగంటి హనుమంతరావు, నాగసూరి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



తూర్పు కంభంపాడులో చంద్రన్న కానుక అందజేస్తున్న ఎంపీడీవో వెంకటరెడ్డి

సమస్యలు పరిష్కరిస్తాం

దొనకొండ, జనవరి 2 : సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యమని ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ తెలిపారు. కొచ్చర్లకోట, పోలేపల్లి గ్రామాల్లో మంగళ వారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రెండు గ్రామాల్లో గృహాల కోసం 55, పింఛన్లకు 22, రేషన్‌కార్డులకు 6, మరుగుదొడ్ల కోసం 2, భూ సమస్యల పరిష్కారానికి రెండు అర్జీలు అందినందున వాటిపై విచారణ చేపడతామని ఎంపీడీవో తెలిపారు. గ్రామ సభల్లో వ్యవసాయాధికారిణి శైలజారాణి, విద్యాధికారి సాంబశివరావు, వైద్యాధికారి లక్ష్మీదివ్య, పశువైద్యాధికారి మణిశేఖర్, విద్యు త్, ఏఈలు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, వీఆర్వో రంగయ్య, శిరీష పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన జనం

తాళ్లూరు జనవరి 2 : సీఎం సభకు తాళ్లూరు మండల నేతలు పెద్దఎత్తున తరలి వెళ్లారు. మండల టీడీపీ అధ్యక్షుడు శాగంకొండారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మానం రమేష్ బాబు, మాజీ టీడీపీ అధ్యక్షుడు షేక్ కాలేషా, జిల్లా టీడీపీ కార్యవర్గసభ్యులు పులి బ్రహ్మారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మారం ఇంద్రసేనారెడ్డి, దర్శి ఏఎంసీ డైరెక్టర్ కె.రామయ్య, మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు బి.ఓబులరెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి మన్నేపల్లి సమర, తెలుగు యువత అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర రెడ్డి, శివారెడ్డి, టీడీపీ నేతలు తూము లక్ష్మిరెడ్డి, ఆవుల ఆదినారాయణ ఆధ్వర్యంలో దాదాపు 80 వాహనాల్లో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.

కురిచేడు: సీఎం సభకు మండల టీడీపీ నేతలు 60 బస్సులలో తరలి వెళ్ళారు. సుమారు 6వేల మంది వెళ్ళినట్లు సమాచారం. వారిలో మండల టీడీపీ అధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, నాయకులు గడ్డం బాలయ్య, మొఘల్ మస్తాన్‌వలి, కమతం నాగిరెడ్డి, పావులూరి కోటిలింగయ్య, కిలారి కొండయ్య, బొల్లేపల్లి ఆదినారాయణ, కాశయ్య, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, పాపారావు, గణపర్తి శేషయ్య, నాగేశ్వరరావు, కాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



సీఎం సభకు వెళ్లిన తాళ్లూరు తెలుగు తమ్ముళ్లు



సీఎం సభకు వెళ్లిన ముండ్లమూరు టీడీపీ నేతలు

దొనకొండ : సీఎం సభకు మండలం నుంచి పెద్దఎత్తున తరలివెళ్లారు. ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, శివకోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్నీ గ్రామాలకు 70 ప్రత్యేక వాహనాలు పంపి దాదాపు 5వేల మందిని దర్శి తరలించారు. ఏపీఎం మాణిక్యరావు, ఉపాధి ఏపీవో దేవయ్య పొదుపు సభ్యులను దర్శికి తరలించారు.

సాధకార మిత్రా...శభాష్

తాళ్లూరు జనవరి 2 : నాగంబొట్లపాలెం గ్రామానికి చెందిన సాధికామిత్ర విజయలక్ష్మిని సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. దర్శి సభలో సాధికార మిత్రల పాత్రను ఆమె వివరించడంతో సీఎం మెచ్చుకున్నారు. మిగతా సాధికార మిత్రలంతా విజయలక్ష్మిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు.



అభివృద్ధిలో అగ్రగామి

దర్శి పంచాయతీ ప్రగతిపై ఆరా తీసిన సీఎం చంద్రబాబు



దర్శిలో జన్మభూమి గ్రామసభను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

దర్శి, జనవరి 2 : జన్మభూమి గ్రామసభలో దర్శి పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక చర్చ జరిగింది. పంచాయతీ వివరాలను తెలియజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించగా, ఎంపీడీవో శ్రీనివాసరావు జరిగిన అభివృద్ధిని వివరించారు. తొలి విడత జన్మభూమి గ్రామసభకు 1713 అర్జీలు రాగా నూరుశాతం పరిష్కరించామని, రెండవ విడత 65 అర్జీలు, మూడో విడత 1163 అర్జీలు, నాలుగవ విడత జన్మభూమిలో 862 అర్జీలు రాగా వాటిన్నింటినీ పరిష్కరించినట్టు చెప్పారు. చాలామంది రేషన్‌కార్డులు, పక్కా గృహాలు, పింఛన్లు, ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. పంచాయతీలో 15 పాఠశాలలు ఉండగా వాటిన్నింటికీ మరుగుదొడ్ల కల్పించామన్నారు. 5 పాఠశాలలో డిజిటల్ క్లాసులు ప్రారంభించినట్టు చెప్పారు. దర్శిలో ఫైబర్ నెట్ కనెక్టివిటి ఉందా అని సీఎం ప్రశ్నించగా ఉందని చెప్పారు. 9.8 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించామని ఇంకా 12.6 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేశామని, 24 గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. 707 మందికి వృద్ధాప్య పింఛన్లు, 856 మందికి వితంతువు పింఛన్లు, 265 మందికి వికలాంగు పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. 992 కుటుంబాలకు చంద్రన్న క్రిస్మస్ కానుకలు, 781 కుటుంబాలకు రంజాన్‌తోఫా అందించామని, 6381 కుటుంబాలకు సంక్రాంతి కానుకలు అందిస్తున్నట్టు తెలిపారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం కింద 101 మంది గృహాలు నిర్మించామన్నారు. 7885 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించిన నూరుశాతం ఓడీఎఫ్ సాధించమన్నారు. జాతీయ ఉపాధి పథకం కింద 5859 మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 304 మంది లబ్ధిదారులకు, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 23 మంది లబ్ధిదారులకు, బీసీ కార్పొరేషన్ ద్వారా 214 మంది లబ్ధిదారులకు, కాపు కార్పొరేషన్ ద్వారా 290 మంది లబ్ధిదారులకు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 26 మంది లబ్ధిదారులకు ఆదాయ భద్రత ద్వారా లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. దర్శి పంచాయితీలోజరిగిన అభివృద్ధి పట్ల చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు.

జీ ప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణం

దర్శి ముస్లింలకు సీఎం చంద్రబాబు హామీ

దర్శి, జనవరి 2 : దర్శి ముస్లింలకు ఇళ్ల మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. చాలాకాలంగా ఇళ్లు లేక ఇబ్బందిపడుతున్న వైనాన్ని వారు సీఎం దృష్టికి తీసుకెళ్లగా, దర్శి పంచాయతీలో 1+3 తరహాలో ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా వివాహం చేసుకున్న ముస్లిం జంటకు రూ.50వేలు చెక్కును అందజేశారు. ప్రకాశం జిల్లా నూరుశాతం ఓడీఎఫ్ జిల్లాగా నమోదు కావడంపై కలెక్టర్ వినయ్‌చంద్‌ను, అధికారులను సీఎం అభినందించారు. అధికారులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

మత పెద్దలు, వేదపండితుల అభినందనలు

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనను ముస్లిం పెద్దలు, పాస్టర్లు, వేదపండితులు వేదికపైకి వచ్చి అభినందించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని కొనియాడారు. ఇదే రీతిలో పాలన సాగిస్తే మరో 15 ఏళ్లపాటు సీఎంగా కొనసాగుతారని ఆశీర్వదించారు. మక్కా వెళ్లేందుకు ముస్లింలకు ఆర్థిక సహాయం అందించడంపై ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.జెరూషలేం వెళ్ళేందుకు క్రైస్తవులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడంపై పాస్టర్లు సంబరపడ్డారు. వేద పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎంను వేదపండితులు అభినందించారు.

సీఎం సభ విజయవంతం

టీడీపీ కేడర్‌లో వెల్లివిరిసిన నూతనోత్తేజనం

దర్శి, జనవరి 2 : సీఎం చంద్రబాబు సభ విజయవంతం కావడంతో టీడీపీ కేడర్‌లో నూతనోత్తేజం వెల్లివిరిసింది. అంచనాలకు మించి జనం రావడంతో పార్టీ శ్రేణులు ఆనందపడుతున్నాయి. జన్మభూమి సభకు సుమారు 30వేల మంది హాజరు అవుతారని అంచనా వేశారు. ఆ మేరకు భోజన ఏర్పాట్లు చేశారు. అయితే సుమారు 50వేల మందికి పైగా రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. వేలాదిమంది ప్రజలు రోడ్లపై నిలిచిపోయారు. సీఎం హెలిప్యాడ్ దిగి ప్రత్యేక బస్సులో వేదిక వద్దకు చేరుకునే సమయలో కూడా దర్శి-కురిచేడు రోడ్డు జనంతో కిటకిటలాడుతుంది.డ్వాక్రా మహిళలతో పాటు నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిమంది మహిళలు సభకు తరలి వచ్చారు. సీఎం చంద్రబాబు గంటన్నర సేపు సుదీర్ఘ ప్రసంగాన్ని ప్రజలు శ్రద్ధతో ఆలకించారు. ప్రభుత్వ పథకాలను మరొకసారి సీఎం సవివరంగా వివరించారు. సాధికారిక మిత్ర సభ్యులు ఏర్పాటుతోపాటు మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తామని సీఎం చంద్రబాబు పలుసార్లు ప్రకటించడంతో మహిళలు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.

పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

సీఎం సభకు పోలీసుశాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది.ఎస్పీ సత్య ఏసుబాబు పర్యవేక్షణలో వెయ్యి పోలీసులను నియమించారు. వేలాదిమంది పాల్గొ న్న సీఎం సభలో ఎలాంటి అపశ్రుతి దొర్లకుండా ఉండేందుకు పోలీసులు ఎంతో చకచక్యంగా వ్యవహరించారు. సభ ప్రశాంతంగా ముగి యడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

అలరించిన సంక్రాంతి సంబరాలు

దర్శి, జనవరి 2 : సీఎం సభ సందర్భంగా హెలిప్యాడ్ పక్కన ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా రంగవళ్లులు ఉండడంతో సీఎం చంద్రబాబు సంబరపడ్డారు. విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా పోటీలు ఆకట్టుకున్నాయి. కబడ్డీ, వాలీబాల్, కోకో ఆటల ఆయన తిలకించారు. తొక్కుడుబిళ్ళ, బిళ్ళంగోడు తదితర ఆటలను విద్యార్థులు ప్రదర్శించారు. దర్శి ప్రశాంత స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పెట్టిన గొబ్బెమ్మలు మహిళలు వేసిన ముగ్గులను చూసిన సీఎం మెచ్చుకున్నారు.

కళా రూపాలతో సీఎంకు స్వాగతం

సీఎం చంద్రబాబుకు కళాకారులు వివిధ కళారూపాలతో స్వాగతం పలికారు. హరిదాసుల పాటలు, గంగిరెద్దుల ప్రదర్శన అలరించింది. సంక్రాంతి సంబరాల వద్ద ఏర్పాటు చేసిన ఎద్దుల బండిని చంద్రబాబు ఎక్కి తోలారు. మద్దిపాడు మండలం లింగాల గుండ్ల గ్రామానికి చెందిన షేక్ మహ్మద్‌కు చెందిన ఎద్దుల బండి ఏర్పాటు చేశారు. గతంలో చాలామంది ముఖ్యమం త్రులు, మహ్మదీయులకు చెందిన ఎండ్లబండిని ఎక్కారు. ఇటీవల పంచాయితీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఈ ఎద్దుల బండి ఎక్కారు. చంద్రబాబు ఎడ్లబండి తోలడంతో పలువురు ఆశ్చర్యపోయారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

కళాకారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. భక్తి భావాన్ని చాటేలా కళాకారులు తమ నృత్య రీతులను రూపొందించారు. వేలాదిమంది వాటిని వీక్షించగా, కళాకారులను. సీఎం చంద్రబాబు అభినందించారు.



రంగవల్లికను తిలకిస్తున్న సీఎం చంద్రబాబు తదితరులు

పాఠశాల అనంతర కార్యక్రమం

కురిచేడు, జనవరి 2: బోదనంపాడు ఉన్నత పాఠశాలలో అసిస్ట్ సహకారంతో పాఠశాల అనంతర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జీపీఐ మేనేజర్ వైయస్ పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు సాయంత్రంపూట ఆకలితో చదివితే నీరసించిపోయే అవకాశం ఉన్నందున సాయంత్రం వేళలో అల్పాహారం అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. 60 రోజులపాటు వాటిని అందజేస్తామన్నారు. విద్యార్థులకు బ్యాగులు, బూట్లు, టైలు అందజేశారు. అసిస్ట్ కో ఆర్డినేటర్ నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ చిన్న సుబ్బయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ హనుమయ్య, హెచ్‌ఎం అంకయ్య, ఉపాధ్యాయులు భాషా పాల్గొన్నారు.

జన్మభూమి విశేషాలు



రజానగరంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి

అర్జీలపై విచారణకు డిమాండ్

తాళ్లూరు జనవరి 2: మల్కాపురం, లక్కవరంలో మంగళవారం 5 విడత జన్మభూమి గ్రామసభలు జరిగాయి. మల్కాపురంలో జెడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ, గ్రామసభల దృష్టికి వచ్చిన అర్జీలపై విచారణ జరపాలని కోరారు జన్మభూమి కమిటీల జోక్యంతో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడంలేదన్నారు. ఉపాధికూలీ బిల్లులు, మరుగుదొడ్ల బిల్లులు అందలేదని గ్రామస్థులు కొందరు వాపోయారు. దీనికి ఎంపీడీవో ఎం రాజేష్‌బాబు స్పందిస్తూ అర్హులందరికీ పింఛన్లు మంజూరుకు చేస్తామని, తహసీల్దార్‌తో మాట్లాడి రేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో జి.సుబ్బయ్య, హసింగ్ ఏ.ఈసూర్యప్రకాశ్, ఇరిగేషన్ ఏఈ సుబ్బారావు,మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ కాలేషా వళి, తదితరులు పాల్గొన్నారు.

లక్కవరంలో మండలపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ఎస్.సత్యం ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమణమ్మ, ఎంపీటీటీ సభ్యులు టీవీ రమణమ్మ, వైద్యాధికారి బి,రత్నం, పశువైద్యాధికారిణి వసుంధర, గ్రామ కార్యదర్శి చాంద్‌బీ, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాల్లో మందులు పంపిణీ చేశారు.

అర్హులకు పథకాలు

కురిచేడు, జనవరి 2: ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలని ఎంఈవో వస్రాం నాయక్ అన్నారు. పడమర వీరాయపాలెంలో జన్మభూమి గ్రామసభ మంగళవారం సర్పంచ్ అలా శేషమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి ఎంఈవో వస్రాం నాయక్ మట్లాడారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు పాటుపడాలని సూచించారు. అర్హులం దరికీ రేషన్‌కార్డులు అందజేస్తామని డీటీ రవికుమార్ చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, ఎంపీటీసీ సభ్యులు గణపర్తి తిరుపతయ్య, వీఆర్వో సతీష్ పాల్గొన్నారు.



జన్మభూమిలో రేషన్‌కార్డుల పంపిణీ

కందుకూరు



చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

శాఖవరం(వలేటివారిపాలెం), జనవరి 2: మండలంలోని శాఖవరంలో మంగళవారం రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆ గ్రామ టిడిపి నాయకులు, నీటి సంఘం అధ్యక్షుడు ఉన్నం పాండురంగారావు, డీలరు రామకృష్ణతో కలిసి పంపిణీ చేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు

- గ్రామసభలో ఎమ్మెల్యే పోతుల రామారావు

బడేవారిపాలెం(వలేటివారిపాలెం), జనవరి 2: ప్రజాసమస్యలను తెలుసు కొని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు పేర్కొన్నారు. మండలంలోని బడేవారిపాలెం, కాకుటూరు గ్రామాలలో తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు, ఎంపిడిఓ విజయ్‌శేఖర్‌ల అధ్యక్షతన మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా ముఖ్యమంత్రి సందేశంను అధికారులు చదివి వినిపించి, వీడియో ద్వారా ప్రజలకు చూపించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో శాసనసభ్యులు పోతుల రామారావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడంలో వెనుకంజ వేయడం లేదన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ సంక్షేమ- అభివృద్ధి పథకాలు పేదలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని పరిష్కరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా అర్హతలు ఉండి సంక్షేమ ఫలాలు అందని లబ్ధిదారులు జన్మభూమి గ్రామసభలలో అధికారులకు అందజేయాలన్నారు. సంక్షేమ పథకాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి రైతు తమ పొలంలో ఫారంపాండ్ నీటికుంటలు తవ్వించుకోవాలన్నారు. బడేవారి పాలెంనకు చుండి-చెర్లోపాలెం రక్షిత మంచినీరు సక్రమంగా సరఫరా కావడం లేదని దీంతో తాగు నీటికి నానా అవస్థలు పడుతున్నామని ఆ గ్రామస్తులు ఎమ్మెల్యే రామారావు దృష్టికి తీసుకెళ్ళారు. ప్రభుత్వం తాగునీటికి అత్యంత ప్రాధాన్య కల్పిస్తుందని అలాంటి తరుణంలో తాగునీరు సరఫరా చేయకపోవడమేమిటని ఆర్‌డబ్ల్యుఎస్ డిఈని ప్రశ్నిస్తూ చుండి-చెర్లోపాలెం రక్షిత మంచినీరు 2-3 రోజుల కొకసారైనా సరఫరా చేయాలన్నారు. లేనియెడల ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలన్నారు. అనంతరం పంచాయతీలో చెత్త సేకరణకు కొనుగోలు చేసిన ఆటోను ఎమ్మెల్యే రామారావు ప్రారంభించారు. అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్‌లు, చంద్రన్నబీమా ధృవీకరణ పత్రాలు, ఉపకారవేతనాలు ఎమ్మెల్యే రామారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, ఎంపిపి బండారు మాధవి, ఎంపిడిఓ విజయ్‌శేఖర్, తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు ఘట్టమనేని సుబ్బారావు, బండారు సోమరాజు, ఎంపిటిసి రాధ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు



అర్జీలు సేకరిస్తున్న తహసీల్దార్ ఇందిరాదేవి

గుడ్లూరులో...

గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరాల తరబడి పేరుకుపోయిన ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గ్రామ గ్రామాన జన్మభూమి-మా ఊరు సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మోడల్ ఆఫీసర్ ఎం నాగభూషణశర్మ అన్నారు. మండలంలోని గుండ్ల పాలెం, కొత్తపేట గ్రామాలలో ఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ ఇందిరాదేవి అధ్యక్షతన స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో జన్మభూమి సభలను మంగళవారం ప్రారంభించి సభలు నిర్వహించారు. స్పెషలాఫీసర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఈ సభల్లో అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటికి తగు పరిష్కార మార్గాలకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. 42 మంది విద్యార్థులకు సంబంధించి పిడిఎస్‌యు బ్యాంకు ద్వారా 50,400ల రూపాయల చెక్కును ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు అందజేశారు. గ్రామంలో గల రైతులకు సంబంధించి 20 మందికి రుణమాఫీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో గల ఐదుగురు లబ్ధిదారులకు సంబంధించి రేషన్‌కార్డులను అందజేశారు. గ్రామానికి చెందిన చంద్రన్నబీమా లబ్ధిదారుడికి రూ.30వేల చెక్కును అందజేశారు. వెలుగు ఏపి ఎం కృష్ణారావు, ఎంఈఓ సి.కల్లయ్య, హౌసింగ్ ఏఈ సుబ్బా రావు, ఇఓఆర్‌డి ఎం.వెంకటేశ్వర్లు, ఎంపిపి ఇండ్ల శ్రీనివాసులు, ఏపిఓ వాణ్యావతి తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని దప్పళంపాడు పరకం డపాడు అగ్రహారంలో జన్మభూమి- మా ఊరు సభలను ఆయా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహిస్తామని ఎంపీడీవో నివాసులు తెలిపారు.

లింగసముద్రంలో...

పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే జన్మభూమి- మా ఊరు లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి కెవిన్ రమేష్ చెప్పారు. మంగళవారం మండలంలోని ఆర్ఆర్‌పాలెం, మొగిలిచెర్ల గ్రామాలలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారి రమేష్ మాట్లాడుతూ గ్రామాలలోని పేదలకు పింఛన్‌లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రైతుల బ్యాంకు రుణాలు తీర్చేందుకు రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి అభివృద్ధి కోసం ప్రవేశపెట్టారని చెప్పారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కూడా జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు తోడ్పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ టి వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ విజయానంద్, పిహెచ్‌సి వైద్యాధికారి డా. కె సునీల్‌గవాస్కర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఎస్ రవిచంద్రకుమార్, పిఆర్‌ఏఈ తిరుపతిరెడ్డి, రాళ్ళపాడు ఏఈ శ్రీనివాస్, టిడిపి నాయకులు మలిరెడ్డి రాఘవరెడ్డి, కొలికి కొండలరావు, నవులూరి రవీంద్ర, మార్నెని వెంకటేశ్వర్లు, కిలారి రామారావు, కిలారి మల్లిఖార్జున, గ్రామ నాయకులు పల్లాల మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మహిళా టీచర్లందరూ తరలి రావాలి

వలేటివారిపాలెం, జనవరి2: కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం జరగనున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవానికి మండలంలోని మహిళా ఉపాధ్యాయులందరూ తరలి రావాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం లెనినా ఒక ప్రకటనలో తెలియజేశారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభు త్వం ప్రకటించినట్లు తెలియ జేశారు.

రూ.2 లక్షలతో బోర్ల విడిభాగాలు కొనుగోలు

లింగసముద్రం, జనవరి 2: లింగసముద్రం మండలంలోని పలు గ్రామాలలో మరమ్మతులకు గురైన బోర్లను బాగు చేయించేందుకు బోర్ల విడిభాగాలను 2 లక్షల రూపాయలకు కొనుగోలు చేసినట్లు ఎంపీడీవో వై.మహాలక్ష్మి మంగళవారం చెప్పారు. మండల పరిషత్ 14వ ఆర్థిక సంఘం నిధులు 2 లక్షల రూపాయలతో ఈ విడిభాగాలు కొనుగోలు చేశామన్నారు.

పాలఖాతాదారులకు ఉచితంగా క్యాన్లు పంపిణీ

లింగసముద్రం, జనవరి 2: మండలంలోని వెంగళాపురం గ్రామంలో వెంగమాంబ పాలకేంద్రం తరపున గ్రామ సర్పంచ్ కొండా బాలచెన్నయ్య పాల ఖాతాదారులకు ఉచితంగా క్యాన్లు పంపిణీ చేశారు. మంగళవారం పాలకేంద్రం వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నయ్య సుమారు 30 మందికి పాలక్యాన్‌లు అందజేశారు.

కరువు కోరల్లో వలేటివారిపాలెం

- కురవని వర్షాలు ... చుక్కనీరు లేని చెరువులు
- బీళ్లుగా మాగాణి భూములు

వలేటివారిపాలెం, జనవరి 2: వలేటివారిపాలెం మండల ప్రజలను గత మూడేళ్ళ నుండి కరువు వెంటాడుతుంది. దీంతో మెట్ట, మాగాణి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని వాగులు, వంకలు, కుంటలు, చెరువులలో చుక్కనీరు లేదు. పూర్తిగా ఎండిపోయాయి. దీంతో మాగాణి, మెట్ట భూములలో చిల్లచెట్లు పెరిగి బీళ్ళను తలపిస్తున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లలో నీళ్ళు రావడం లేదు. గత రెండు నెలల క్రితం కురిసిన చిరుజల్లులకు పొలాలు దున్ని మినుము, పొగాకు, శనగ పంటలు సాగుచేశారు. వర్షం లేక పైర్లన్నీ ఎదుగుదల నిలచిపోయి గిడసబారిపోతున్నాయి.

బోర్ల కింద అరకొరగా నాటిన వరినాట్లు ఎండిపోతున్నాయి. వర్షాభావం వలన మినుము పంట ఎండిపోయింది. పొగమొక్కలను బ్రతికించుకునేందుకు రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కిలో మీటర్ల దూరం నుండి బోర్ల నుండి పొగతోటలకు నీటితడులను అందిస్తున్నారు. కొంతమంది రైతులు ట్యాంకర్ల ద్వారా పొగతోటలకు నీటిని అందిస్తున్నారు.

వలేటివారిపాలెం మండలంలోని 21 పంచాయతీలలో సుమారు 43 గ్రామాలు ఉన్నాయి. సుమారు 50వేల మంది జనాభా ఉన్నారు. వీరిలో ఎక్కువ భాగం సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు ఉన్నారు. మండలంలోని సుమారు 37 సాగునీటి చెరువులు ఉన్నాయి. ఆ చెరువుల కింద సుమారు వెయ్యి హెక్టార్ల మాగాణి భూములు ఉన్నాయి. ఆ భూ ములన్నీ వర్షాలు లేక చెరువులలో నీళ్ళు లేక బీడుగానే ఉన్నాయి.

చాటేసిన వర్షాలు....

మండలంలో భారీవర్షాలు కురిసిచెరువులు నిండితేనే పంటలు పండే పరిస్థితి అయినప్పటికి వర్షాభావం వలన ఎక్కడా చుక్కనీరు లేదు. నాలుగేళ్ళ నుండి వరుణ దేవుడు రైతులపై కక్షకట్టి ముఖం చాటేస్తూ దోబుచులాడుతున్నాడు. మేఘాలు కమ్ము కోవడం, ముఖం చాటేయడంతోనే సరిపో తుంది.



చుక్కనీరు లేని దాదినీడి చెరువు

మినుము రైతు విలవిల: మండలంలోని సుమారు వెయ్యి ఎకరాలలో మినుము సాగు చేశారు. అయితే విత్తనం చల్లినప్పటి నుండి వర్షాలు లేకపోవడంతో ఎండిపోయి ఎకరాకు ఒక్కటెండు క్వింటాళ్ళు మాత్రమే దిగుబడులు వచ్చాయి. దీనికితోడు మినుమును తెగుళ్ళు చుట్టుముట్టడం పూత దశలో వర్షం లేకపోవడం పంట బెట్టకొచ్చి దెబ్బతింది. దీంతో నష్టాలలో కూరుకుపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పశుగ్రాసం కొరత: వర్షాలు లేకపోవడంతో పశుగ్రాసం కొరత ఏర్పడింది. పాడిపరిశ్రమపై ఆధారపడే రైతులు పశుగ్రాసం లేక నానా అవస్థలు పడుతున్నారు. దూరప్రాంతాల నుండి వేలాది రూపాయలతో గడ్డి కొనుగోలు చేస్తున్నారు. ఈ భారం భరించలేని రైతులు మూగజీవాలను అమ్ముకుంటున్నారు.

తప్పని వలసలు: వర్షాలు లేక ఇటు రైతులు, అటు కూలీలు వలస బాటపట్టనున్నారు. దీనికి తోడు ఉపాధి పనులు కూడా ప్రారంభించకపోవడంతో వ్యవసాయ పనులు లేక పూటగడవడం లేదని వ్యవసాయ కూలీలు చెబుతున్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి: వర్షాభావం వలన పంటలు ఎండిపోయి నష్టాల పాలైన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

1వ వార్డులో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

కందుకూరు, జనవరి2: పట్టణంలోని 1వ వార్డు పరిధిలోని ఎర్రగుంటపాలెంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పోతుల రామారావు మంగళవారం శంకుస్థాపన చేశారు. కోవూరు రోడ్డు నుండి ఎర్రగుంటపాలెంలోని ఆలయం వరకు 34 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పనిని త్వరితగతిన నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి శ్రీనివాసరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, కసుకుర్తి ఆదెన్న, డబ్బుకొట్టు మల్లిఖార్జున, మద్రిపూడి శ్రీను, కాంట్రాక్టర్ పొడపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు, ఇళ్లు, పింఛన్ల కోసం అర్జీలు

- గ్రామాలలో నీటి సమస్యపై ప్రజల ఆందోళన
- జన్మభూమి - మా ఊరు గ్రామస భలలో పరిస్థితి

కందుకూరు, జనవరి 2: జన్మభూమి గ్రామసభలలో ఇళ్లస్థలాలు, ఇల్లు, ఫించన్ల కోసం అర్జీలు అధికంగా అందుతున్నాయి. గ్రామాలలో తాగునీటి సమస్యపై ఎక్కడిక క్కడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కందుకూరు నియోజకవర్గంలో జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామస భలలో పెద్ద సంఖ్యలో ఈ సమస్యలపై అర్జీలు అందాయి. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4 వార్డులలో మంగళవారం జన్మభూమి గ్రామసభలు జరగ్గా మూడు వార్డులలో ఎమ్మెల్యే పోతుల రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో సామాజిక ఫించన్లు, ఇళ్లస్థలాలు, పక్కా గృహాల కోసం అర్జీలు అందజేశారు. జి ప్లస్ 3 పథకంలో పక్కాగృహాలకోసం దరఖా స్తు చేసుకున్న వారిలో కొందరు మంజూరు ఉత్తర్వులు అందక తిరిగి దరఖాస్తులు అందజేయగా వారి వివరాలు పరిశీలించి తగినచర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పోతుల రామారావు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఎమ్మెల్యే పో తుల రామారావు ప్రజలనుద్దేశించి మాట్లా డుతూ ప్రజల సమస్యలను నేరుగా పరిశీ లించి అక్కడికక్కడే పరిష్కరించాలన్న లక్ష్యం తో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్ర భుత్వం నిర్వహిస్తున్నదని వివరించారు. అర్హులందరికీ పక్కాగృహాలు నిర్మించి ఇవ్వ టం జరుగుతుందని, త్వరలో ఫించన్లు అంద జేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రహ దారులు, డ్రైనేజిల అభివృద్ధిపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ప్రస్తుతం జరుగుతున్న పనులతో 90శాతం రహదారు లు సిమెంటు రహదారులుగా అభివృద్ధి చెం దుతాయని, మిగిలిన వాటిని తక్షణమే అంచ నాలు రూపొందించి పూర్తి చేయించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చంద్ర న్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. 2,3 వార్డులలో జరిగిన గ్రామసభలలో సిపిఎం నాయకులు ఎస్కె మున్వర్ సుల్తాన్, ఎస్కె మల్లిక, ఎం మనోజ, టి. వెంకటరావు గతంలో ఇచ్చి ఉన్న పట్టాలకు పొజిషన్ చూయించాలని, ఉప్పు చెరువులో గృహాలు నిర్మించుకుని నివాసం ఉంటున్నవారికి పొజిషన్లు ఇప్పించాలని కోరారు. కమీషనర్ సిహెచ్.శ్రీనివాసన్ మా ట్లాడుతూ వీరందరికీ జి ప్లస్ 3 గృహ నిర్మా ణ పథకంలో న్యాయం చేస్తామని చెప్పగా జి ప్లస్ 3లో డిపాజిట్ కట్టలేని వారికి స్థలాలకు పొజిషన్ చూయించాలని ఎస్ఏ గౌస్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీని వాసన్, మున్సిపల్ మాజీవైస్ ఛైర్మన్ ఉప్పు టూరి శ్రీనివాసరావు, మాజీఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, జన్మభూమి కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు, మద్రిపూడి శ్రీనివాసరావు, డబ్బుకొట్టు మల్లిఖార్జున, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కందుకూరులో చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే పోతుల



పలుకూరులో గ్రామసభలో ఎంపిడిఓ, ఎంపీపీ తదితరులు

పలుకూరులో...

మండలంలోని పలుకూరులో మంగళ వారం జన్మభూమి - మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ఎంపిడిఓ జి. హనుమం తరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిపి గుళ్లా అనూరాధ తదితరులు పాల్గొని కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వృద్ధాప్య పించన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఇతరత్రా సమస్యలపై 328 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ ।నివాసులు, జన్మభూమి కమిటీ సభ్యులు నార్నె రోశయ్య, వెంకటనరసింహ్మం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో నిరసన దృశ్యం

కోరేగాం విజయోత్సవాలపై ఆర్‌ఎస్‌ఎస్ దాడి గర్హనీయం

కందుకూరు, జనవరి 2: పూణే పరిసర ప్రాంతాలలో 200 సంవత్సరాల విజయోత్సవాలు నిర్వహిస్తున్న భీంకోరే గావ్ ర్యాలీపై ఆర్‌ఎస్‌ఎస్, హిందూ మతశక్తులు దాడి నిర్వహించటం శోచనీయమని పలువురు ఖండించారు. ఈ దాడికి నిరసనగా మంగళవారం రాత్రి కందుకూరులోని అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో నిరసర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిటి ఏ నాయకులు కె. మోహనరావు, జెఎసి నాయకులు అంబటి కొండలరావు, మాజీ కౌన్సిలర్ గేరా మనోహర్, గాండ్ల హరిప్రసాద్, దమ్మాల నాగేశ్వరరావు, పి. బాలయ్య, కొండలరావు, మనోజ్, వీరనారాయణ, కేశవులు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

వీధిదీపాలు వెలిగించండి

గుడ్లూరు, జనవరి 2: మండ లంలోని అమ్మవారిపాలెం ఆదిఆంధ్ర పాలెంలో గత 6నెలల నుండి వీధిదీ పాలు వెలగడం లేదని ఆయా కాలనీ వాసులు తెలిపారు. విద్యుత్ వైర్ల విషయంలో సాంకేతిక లోపం కార ణంచేత వీధిదీపాలు వెలగడం లేదని ఈ విషయంపై గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు ఎన్నిసార్లు తెలియపరిచినా ఫలితం లేకపో యిందని గ్రామస్థులు చెబుతున్నారు. సాయంత్రం కాగానే గ్రామంలో అం ధకార వాతావరణం నెలకొని విషస ర్పాలు, కుక్కల బారీన పడు తూ గాయాలపాలవుతున్నా అధికారులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నా రు. అడవిరాజుపాలెం బీసి కాలనీలో, ఎస్సీ కాలనీలో నెలల తరబడి వీధిదీ పాలు వెలగడం లేదని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు. రాత్రి సమ యంలో బిక్కుబిక్కుమంటూ గడుపు తున్నామని పేర్కొన్నారు.

సినిమాలు

కందుకూరు

రాజ్	- ఒక్కక్షణం
యువరాజ్	- ప్రాజెక్ట్ జడ్
ప్రశాంతి	- 2కంట్రీస్
కోటేశ్వర	- ఖాకి
రాఘవ స్క్రీన్-1	- హలో
రాఘవ స్క్రీన్-2	- ఎంసీఏ

అక్రమాలకు అడ్డుకట్ట- ఉపాధి పథకంలో కొత్త జాబ్‌కార్డులు

- బినామీ కూలీలకు తెర

వలేటివారిపాలెం, జనవరి 2: మహాత్మాగాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ వలసలను అరికట్టి క్షేత్రస్థాయిలో సామాజిక ఆస్తులను పెంచే లక్ష్యంతో కేంద్రం ప్రవేశపెట్టిన పథకం దీని అమలులో ఎన్నో రకాల ఉల్లం ఘనలు అక్రమాలు చోటుచేసు కుం టున్నాయో సామాజిక తనిఖీ లలో వెల్లడి అవుతుంది. ప్రభుత్వం ఉపా ధిలో అవినీతిని అరికట్టేందుకు కొత్త జాబ్‌కార్డులను అందుబాటులోకి తె చ్చింది. ఇంతకు ముందు ఉన్న జాబ్ కార్డులో కూలీ సంతకం మాత్రమే ఉండేది. కానీ కొత్త కార్డులో సం తకంతో పాటు ఫొటో కూడా ఉండ డంతో బినామీ కూలీలను గుర్తించి అక్రమాలు అరికట్టవచ్చని అధికా రులు భావిస్తున్నారు.

వలేటివారిపాలెం మండలంలోని 21 పంచాయతీలకు 5600 కొత్త జాబ్‌కార్డులు మంజూరయ్యాయి. తొ మ్మిదేళ్ళ క్రితం ఉపాధిహామీ ప్రవే శపెట్టినప్పటికి ఇప్పటి వరకూ తెలు పురంగు కార్డులనే ఇచ్చారు. ఉపాధి పథకం జాబ్‌కార్డు పొందితే ఇతర పథకాలు వర్తిస్తాయనే ఉద్దేశంతో చాలామంది జాబ్‌కార్డులు పొందారు. వీరిలో చాలామంది పనికి వెళ్ళక పోవడం ఆ కార్డులో పేర్లు మినహా ఇతర వివరాలు లేకపోవడంతో క్షేత్ర స్థాయి పరిశీలకులు, మేస్త్రీలు అక్ర మాలకు పాల్పడినట్లు పలుమార్లు జరిగిన సామాజిక తనిఖీలలో వెల్లడైంది. ఒకరి బదులు మరొకరు పనికి వెళ్ళడం, పనికి వెళ్ళని వారికి మస్తర్లు వేయడం లాంటి అక్రమా లకు పాల్పడేవారు. ప్రస్తుతం పని చేస్తున్న కొత్తజాబ్‌కార్డుల ద్వారా బినామీలను అరికట్టవచ్చు. ఏ కూలీ ఎన్ని రోజులు పనిచేశాడో కార్డులో నమోదు చేయడం వలన ప్రభుత్వం నిర్ణయించిన 100 పనిదినాల లక్ష్యం ఎంత మేరకు పూర్తవుతుందో తెలిసిపోతోంది.

ఇంతకుముందు కార్డులో పని వివరాలు నియమ నిబంధనలు చాలా క్లుప్తంగా ఉండేవి. దీంతో అక్షరాస్యులైన కూలీలు కూడా ఈ పథకం ద్వారా జరిగే పనులు, చెల్లింపు జరిగే విధానం తదితర నిబంధనలు తెలియక సతమతమై క్షేత్రస్థాయి సిబ్బందిని అడిగి తెలుసు కోవాల్సిన వచ్చేది. ఇలాంటి ఇబ్బం దులను గుర్తించిన ప్రభుత్వం కొత్త జాబ్‌కార్డులో సమగ్ర సమా చారం ఉండేలా చర్యలు తీసుకుంది. ఇది 2022 వరకు అంటే ఐదేళ్ళు పాటు చెల్లుబాటులో ఉంటాయి.

పథకం అమలులో ముఖ్యాం శాలు

పంచాయతీలో నమోదు చేసు కొని పనికోరిన ప్రతి కుటుంబానికి ఒక ఏడాదిలో 100 రోజులు పని కల్పించాలి. చేసిన పనికి 15 రోజులలోపు వేతన చెల్లింపులు జరగాలి. స్త్రీ, పురుషులకు సమాన వేతనం, బాలింత పనికి హాజరైతే 90 రోజుల పాటు వేతనానికి అదనంగా రోజుకు రూ.10లు ప్రోత్సాహకం చెల్లింపు, యంత్రాలు, కాంట్రాక్టర్లకు తావులేకుండా వేతనదారులకు పని కల్పించాలి. గ్రామాల అభివృద్ధికి ఉప యోగపడే పనులనే గ్రామసభలలో గుర్తించాలి. పని ప్రదేశంలో పనిచే సేటప్పుడు గాయాలైతే వైద్యఖర్చులు ప్రభుత్వమే భరించాలి. అంతేగాక పని వేతనంలో 50శాతం తగ్గని భత్యం చెల్లించాలి. పని సమయంలో మరణించినా శాశ్వత వైకల్యం ఏర్పడినా రూ.50వేలు చెల్లిస్తారు.

మోసాలకు తావుండదు

కొత్తగా మంజరు చేసిన జాబ్‌కా ర్డులతో కూలీలు ధైర్యంగా ఉండవ చ్చు. వారి పని వివరాలు ఏరోజుకు ఆరోజే నమోదు చేస్తారు. ఏ రోజు ఎంత కూలీ వచ్చిందో కూడా తెలిసి పోతుంది. పనులు జరిగే ప్రదేశా లను జియోట్యాగింగ్ చేస్తున్నారు. క్షేత్రసహాయకులు ట్యాబ్‌ల ద్వారా పనివివరాలు ఎప్పటికప్పుడు నమో దు చేయాల్సి ఉంటుంది. ఇలా జరిగి తే అక్రమాలకు చెక్ పెట్టవచ్చు.

• **విజయ్‌శేఖర్, ఎంపీడీవో**



ఉప్పుటూరికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

'ఉప్పుటూరి' నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కందుకూరు, జనవరి 2: కందుకూరు మున్సిపల్ మాజీవైస్ ఛైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు నివాసంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు మాజీ కౌన్సిలర్లు, యువ నాయకులు ఉప్పుటూరిని కలిసి కేకు కట్‌చేసి నూ తన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సం వత్సరం సందర్భంగా ఉప్పుటూరి అందుబాటులో లేకపోవటంతో మంగళవారం వీరంతా కలిసి కేకు కట్ చేయించి వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు దుశ్శాలువా, పూలమాలతో సత్క రించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చీదెళ్ల పిచ్చయ్య, రేణమా ల అయ్యన్న, మూసా, 21వ వార్డు షేక్ కరీ ముల్లా, జియా ఉద్దీన్, చనమాల శ్రీధర్, రహీం, గౌస్, బాజీ,మాధవరావు, నిషాద్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వలేటివారిపాలెం, జనవరి2: పశుపోషకులు ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయ్‌శేఖర్ తెలి పారు. మండలంలోని కాకుటూరులో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పశువులకు వ్యాధులు సోకిన వెంటనే పశువైద్యాధికారిని సంప్రదించి మందులు తీసుకోవాల న్నా రు. పోకూరు పశువైద్యాధికారి సుధాకర్, మండల జన్మభూమి కమి టీ సభ్యులు బండారు సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ



సింగరాయకొండ రూరల్, జనవరి 2: పట్టణంలోని స్థానిక ప్ర భుత్వ కళాశాలలో మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి సంతోషం, సంక్షేమం, సంతృప్తి అనే అంశాల అవగాహన కల్పించారు. కార్ర్యమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు జ్యోతి, చక్రపాణి, నరసింహం పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజమే లక్ష్యం

- ఎమ్మెల్యే స్వామి
- గుండ్లసముద్రంలో జన్మభూమి-మాఊరు
- పలువురికి రేషన్, జాబ్‌కార్డులు, చంద్రన్న కానుకల పంపిణీ



లబ్ధిదారుడికి రేషన్‌కార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే స్వామి

మర్రిపూడి, జనవరి 2: పేదరికం లేని సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం, టీడీపీ ప్రభుత్వ సంకల్పం అని ఎమ్మెల్యే డాక్టర్ డోలాశ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం గుండ్లసముద్రంలో జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. సభకు సర్పంచ్ కొల్లా.శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దక్షతగల పాలన అందిస్తూ అన్నివర్గాల్లో పేదల అభ్యున్నతి, వారి ఆర్థిక పరిపుష్టి కోసం వినూత్న పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలు, కాపు, బ్రాహ్మణ కులాల సంక్షేమానికి ప్రత్యే కార్పొరేషన్ నిధులను కేటాయిస్తోందన్నారు. చిన్నా,పెద్దా పరిశ్రమల స్థాపనకు అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తు న్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆదర్శ రైతుల పేరిట ప్రజా ధనాన్ని కొల్లగొట్టారని ఆరోపించారు. లాభసాటి వ్యవసాయానికి నిరుద్యోగ యువతను ఎంపీఈవోలుగా నియమించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. గత ఏడాది పంట నష్టపోయిన రైతులకు మర్రిపూడి మండలంలో రూ.7కోట్ల పరిహారం అందజేశామన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రతిపక్ష వైసీపీ విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్వామి పేర్కొన్నారు. నియోజకవర్గంలో 19వేల మందికి తెల్లకార్డులు, చంద్రన్న బాట కింద 150 కిలోమీటర్లమేర అంతర్గత రహదారులు, పల్లెల్లో సీసీ రోడ్లు నిర్మించామని ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం పలువురికి రేషన్ కార్డులు, జాబ్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పం పిణీ చేశారు. కూచిపూడికి చెందిన పడిదపు పద్మకు రూ.2లక్షల చెక్కును అందజేసారు. ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఉమాదేవి, జడ్పీటీసీ సభ్యుడు తుళ్లూరి నరసింహారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంటు హనుమారెడ్డి, కాకర్ల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రేగుల వీరనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు కిలారి మాధవి ఆంజనేయులు, టీడీపీ మండల అధ్యక్షుడు చేరెడ్డి నర్సారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరాజు, ఈవోఆర్‌డి రాజశేఖర్, పంచాయతీరాజ్ డీఈ వెంకటరామయ్య, పశువైద్యాధికారి సురేఖ, ఏపీవో వెంకటరావు, ఏపీఎం హనుమంతరావు, ఏవో మధుబాబు, ఏఈలు విశ్వనాథ్, డి.దాసు, నాయకులు కొండారెడ్డి, జార్జి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజర్‌పై స్వామి ఆగ్రహం

ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామ సభలకు కీలక శాఖల అధికారులు గైరుహాజరు కావడం పట్ల ఎమ్మెల్యే స్వామి తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే గ్రామ సభకు సైతం తాము వెళ్లకుండా ఇక్కడకు హాజరయ్యామని, అలాంటిది అధికారులు రాకపోవడం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసీడీఎస్, విద్యా శాఖ అధికారులు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రత్యేకాధికారి ఉమాదేవిని ఎమ్మెల్యే ఆదేశించారు.

కె.ఉప్పలపాడు (కొండపి): కుటుంబ వికాసం, గ్రామాభివృద్ధే జన్మభూమి- మా ఊరు కార్యక్రమ లక్ష్యమని ఎంపీడీవో ఎ. ప్రభాకరరావు అన్నారు. మంగళవారం కె. ఉప్పలపాడులో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వాకా కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేపూరి రత్తమ్మ, జన్మభూమి గ్రామ కమిటీ సభ్యుడు గుండపనేని రామ్మూర్తి నాయుడు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు నేలపాటి బ్రహ్మయ్య, తహసీల్దార్ కార్యాలయ డీటీ శర్మ, ఇరిగేషన్ ఏఈ ఎం.జె. రవికుమార్, వెలుగు ఏపీఎం రజియా, పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డా. కల్యాణ చక్రవర్తి, కె. ఉప్పలపాడు వెటర్నరీ వైద్యుడు ఐ. బ్రహ్మయ్య, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, పీఆర్ ఏఈ ఇమ్మానియేల్, ఏవో వి. రాము, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో రేవు ధనుంజయవర్మ, ఎంఈవో కె. సురేఖ, ఎస్సీ హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, బీసీ హాస్టల్ వార్డెన్ వెంకారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలాదేవి పాల్గొన్నారు. గ్రామ సభలో విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల ప్రొసీడింగ్స్ అందజేశారు. గ్రామ సభ ప్రాంగణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బాలామృతం అందజేశారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం, పౌష్టికాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు వైద్య శిబిరం నిర్వహించారు. జన్మభూమి గ్రామ సభ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలో 74 మంది అర్జీలు అందజేశారు. అలాగే చినవెంకన్నపాలెంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభకు గ్రామ సర్పంచ్ పోటు ఉషారాణి అధ్యక్షత వహించారు. గ్రామసభలో 107 మందికి రెగ్యులర్ పింఛన్‌లు అందజేశారు. గ్రామస్తులు 30 అర్జీలు అందజేశారు.

పొన్నలూరు: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మండవ వీరకుమారి అన్నారు. మంగళవారం కోటపాడు, జడ్‌మేకపాడు, చెన్నుపాడులో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రన్న కానుకలు, స్కాలర్‌షిప్, బాలామృతం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సరస్వతీ, జన్మభూమి కమిటీ సభ్యులు కృష్ణయ్య, బాలయ్య, లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచ్ ఉన్నం బసవయ్య, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సింగరాయకొండ రూరల్ : ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడానికే జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్‌కె జమీవుల్లా పేర్కొన్నారు. పాకల సర్పంచ్ వాయల తిరుపతమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ కోట శ్రీహరి, వ్యవసాయ శాఖ ఏవో శేషారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ నవకిషోర్, ఇరిగేషన్ ఏఈ విజయలక్ష్మి, విద్యుత్‌శాఖ ఏఈ రాఘవరావు, ఈవోఆర్డీ బ్రహ్మయ్య, ఏపీఎం భాగ్యలక్ష్మి, ప్రదీప్ కుమార్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



నర్సింగోలు సర్పంచ్‌కు మాతృ వియోగం

జరుగుమల్లి, జనవరి 2: నర్సింగోలు గ్రామ సర్పంచ్ పాతూరి కోటేశ్వరరావు తల్లి పాతూరి అలివేలమ్మ (92) మంగళవారం వెకువజామున చెందారు. అలివేలమ్మ మృతదేహానికి పలువురు టీడీపీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోటేశ్వరరావును పరామర్శించి సానుభూతి తెలిపారు.

టీడీపీ నాయకులు దామచర్ల సత్యనారాయణ, జిల్లా డెయిరీ డైరెక్టర్ కంచర్ల ప్రసాద్, ఎంపీపీ పోటు పద్మావతి, జడ్పీటీసీ గాలి పద్మావతి, టీడీపీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, సర్పంచ్‌లు ఏలూరి రాంబాబు, చదలవాడ బ్రహ్మేంద్రం, కె.ప్రభుదాసు, నాయకులు పోటు పెదబాబు, గాలి సందీప్, తాటికొండ రాంభొట్లు నాయుడు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, నరాల సోమయ్య, నలమోతు వెంకటేశ్వర్లు, రావి నాగేశ్వరరావు, బత్తిన వెంకట కిష్టారావు, యెనిమిరెడ్డి పెదవెంకటేశ్వరరెడ్డి, సుబ్బా రావు, కొమ్మాలపాటి కృష్ణ, పలువురు నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



అలివేలమ్మకు నివాళులర్పిస్తున్న దామచర్ల సత్య, టీడీపీ నాయకులు

సంక్షిప్తం



మల్లికార్జున స్వామికి అన్నాభిషేకం

కె.ఉప్పలపాడు (కొడపి) జనవరి 2: మండలంలోని కె. ఉప్పలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామికి శివముక్కోటి సందర్భంగా సోమవారం రాత్రి 12 గంటల నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు ప్రత్యేక పూజలు, అన్నాభిషేకం ఆలయ ఆర్చకుడు సోమరాజుపల్లి రాఘవశర్మ ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించారు. మహా శివుడి జన్మదినం సందర్భంగా ఆరుద్రోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుడి ఉత్సవం నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ గావించారు.



చంద్రన్న కానుకలు అందజేత

సింగరాయకొండ రూరల్, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని చంద్రన్న కానుకలు అందజేస్తున్నారని. టీడీపీ సీనియర్ నాయకులు కూనపరెడ్డి సుబ్బారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని రేషన్ దుకాణంలలో చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆయన రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు పండుగపూట పస్తులు ఉండకూడదనేది ప్రభుత్వ ధ్యేయమన్నారు. అందుకే క్రిస్మస్, సంక్రాంతి కా ను కలు అందజేస్తోందన్నారు.

నేడు మంత్రి రాక

సింగరాయకొండ రూరల్, జనవరి 2: ఊళ్ళపాలెం పంచాయతీ బుధవారం జరుగునున్న జన్మభూమి సభకు ముఖ్య అతిథులుగా మంత్రి శిద్దా రాఘవరావు, ఎమ్మెల్యే స్వామి పాల్గొంటారని మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి ప్రసాదరావు ఒక ప్రక టనలో తెలిపారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

అనంతవరం (టంగుటూరు) జనవరి 2: అనంతవరం పంచాయతీ శివారు తేటుపురానికి చెందిన మున్న బ్రహ్మారెడ్డి ఇటీవల మృతి చెందగా, ఆయన భార్య వెంకటేశ్వరమ్మకు ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ చంద్రన్న బీమా చెక్కు మంగళవారం అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ హనుమంతురావు,ఏపీఎం రాజారావు, టీడీపీ నాయకులు కసుకుర్తి భాస్కరరావు పాల్గొన్నారు.

ముసికి నీరు విడుదలపై కార్యాచరణ

- నిధులు సమీకరించుకుని అధికారులను కలుద్దాం
- శాశ్వత పరిష్కార దిశగా అడుగేద్దామని కమిటీ నిర్ణయం


మాట్లాడుతున్న పమిడి వెంకట్రావు

కొండపి, జనవరి 2: ప్రభుత్వం రైతుల సమస్య పరిష్కారానికి సానుకూలంగా ఉందని, ఈ తరుణంలో అధికారులను కలిసి వెంటనే ముసికి సాగరు నీటి విడుదలకు కార్యాచరణ కార్యక్రమం చేపడదామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు అన్నారు. మంగళవారం కొండపిలోని పొదిలి రోడ్డులో గల చంద్ర కల్యాణ మండపంలో కామినేని సత్యనారాయణ అధ్యక్షతన ముసికి సాగరు నీటి సాధనా సమితి ఆధ్వర్యంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యని ఇది ఏపార్టీదో, మరొకరికి చెందిందో కాదన్నారు. ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి కూడా సమస్యపై సానుకూలంగా స్పందించి, సీఎంతో మాట్లాడారన్న సమాచారం అందుతోందని, ఇది శుభపరిణామమన్నారు. ఇరిగేషన్ అధికారులు కూడా సానుకూలంగా ఉన్నారని, ఈ తరుణంలో రైతులు ఐక్యంగా ముసికి నీటిని తెచ్చుకోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటి వరకు సాధనా సమితి చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. అన్నారు. సమావేశంలో దాదాపు 150 మంది రైతులు ముసి తీర మండలాల వారు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో మంచి నీటి సమస్య, పశువులకు నీటి సమస్య ముసి తీర గ్రామాల్లో తీవ్రమయ్యే అవకాశం ఉందని రైతులు వివరించారు. దాదాపు 40 మంది సభ్యులతో గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేశారు. వెంటనే నిధులు సమకూర్చుకుని కాల్వల మరమ్మతులు, ఎస్కేప్ పనులు చేయించాలని, నిర్ణయించారు. బుధవారం ఇరిగేషన్ అధికారులను కలవాలనినిర్ణయించింది. సమావేశంలో ముప్పరాజు కోటయ్య, కేజీ మస్తాన్, పెరిదేపి మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గంవ్మ్మళ్ల వెంకటేశ్వర్లు, ముప్పరాజు కోటయ్య, గురవయ్య, రైతు నాయకులు వెంకట్రావు, వెంకట సుబ్బయ్య, బాలయ్య, కె. ఉప్పలపాడు జయరాం, పొందూరు వేజెండ్ల వెంకట్రావు, చినవెంకన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పోటు శ్రీనివాసరావు, ముప్పవరం రామ్మూర్తి, నెన్నూరుపాడు అంజిరెడ్డి, ముసి తీర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మగువల చేతి విద్య ముగ్గులు


విజేతలకు బహుమతులందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ వెంకట్రావు

కొండపి, జనవరి 2: మగువల చేతి నైపుణ్యంతో కూడిన విద్యే ముగ్గులని కొండపిలోని కార్పొరేషన్ బ్యాంకు మేనేజర్ గడ్డం వెంకట్రావు అన్నారు. కొండపిలో ని రామాలయం గుడిదగ్గర వీధిలో మంగళవారంనాడు జరిగిన సంతూర్ ముగ్గుల పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముగ్గుల పోటీలలో దాదాపు 50 మంది మహిళలు పొల్గొన్నారు. పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో ఆర్. కుమారి ప్రథమ బహుమతిని, విమల ద్వితీయ బహుమతిని, తృతీయ బహుమతిని సునీత కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో సంతూర్ డిస్ట్రిబ్యూటర్ దేపూరి వెంకట్రావు, సంతూర్ ఏఎస్‌వో సాల్మన్ రాజు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌లో అడ్డంకులు తొలగించండి


పించన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్

ఆలకూరపాడు (టంగుటూరు) జనవరి 2: ఆలకూరపాడు భూముల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులు తొలగించాలని గ్రామస్థులు అధికారులను కోరారు. ఆలకూరపాడు, అనంతవరంలలో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఆలకూరపాడు గ్రామ సభలో మాట్లాడుతూ తమ భూముల రిజిస్ట్రేషన్‌కు రిజిస్టర్ కార్యాలయంలో అంగీకరించడం లేదని, దీని వలన గత 4 ఏళ్లుగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయన్నారు. భూములు కొనుగోలు చేసిన వారు, ఆస్తులు పంచుకున్న కుటుంబ సభ్యులు రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. గతంలో టంగుటూరు రెవెన్యూ పరిధిలో ఉన్న తమ గ్రామాన్ని ఇటీవల భూములు ఆన్‌లైన్ సందర్భంగా ఆలకూరపాడునే ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా మార్చి ఆగ్రామంలోని భూములన్నింటినీ ఇదే గ్రామ రెవెన్యూలో ఆన్‌లైన్ చేశారని వారన్నారు. జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో ఈమార్పు జరగలేదని, ఇప్పటికీ రిజిస్టర్ కార్యాలయంలోని ఆన్‌లైన్‌లో ఆలకూరపాడు భూములన్నీ టంగుటూరు రెవెన్యూ కిందే ఉన్నాయని అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఒక విధంగా, రిజిస్ట్రార్ కార్యాలయంలో మరోలా నమోదై వుండడంతో ఈచిక్కు వచ్చిందని, వెంటనే ఈసమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. దీనికి సంబంధించిన ఫైల్ కలెక్టర్ వద్ద ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాజ్యలక్ష్మి అన్నారు. వచ్చే వేసవికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈసందర్భంగా పశువైద్యశిబిరం, సాధారణ వైద్య శిబిరం, ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసి వీరందరికీ చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, ఎంపీడీవో హనుమంతరావు, ఏపీఎం రాజారావు, ఏపీఓ రాఘవరాజు, అధికారులు, టీడీపీ నాయకులు కామని విజయకుమార్, బెజవాడ వెంకటేశ్వర్లు, ఆలకూరపాడు సభలో సర్పంచ్ ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు వేణు, అనంతలక్ష్మి, నాయకులు మోహనరావు, సుబ్బాన్నాయుడు, అనంతవరం సభలో కసుకుర్తి భాస్కరరావు, ఉప్పలపాటి రవీంద్రరాజు పాల్గొన్నారు.

కనిగిరి



బ్రదర్స్ స్కూల్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

కనిగిరిటౌన్, జనవరి 2 : పట్టణంలోని బ్రదర్స్ స్కూల్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం డిప్యూటీ డీఈవో సుబ్బరత్నమ్మ ఎంఆర్సీకార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

సంక్షిప్తం



సీఎం సందేశాన్ని చదువుతున్న ఎంపీపీ అల్లూరయ్య

పేదలందరికీ సంక్షేమ పథకాలు

సీఎస్‌పురం(పామూరు), జనవరి 2 : రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ ధ్యేయమని ఎంపీపీ టి. పెద్ద అల్లూరయ్య తెలిపారు. మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామంలో జన్మభూమి మా ఊరు 5వ విడత గ్రామసభ మంగళవారం నిర్వహించారు. అనంతరం సీఎం సందేశాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎం. డేవిడ్, టీడీపీ నాయకులు కదిరి ప్రకాష్‌రావు, డాక్టర్ గద్దే ఏడుకొండలు పాల్గొన్నారు.

'జన్మభూమి'లో ఆటల పోటీలు

పామూరు, జనవరి 2 : ప్రతిరోజు గ్రామపంచాయతీలోనూ జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తామని, అందులో భాగంగా ఆటల పోటీలు నిర్వహిస్తామని సర్పంచ్ డీవీ మనోహర్ తెలిపారు. ఆటల పోటీల్లో విజేతలకు 11వ తేదీన పామూరులో ఎమ్మెల్యే కదిరి బాబూరావు చేతులు మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఈడీ టీవీ ఏర్పాటు చేసి సీఎం చంద్రబాబు ప్రసంగించే జన్మభూమి సందేశాన్ని ప్రజలు, సర్పంచ్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ మహాసభలు

పామూరు, జనవరి 2 : సీపీఐ కనిగిరి నియోజకవర్గ మహాసభలు బుధవారం నుండి ప్రారంభం అవుతాయని మండల కార్యదర్శి నీరుకట్టు నాయబ్‌రసూల్ ఒక ప్రకటనలోతెలిపారు. మహాసభలు సందర్భంగా స్థానిక మస్తానయ్య స్థూపం వద్ద నుండి ఆర్అండ్‌బీ బంగ్లా వరకు ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ బహిరంగ సభలకు రాష్ట్ర సీపీఐ కార్యదర్శి ఎం.రామకృష్ణ,జిల్లా కార్యదర్శి కె. అరుణ, సహాయకార్యదర్శి ఎంఎల్ నారాయణలు పాల్గొంటారని, నియోజకవర్గంలోని సీపీఐ నాయకులు, పార్టీ సభ్యులు, సానుభూతి పరులు పాల్గొని మహాసభలను అందరూ విజయవంతం చేయాలని కోరారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస - మిడిల్ క్లాస్ అబ్బాయి
సుదర్శన్ - హలో

స్త్రీ, శిశు సంక్షేమాభివృద్ధికి కృషి

8 ఎమ్మెల్యే కదిరి బాబూరావు



సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కదిరి



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కనిగిరి, జనవరి 2 : స్త్రీశిశు సంక్షేమశాఖ అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కదిరి బాబూరావు చెప్పారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా గర్భిణులకు సీమంతాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వునుగోడు గ్రామంలో మంగళవారం జన్మభూమి మా ఊరు సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అమృత హస్తం పథకం గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, భేరి పుల్లారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమితో సత్వర పరిష్కారం

కనిగిరిటౌన్ : ప్రజా సమస్యలను సత్వరము పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నగర పంచాయతీ చైర్మన్, కమీషనర్ షేక్ చినమస్తాన్, కెవీ పద్మావతి పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పట్టణ సమీపంలోని మాచవరం గ్రామంలో మంగళవారం గ్రామ సభ జరిగింది. రేషన్‌కార్డులకు, పింఛన్లకు 28 అర్జీలు వచ్చినట్టు తెలిపారు. ఎస్సీకాలనీలో తాగునీటికి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని, మాచవరం నగర పంచాయతీ పరిధిలో ఉన్నప్పటికి గ్రామస్థాయి విద్యుత్ సరఫరా వస్తుందని, దానిని పట్టణ స్థాయి మార్చాలని కాలనీవాసులు కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్‌చైర్మన్ చిరంజీవి, కౌన్సిలర్లు వంటిపెంట దీప్తి, రాచమల్ల శ్రీను, పశుశాఖ ఏడీఏ సత్యనారాయణ పాల్గొన్నారు.

అధికారులపై రైతుల ధ్వజం

హనుమంతునిపాడు : జన్మభూమి మా ఊరు సందర్భంగా మంగళవారం హాజీపురం, కిష్టంపల్లి గ్రామపంచాయతీలో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ప్రజలు వివిధ సమస్యలపై అధికారులపై ధ్వజమెత్తారు. పంటనష్టం సర్వే సక్రమంగా జరగటం లేదని, మినుము, అలసంద పంటలు దెబ్బతిన్నా ప్రస్తుతం కోతలు చేయనివారికే నష్టపరిహారం జాబితాలో పేర్లునమోదు చేయటంపై అధికారులను నిలదీశారు. హాజీపురంలో విద్యుత్ లైన్‌మేన్ సక్రమంగా పనిచేయటం లేదని గ్రామస్తులు నిలదీశారు. కిష్టంపల్లిలో పాఠశాల మూసివేతపై ఎంఈవోను నిలదీశారు. గ్రామ సభలో ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, తహసీల్దార్ సావిత్రీదేవి, ఎంపీ డీవో మల్లికార్జునరావు, జన్మభూమి కమిటీ సభ్యులు దేవిరెడ్డి రఘునాధకాశిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు గాయం సుధాకరరెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



జన్మభూమి గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న లిడ్‌క్యాప్ చైర్మన్ ఎరిక్షన్‌బాబు

'జన్మభూమి'ని జయప్రదం చేయండి

● లిడ్‌క్యాప్ చైర్మన్ ఎరిక్షన్‌బాబు

కనిగిరి, జనవరి 2 : జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లిడ్‌క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జన్మభూమి సమావేశంలో ఎరిక్షన్‌బాబు పాల్గొని జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. జన్మభూమి కమిటీలు ఉత్సాహంగా పనిచేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు.

పాదయాత్ర కొనసాగించండి

జగన్‌కు బుర్రా మధుసూదన్‌యాదవ్ విజ్ఞప్తి



జగన్‌తో కలిసి పాదయాత్ర చేస్తున్న వైసీపీ ఇంచార్జి మధుసూదన్‌యాదవ్

కనిగిరిటౌన్, జనవరి 2 : కనిగిరి నియోజకవర్గంలో పాదయాత్రకు కొనసాగించేలా చూడాలని వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌ను వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ కోరారు. చిత్తూరు జిల్లా పీలేరులో జరుగుతున్న జగన్ పాదయాత్రలో మంగళవారం బుర్రా పాల్గొని కనిగిరిలో కూడా పాదయాత్ర కొనసాగించాలని కోరినట్టునట్టు ఆయన తెలిపారు. జగన్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ పాదయాత్రలో జగన్‌తోపాటు వైయం ప్రసాద్‌రెడ్డి, సంగు సుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, ఏపీ వైసీపీ యూత్ సెక్రటరీ వేల్పుల వెంకటేశ్వర్లు ఉన్నారు.

స్లాస్ పరీక్ష వాయిదా

8 పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల జారీ

ఒంగోలు విద్య, జనవరి 2: స్టేట్ లెవెల్ అచీవ్‌మెంట్ సర్వే-2017 పరీక్షను వాయిదా వేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్లాస్ -2017 పరీక్ష ఈనెల 5 నుంచి 8 వరకు పాఠ శాలల్లో నిర్వహించాల్సి ఉంది. అయితే మంగ ళవారం నుంచి ఈనెల 11వ తేది వరకు జన్మ భూమి-మన ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నిర్దేశించిన అంశాలను అన్ని పాఠ శాలల్లో నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లా విద్యాధికారులు స్లాస్ -2017 పరీ క్షను వాయిదా వేయమని కోరారు. డీఈవోల విజ్ఞప్తి మేరకు పరీక్షను వాయిదా వేస్తున్నట్ల కమిషనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సర్వే పరీక్షను తరువాత ఎప్పుడు నిర్వహిం చేది షెడ్యూలు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

నేడు సావిత్రీ బాయి పూలే జయంతి

కనిగిరి, జనవరి 2 : సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు యూటీఎఫ్ మండల అధ్యక్షురాలు ఎల్. ఆదిలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మూఢాచారాలకు, అనైతిక పోకడలకు, భూస్వామ్యమత వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె పోరాడారని చెప్పారు. పూలే జయంతిని అందరూ విజయవంతం చేయాలని కోరారు.

విన్నపాలు వినవలె..

పీసీపల్లి, జనవరి 2 : గుదేవారిపాలెం, చౌటగోగులపల్లిలో మంగళవారం జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. అక్కడివారు పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఎంపీడీవో డీ. సురేష్‌బాబు ఆధ్వర్యంలో గుదేవారిపాలెంలోనూ, తహసీల్దార్ బృందం చౌటగోగులపల్లిలో వాటిని నిర్వహించారు.



‘జన్మభూమి’తో గ్రామాభివృద్ధి

• పునుగోడు గ్రామసభలో ఎమ్మెల్యే కదిరి బాబూరావు



జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కదిరి

కనిగిరి, జనవరి 2 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జన్మభూమి కార్యక్రమం దోహద పడుతుందని ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. తన నియోజకవర్గంలో రూ.1459 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని చెప్పారు.పునుగోడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. అక్షరాస్యత, ఆరోగ్యసేవ, వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి,సేవారంగం, నిరంతరం విద్యుత్ సరఫరా, రహదారులు మౌళిక వసతులు, పౌరసేవలు తదితర అంశాలపై జన్మభూమిలో అధికారులు సమీక్షించాల్సి ఉందన్నారు. గ్రామసభకు వచ్చిన ప్రతి అర్జీ సీఎం డ్యాష్ బోర్డుకు, తనకు చేరుతుందన్నారు. జన్మభూమి దృష్టికి వచ్చిన సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని చెప్పారు. నియోజకవర్గానికి 2600 కొత్తపింఛన్లు మంజూరైనందున అర్హులకు అందజేస్తామన్నారు. 2వేల పక్కాగృహాలు మంజూరుకు రంగం సిద్ధం చేశామన్నారు. గ్రామంలో సీసీరోడ్లు, మరుగు కాల్వలు మంజూరు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. పునుగోడులో తన హయాంలో సుమారుగా రూ.2కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఆయన వివరించారు. గ్రామసభలో పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్నసరుకులు, రైతులకు ఈ-పాసుపుస్తకాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, మండల టీడీపీ అధ్యక్షుడు బేరి పుల్లారెడ్డి, కౌన్సిలర్ రాచమల్ల శ్రీను, డీటీ ఆర్. నాసరుద్దీన్, ఎంపీడీవో పీ. కోదండ రామయ్య, ఏవో ఆర్యారి దీప, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ ఎన్.నాగరాజ్యలక్ష్మి, కొండా కృష్ణారెడ్డి, మాలపాటి ఓబులురెడ్డి, ఎం. చిన ఓబులురెడ్డి, పశువైద్యాధికారి వెంకటరెడ్డి, తమ్మనేని వెంకట రెడ్డి, వీఆర్వో సుబ్బారెడ్డి, కార్యదర్శి అంకమరాజు పాల్గొన్నారు.

అధికారులకు చుక్కెదురు!

గ్రామసభలో నిలదీసిన ఎందువ నాగులవరం గ్రామస్థులు



అధికారులను నిలదీస్తున్న ఎందువ నాగులవరం గ్రామస్థులు

వెలిగండ్ల, జనవరి 2 : పందువ నాగులవరంలో అధికారులకు చుక్కెదురైంది. 2005లో ఇచ్చిన పట్టాలకు హద్దులు చూపించరేమని రైతులు ప్రశ్నించారు. పందువ నాగులవరంలో మంగళవారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. 79 మందికి 144 ఎకరాలు భూమిని పంపిణీ చేసినప్పటికీ, 35 మందికి భూములు చూపించలేదేమని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నాలుగుసార్లు జరిగిన జన్మభూమిలో అర్జీలు ఇచ్చినా అధికారులు స్పందించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. తహసీల్దార్ చంద్రావతికి అధికారులు ఫోన్ చేసి అడుగగా సీఎం బహిరంగ సభలో ఉన్నానని బదులిచ్చారు. జాళ్ళపాలెంలో బుధవారం జరిగే జన్మభూమి కార్యక్రమానికి గ్రామస్తులు వస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో యజ్ఞేశ్వరరావు, ఈవోఆర్‌డీ రామ్మోహన్‌రెడ్డి, ఆర్ఐ ప్రభాకర్, ఏవో షేక్ జైనులాబ్దీన్, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, గుంటక జయరామిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, పార్వతి, సుబ్రహ్మణ్యం, సాయి, గోనా ప్రతాప్ పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్

నిమ్జ్‌కు త్వరలో శంకుస్థాపన

ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్

పామూరు, జనవరి 2 : జన్మభూమి గ్రామసభలకు అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సూచించారు. అయ్యన్నకోట, అయ్యవారిపల్లిలో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. అధికారుల దగ్గర సరైన సమాచారం లేకపోతే ప్రజలు అసంతృప్తి చెందుతారని చెప్పారు. నిమ్జ్ ఏర్పాటుకు త్వరలో శంకుస్థాపన జరుగుతుందని చెప్పారు. అనంతరం పలువురికి చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. తమకు నివాస పట్టాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, సాగర్‌నీరు సరఫరా చేయాలని పలువురు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యుడు దేవరపు మాల్యాద్రి, ఎంపీటీసీ సభ్యురాలు సవరం సులోచన, తుమ్మా అంజనేయరెడ్డి, ఏపీడీ భాస్కరరావు, ఎంపీడీవో ఎం. నాగభూషణరావు, డిటి ఆర్. వాసుదేవరావు, ఆర్ఐ పీ. మాదవరావు, డాక్టర్లు పీ. రాజశేఖర్, సునీత, బత్తుల బాలకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి అరుణ

వెలిగొండ పరిధిలో పీసీపల్లి

సీపీఐ జిల్లా కార్యదర్శి అరుణ డిమాండ్

పీసీపల్లి, జనవరి 2 : వెలిగొండ ఆయకట్టు పరిధిలో పీసీపల్లిని చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె. అరుణ కోరారు. స్థానిక సామాజిక భవనంలో పార్టీ మండల మూడో మహాసభ మంగళవారం జరిగింది. కమ్యూనిస్టుల త్యాగాలకు పీసీపల్లి మండలం నిలయమన్నారు. పూల సుబ్బయ్య పేరుతో నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో పీసీపల్లి మండలాన్ని చేర్చకపోవడం అన్యాయమన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా 2018 నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లోనైనా వెలిగొండ ప్రాజెక్టుకు తగినన్ని నిధులు కేటాయించాలని ఆమె కోరారు. సమావేశంలో జిల్లా సీపీఐ సహాయకార్యదర్శి ఎంఎల్ నారాయణ, నియోజక కార్యదర్శి వై. రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, పల్లా కొండలరావు, సీహెచ్ బ్రహ్మయ్య, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



చంద్రన్న సరుకులు అందిస్తున్న సర్పంచ్ గురుబ్రహ్మం, కౌలూరి

పేదలందరికీ ప్రభుత్వ పథకాలు

పామూరు, జనవరి 2 : పేదలందరికీ ప్రభుత్వం సంక్షేమపథకాలను అందజేస్తోందని సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, నుచ్చుపొద ది ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షుడు కౌలూరి ఖాజారహంతుల్లా తెలిపారు. నుచ్చుపొదలో మంగళవారం చంద్రన్న కానుకలను వారు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో ధైడే వెంకటేశ్వర్లు, కొలనీడి మాలకొండయ్య, అరెకొండ హరి ప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఓబయ్య గుండెపోటుతో మృతి



ఓబయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కదిరి, ఉగ్ర

పామూరు, జనవరి 2 : బుక్కాపురం మాజీ సర్పంచ్ పిన్నేబోయిన ఓబయ్య(55) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఓబయ్య తల్లిదండ్రులు బుక్కాపురంగ్రామానికి సర్పంచ్‌లుగా వ్యవహరించారు. ఎమ్మెల్యే కదిరి బాబూరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తదితరులు మంగళవారం ఓబయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఓబయ్య కుటుంబాన్ని అదుకుంటామని ఎమ్మెల్యే కదిరి హామీ ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కో ఆప్షన్ ఖాజారహంతుల్లా, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మల్లెబోయిన గురుబ్రహ్మం ఎం. హుస్సేన్‌రావు, పాతురాజు వెంకట్రావు, ధైడే తిరుపతయ్య, శేషం మోషే, ఉగ్రసేన నాయకులు జంషీర్, షరీఫ్, ఎం. వెంకట్రావు,జాజం నాగేశ్వరరావు,వీరరెడ్డి మహేంద్ర, రాము, సత్యం తదితరులు ఉన్నారు.



శబరి యాత్రకు స్వాములు

పర్చూరు, జనవరి, 2 : అయ్యప్ప మాలధారులు మంగళవారం శబరిమలకు బయలు దేరారు. స్థానిక అద్దంకి నాంచారమ్మ అమ్మవారి దేవస్థానంలో గురుస్వాముల చేత ఇరుముడు కట్టించుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ పూజాకార్యక్రమాల్లో పాల్గొని, అనంతరం శబరి యాత్రకు పయనమయ్యారు.

పథకాలు, వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఎమ్మెల్యే సాంబశివరావు

యద్దనపూడి, జనవరి 2 : ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయడం, మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం మండలంలోని అనంతవరంలో జరిగిన 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. మూడున్నర సంవత్సరాల కాలంలో ఐదుసార్లు జన్మభూమి కార్యక్రమం నిర్వహించి, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, పరిష్కరించామన్నారు. రాష్ట్రంలో 48 లక్షల వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు. అనంతవరంలో 329 మందికి ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్లు అందజేశామన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 50 మందికి ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో ఇంటికి రూ. 1.50 లక్షలు కల్పించామన్నారు. మండలంలోని అన్నీ గ్రామాల అంతర్గత రహదారులను ఏడాదిలోగా సిమెంటు రోడ్లుగా మారుస్తామన్నారు. హైస్కూళ్లలో అదనపు గదుల నిర్మాణం, బెంచీల ఏర్పాటు త్వరలో చేపడతామన్నారు. ఈ సందర్భంగా తాగునీటి చెరువు వద్ద నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని, సిమెంటు రోడ్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏవో సుమతి, ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంపీపీ దేవమ్మ, రంగయ్యచౌదరి, ఏసయ్య, మురళి, నాగేశ్వరరావు, రామారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. సూరారపల్లి, గన్నవరం, పూనూరులలో జరిగిన కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి సౌజన్య, సర్పంచ్ నల్లపనేని వీరమ్మ, సతీష్, బోయపాటి సాంబశివరావు పాల్గొన్నారు.



చంద్రన్న సరుకులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాంబశివరావు

సంక్షిప్తం

5న టాలెంట్ టెస్టు

పర్చూరు : పదో తరగతి విద్యార్థులకు స్థానిక భవనం అంజిరెడ్డి, తుళా బందుల అర్జునయ్య జూనియర్ కళాశాలలో ఈ నెల 5న, మధ్యాహ్నం 2.30 గంటలకు నియోజవర్గ స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెట్ పాఠశాలలోని తెలుగు, ఇంగ్లీష మీడియం విద్యార్థులు టెస్టులో పాల్గొనవచ్చన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి నగదుతో పాటు షీల్డ్‌ను బహూకరిస్తామన్నారు.

ఉచితంగా కృత్రిమ అవయవాలు

పర్చూరు : రోటరీ క్లబ్ బెంగుళూరు వారు దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయాలు అమర్చే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 3 నుంచి 9 వరకు పర్చూరులో శిబిరం నిర్వహించనున్నట్లు రోటరీ అధ్యక్షుడు పోలిశెట్టి చంద్రశేఖరరావు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. వివరాలకు 9441270715 నెంబరులో సంప్రదించాలన్నారు.

సుమలతకు సావిత్రిబాయిపూలే అవార్డు



ఇంకొల్లు , జనవరి 2 : ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ వారు ప్రకటించిన సావిత్రిబాయి పూలే అవార్డుల జాబితాలో మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన మేడికొండ సుమలతకు స్థానం లభించింది. ఈమె గంగవరం శ్రీ వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పని చేస్తున్నారు. సుమలత చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి, అవార్డుకు ఎంపిక చేశారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి చేతుల మీదగా ఆ వార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

అవయవదానం

ఇంకొల్లు, జనవరి 2 : మండలంలోని కోలలపూడి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మోరపాకుల వెంకటస్వామి మృతి చెందగా ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబసభ్యులు అంగీకరించారు.వారి సమాచారం మేరకు ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీ వారి సహకారంతో గుంటూరు శంకర నేత్రాలయ వైద్యులు జ్యోతి, మాధురిలు కోలలపూడి వచ్చి వెంకటస్వామి కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వెంకటరత్నం, సతీష్ కుమార్, రూస్తిలక్ష్మి, సుజాత, ప్రతిభాదేవిలను క్లబ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, షేక్ మస్తాన్‌బాబు, వత్సవాయి రాఘవరాజు, ఐవీఎం ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలే లక్ష్యం

జన్మభూమిలో అధికారులు, ప్రజాప్రతినిధులు

చెరుకూరు (పర్చూరు) జనవరి 2 : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేసి, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ దాసరి సభ్యురాలు ఉషారాణి పేర్కొన్నారు. మండలంలోని చెరుకూరు, కొత్తపాలెం, పెద్దివారిపాలెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎంపీడీవో ప్రమీలాదేవి అధ్యక్షతన నిర్వహించిన సభల్లో ఉషారాణి మాట్లాడారు. ప్రజా సమస్యలను ప్రణాళికా బద్ధంగా పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతి షాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచు కోని గ్రామాల్లో కోట్లు వెచ్చించి తాగునీటి కల్పన, అంతర్గత రహదారుల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్.జమాలుద్దీన్, సర్పంచ్ వసంత, డీటీ జె.ప్రభాకరరావు, ఏపీఎం కె.రామకృష్ణ, హార్టికల్చర్ అధికారిణి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు ఉషారాణి



మంజూరు పత్రాన్ని అందజేస్తున్న అధికారులు

పెద్దివారిపాలెం (పర్చూరు) : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే గ్రామ సభల్లో సమస్యలను అధికారులు దృష్టికి తీసుకు వస్తే, తక్షణ పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పెద్దివారిపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన జనభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అందజేస్తున్న ఆర్థిక సహకారంతో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దరిచేరవన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లా శివపార్వతి, ఉపసర్పంచ్ కొల్లా వెంకట్రావ్, ఈవో ఆర్డీ శ్రీలక్ష్మి, కార్యదర్శి జోత్స్న, పీఆర్ ఏఈ శివన్నారాయణ, విద్యుత్ శాఖ ఏఈ మననారాయణ, ఏపీవో రేణుక, జన్మభూమి కమిటీ సభ్యులు రావి నాగేశ్వరరావు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

మార్టూరు (యద్దనపూడి), జనవరి 2 : గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి కార్యక్రమ లక్ష్యమని ఎంపీడీవో శ్రీరామచంద్రమూర్తి అన్నారు. మంగళవారం డేగరమూడిలో సర్పంచ్ పోలేరమ్మ, రాజుపాలెంలో సర్పంచ్ కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదనరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చినగంజాం, జనవరి 2 : ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి గణేష్ అన్నారు. మండలంలోని చింతగుంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ షేక్ మస్తాన్‌బి అధ్యక్షతన మంగళవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా పింఛన్లు, చంద్రన్న కానుకలు, ఉపకారవేతనాలు, బాలామృతం ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, తహసీల్దార్ డి.నిర్మల, ఏవో మేరమ్మ, సీహెచ్‌ఆంజనేయులు విద్యుత్‌శాఖ ఏఈ ఎన్.వెంకటేశ్వర్లుని వెలుగు ఏపీఎం కామేశ్వరి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సులోచనారాణి, గృహనిర్మాణ, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు దుర్గారమేష్, రామచంద్రుడు అబ్దుల్లాబేగ్, దేవాదాయశాఖ మేనేజర్ పోతిన శ్రీనివాసరావు, మండల జన్మభూమి కమిటీసభ్యులు పొద వీరయ్య, సత్యనారాయణ, సంతరావూరు పశువైద్యాధికారి కిరణ్, సుబ్బారావు, ఎంఈవో వెంకటేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు జీవన్‌బాబులు పాల్గొన్నారు.

నేడు పల్లెపాలెంలో..

పల్లెపాలెం గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప తెలిపారు. 3న కడవకుదురులో జరగాల్సిన గ్రామసభను 7వ తేదీకి మార్పినట్లు చెప్పారు.

భీమవరం (ఇంకొల్లు), జనవరి 2 : మండలంలోని భీమవరం గ్రామంలో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభకు 30 అర్జీలు అందినట్లు ఇంచార్జి ఎంపీడీవో కె.స్వరూపరాణి తెలిపారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా 59 మంది విద్యార్థులకు రూ.70,800 ఉపకార వేతనాలు అందజేశారు. పెన్షన్లు,చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. దుద్దుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో కేజే జయరాజ్, ఏవో వి.కిరణ్‌కుమార్, ఏపీఎం శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నీలం కుమార్, ఎంపీటీసీ సభ్యుడు నక్కా మార్కు, ఏపీవో మహలక్ష్మీ, డాక్టర్ చరణ్‌రాయ్, హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, గృహనిర్మాణ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్‌ఎస్పీ, విద్యుత్ శాఖ ఏఈలు కె.శివరామకృష్ణ, బి.వంశీకృష్ణ, సుబ్బారావు, శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్లు సుబ్బారావు, శివకుమార్, ఆర్‌ఐ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇంచార్జి ఎంపీడీవో స్వరూపరాణి

నేడు మార్టూరుకు ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు (యద్దనపూడి), జనవరి 2 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మార్టూరులో జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరవుతారని ఉపసర్పంచ్ మారుతి తెలిపారు.

గిరిజనులకు స్థలాలు కేటాయించాలి

చినగంజాం, జనవరి 2 : మండలంలోని గిరిజనులకు కేటాయించిన స్థలాన్ని వారికి ఇవ్వాలని ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చినగంజాంలోని మహాలక్ష్మి కాలనీ, పోలేరమ్మ, కడవకుదురు ఎస్టీ కాలనీలలో గిరిజన, దళిత, మధ్యతరగతి ప్రజలు 1992 నుంచి పోరంబోకు భూమిలో చిన్న గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, వారిని రెవెన్యూ అధికారులు ఖాళీ చేయించి ఇంతవరకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని వివరించారు. గిరిజనులకు న్యాయం చేయకుంటే పోరాటం చేయడానికి వెనుకాడబోమని సీపీఎం పర్చూరు కార్యదర్శి ప్రతాప్‌కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు వెంకటరావు, చిరంజీవి, అంకమ్మరావు, దేవదానం, శ్రీనివాస్, తిరుమల్లేశ్వరరావు, మహేష్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఇంకొల్లు రోటరీకి గుర్తింపు

ఇంకొల్లు , జనవరి 2 : రోటరీ ఫౌండేషన్‌కు 2016-17లో సభ్యులందరూ నూరుశాతం విరాళాన్ని అందజేసినందుకు రోటరీ జిల్లా 3150లో ఇంకొల్లు రోటరీ క్లబ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని క్లబ్ కార్యదర్శి వత్సవాయి రాఘవరాజు ప్రకటించారు. మంగళవారం రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీగంగ ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. క్లబ్ సీనియర్ సభ్యుడు చుండి సాంబశివరావుకు పాల్ హరిస్ సభ్యత్వాన్ని కల్పించి, అభినందించారు.

సంతనూతలపాడు



రాష్ట్రస్థాయి ప్రదర్శనలో బసవన్నపాలెం ఆవుకు ప్రథమ స్థానం

మద్దిపాడు రూరల్, జనవరి 2 : గుంటూరు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆవుల ప్రదర్శనలో మండలంలోని బసవన్నపాలెం గ్రామానికి చెందిన అబ్బూరి శేషగిరిరావుకు చెందిన గోవు ప్రథమ స్థానం సాధించింది. మొత్తం 50 ఆవులు ఇందులో పాల్గొన్నాయి. ప్రదర్శన అనంతరం స్పీకర్ కోడెల శివప్రసాదరావు, హోంమంత్రి చినరాజప్ప చేతుల మీదుగా శేషగిరిరావు బహుమతిని అందుకున్నారు.

సంక్షిప్తం



సీపీఎం నాయకుల శ్రమదానం

చీమకుర్తి, జనవరి 2 : సీపీఎం నాయకులు మంగళవారం శ్రమదానం చేశారు. బస్టాండ్ ఆవరణలో పిచ్చి మొక్కలు, చిల్లచెట్లు తొలగించారు. కార్యక్రమంలో నాయకులు కాలం సుబ్బారావు, పూనసాటి వెంకట్రావు, పల్లాపల్లి ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, ఓబుల్‌రెడ్డి, రామారావు పాల్గొన్నారు.



గ్రానైట్ కార్మికుల సంఘం క్యాలెండర్ విడుదల

చీమకుర్తి, జనవరి 2 : చీమకుర్తి ఏరియా గెలాక్సీ గ్రానైట్ వర్కర్స్ యూనియన్ నూతన క్యాలెండర్‌ను మంగళవారం పంగులూరి కిష్టయ్యభవన్‌లో విడుదల చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు కాలం సుబ్బారావు, పూనసాటి వెంకట్రావు, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వీరాంజనేయులు, బొడ్డు ఓబులేసు, రామారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న సరుకుల పంపిణీ

నాగులుప్పలపాడు, జనవరి 2 : మండలంలోని వీర్నాపుప్పలపాడులో చంద్రన్న సంక్రాంతి సరుకులను మంగళవారం ఎంపీటీసీ సభ్యుడు పొద శ్రీధర్‌బాబు, సర్పంచ్ చప్పిడి సుశీల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, కార్డుదారులు పాల్గొన్నారు.

గాడిపర్తివారిపాలెం మాజీ సర్పంచ్ మృతి



చీమకుర్తి, జనవరి 2 : మండల పరిధిలోని గాడిపర్తివారిపాలెం మాజీ సర్పంచ్ పంబా వెంకటేశ్వర్లు (76) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేమా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు కె. బాస్కర్, వైసీపీ నాయకులు కిష్టిపాటి శేఖర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ సుబ్బారామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి తదితరులు వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్
- జన్మభూమి-మాఊరు ప్రారంభం
- కనపర్తిలో సభను అడ్డుకున్న రైతులు

నాగులుప్పలపాడు, జనవరి 2 : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.ఎన్. విజయ్‌కుమార్ అన్నారు. అందుకోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఆయన అమ్మనబ్రోలులో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామ సభలో మాట్లాడారు. గ్రామాల్లో అర్హులను గుర్తించి పార్టీలకతీతంగా రేషన్ కార్డులు, పింఛన్‌లు ఇతర సంక్షేమ పథకాలు అందించనున్నట్లు చెప్పారు. అనంతరం అధికారులు శాఖల వారీ ప్రగతిని చదివి వినిపించారు. రేషన్ కార్డులు, చంద్రన్న బీమా కార్డులు, ఎన్‌ఎఫ్‌జీఎస్ తదితర సంక్షేమ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సర్పంచ్ అజ్జం సరోజిని, ఎంపీడీవో కె. కవితా చౌదరి, ఎంఈవో జి. శేషయ్య, ఏఎస్‌వో శేషయ్య, ఏతలు సతీష్ చంద్ర, చలమయ్య, పశువైద్యురాలు ధనలక్ష్మి, ఏపీఎం ఆంజిబాబు, ఏపీవో బులెన్‌రావు, ఇతర శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కనపర్తిలో కొద్దిసేపు ఆగిన సభ

కనపర్తిలో నిర్వహించిన సభలో రెవెన్యూ సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీశారు. అర్ధగంటసేపు గ్రామ సభను నిలిపి వేశారు. భూములు ఆన్‌లైన్ చేయకుండా, పాసు పుస్తకాలు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని కుక్కల వెంకారెడ్డి, లక్ష్మయ్య, నాగభూషణం, ఏడుకొండలు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఈవోఆర్డీ సుబ్బారావు కలుగజేసుకుని సమస్యలను నోడల్ అధికారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. ఆ తర్వాత సభ సజావుగా సాగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, తహసీల్దార్ జి. సుజాత, అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



అమ్మనబ్రోలులో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్



చీమకుర్తిలో జరిగిన సభలో మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ రాఘవరావు

చీమకుర్తిలో..

చీమకుర్తి, జనవరి 2 : చీమకుర్తిలోని 1, 2 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో నగర పంచాయతీ చైర్మన్ కొత్తపు రాఘవరావు పాల్గొని మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమ ఉద్దేశాన్ని, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, చంద్రన్న బీమా పత్రాలను అందజేశారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, ప్రత్యేకాధికారి రామమోహన్‌రావు, కమిషనర్ బి. శ్రీనివాసులు, కౌన్సిలర్లు ఏడుకొండలు, గొల్లపూడి కోటేశ్వరరావు, ఖాజారావు, జన్మభూమి కమిటీ సభ్యులు గొల్లపూడి సుబ్బారావు, ఉప్పుతోలు నారాయణ, షేక్ మోమిన్, మర్రి లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఇలపావులూరు, పిడతలపూడి, రామచంద్రాపురంలో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీపీ మేదరమెట్ల ఈశ్వరమ్మ, మండల ప్రత్యేకాధికారి గుర్రాల రాజభూషణం ఐజాక్, ఇన్‌చార్జి ఎంపీడీవో కుసుమకుమారి, తహసీల్దార్ అశోక్‌వర్ధన్, మేదరమెట్ల శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వెల్లంపల్లి, కొలచనకోటల్లో..

మద్దిపాడు, జనవరి 2 : మండలంలోని వెల్లంపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీటీసీ సభ్యురాలు మండవ జయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. జన్మభూమి ఉద్దేశాన్ని, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. కొలచనకోటలో నిర్వహించిన సభలో ఎంపీడీవో కృష్ణ పాల్గొని ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. సర్పంచ్‌లు రాజు, శివపార్వతి, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలి

నాగులుప్పలపాడు / మద్దిపాడు, జనవరి 2 : ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొమ్మూరి గరటయ్య డిమాండ్ చేశారు. బి. నిడమానూరు గ్రామంలో సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ గ్రామానా ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొలకలూరి విజయకుమార్, మల్లెల ప్రసాద్, స్వరూప్, అన్నపూర్ణమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకుడు అన్నంగి వెంకట్రావు పాల్గొన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దుద్దుకూరి అనిల్, కావూరి విజయరాజు, పాటి బండ్ల నాగబాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నిడమానూరులో దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

క్రీస్తు బోధనలను అనుసరణీయం

మద్దిపాడు, జనవరి 2 : క్రీస్తు బోధనలు అనుసరణీయమని పాస్టర్ కొమ్ము రత్నకుమార్ అన్నారు. మంగళవారం కోవెనెంట్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని సందేశాన్నిచ్చారు. ప్రతిఒక్కరు ఎదుటి వారికి సహాయ పడాలన్నారు. అందరితో ప్రేమానురాగాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డొక్కా పాల్, గంగవరపు కోటేశ్వరరావు, రావిపాటి నేహేమియా, డి. ఎలీషా, డి. యల్లమందరాజు, డి. శ్యాంసన్, డి. మోనా పాల్గొన్నారు.

గుండ్లకమ్మలో ఇసుక తోడేళ్లు

- ఇష్టారాజ్యంగా అక్రమ తవ్వకాలు
- రాజకీయ నేతల అండదండలు
- పట్టించుకోని అధికారులు

మద్దిపాడు, జనవరి 2 : ఇసుక అక్రమ రవాణాకు గుండ్లకమ్మ కేంద్రంగా మారింది. దీన్ని అడ్డాగా చేసుకుని ఇసుకాసురులు చెలరేగిపోతున్నారు. ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేసి జేబులు నింపుకుంటున్నారు. వీరికి రాజకీయ అండ ఉండటంతో అధికారులు మిన్నకుంటున్నారు. కొందరు పనిలో పనిగా తామూ కొంత సంపాదించుకుంటున్నారు. దీంతో మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు 'తిలాపాపం తలాపిడికెడు' అన్న చందంగా సాగిపోతున్నాయి. మద్దిపాడు మండలంలోని పలు గ్రామాలను కలుపుతూ గుండ్లకమ్మ వెళ్తుంది. దీంతో ఆయా గ్రామాలకు చెందిన పలువురు అక్రమ రీచ్‌లను ఏర్పాటు చేసుకుని ఇసుకను కొల్లగొడుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ గృహాల నిర్మాణం జరుగుతుండటంతో ఏర్పడిన డిమాండ్‌ను సొమ్ము చేసుకుంటున్నారు. రోజుకు ఈ ప్రాంతం నుంచి 300 నుంచి 400 ట్రాక్టర్ల ఇసుక ఇతర ప్రాంతాలకు తరలివెళ్తోంది. కీర్తిపాడులో కొందరు పట్టాభూముల యజమానులకు కొంత మొత్తం చెల్లించి ఆభూముల్లో ఇసుకతోపాటు, పక్క సర్వే నెంబర్లలోనూ తోడేస్తున్నారు. దీంతో ఇసుక వ్యాపారులకు, భూముల యజమానులకు మధ్య వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



గుండ్లకమ్మలో ట్రాక్టర్‌కు ఇసుకను లోడ్ చేస్తున్న కూలీలు

బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళా

ఒంగోలు వ్యవసాయం: జిల్లా వ్యాప్తంగా ప్రధానకూడల్లో ఈనెల 2 నుంచి 6వ తేదీ వరకు బీఎస్ఎన్ఎల్ ఉచితంగా సిమ్‌లను అందజేస్తున్నట్లు టెలికం జీఎం బి.చంద్రసేన మంగళవారం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



- ఎమ్మెల్యే దామచర్ల
- ఒంగోలు నగరం, నియోజవర్గంలో జన్మభూమి-మాఊరు ప్రారంభం
- లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేత

ప్రభుత్వ పథకాలు చేరువ చేయడమే లక్ష్యం

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 2 : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. మంగళవారం నుంచి ఒంగోలు నగరంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక 3,4,5 డివిజన్ పరిధిలోని బలరాంకాలనీ, ఇస్లాంపేట, గోపాల్‌నగరం ఎక్స్‌టెన్షన్‌లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హాయంలోనే ఒంగోలు నగర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఇప్పటికే అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పెన్షనర్లు మంజూరు చేశామని, మిగిలిపోయిన వారికి జన్మభూమి సభల్లో దరఖాస్తులు స్వీకరించి అందరికీ అందజేస్తామని చెప్పారు. నగరంలోని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద అర్హుల జాబితా సిద్ధ చేశామని తెలిపారు. కొత్తగా నియోజకవర్గంలో 2వేల పెన్షన్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్‌లోని గర్భిణులకు సీమంతం నిర్వహించారు. నియోజకవర్గ స్పెషలాఫీసర్‌గా విచ్చేసిన సర్వే ల్యాండ్ రికార్డ్స్ కమిషనరు చల్లా విజయ్‌మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు సభల్లో ప్రతి ఒక్కరు పాల్గొని సంక్షేమ పథకాలను పొందాలన్నారు. నగర కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీల పనితీరు తెలుసుకునేందుకు ప్రజా బ్యాలెట్ ఏర్పాటు చేశామని తెలిపారు. కాగా ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే దామచర్ల ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ కట్టా నాగేశ్వరరావు, స్పెషలాఫీసర్ ఆనంద్‌కుమార్, మునిసిపల్ ఇంజనీర్ డి.సుందరరామిరెడ్డి, అసిస్టెంట్ సిటీప్లానర్ కె.వెంకటేశ్వర్లు, టీడీపీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు టి.అరుణ, గౌసియాబేగం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్ధిదారురాలికి పింఛను అందజేస్తున్న చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

కొత్తపట్నం మండలంలో..

కొత్తపట్నం: కొత్తపట్నం మండలంలోని మోటుమాల, గుండమాల గ్రామాల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుబ్బారావు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారారు. కార్యక్రమాల్లో ఈవోఆర్డీ అజిత, హౌసింగ్ ఏఈ భగవాన్, పీఆర్ ఏఈ శివరామకృష్ణ ట్రాన్స్‌కో ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా ఈతముక్కలలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌కుమార్ ప్రియ, విజయవర్దన్, వెంకటేశ్వర్లు, సరోజ, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.



చివరి ఆయకట్టు భూములకు నీరివ్వాలి

ఒంగోలు రూరల్ : మల్లవరం రిజర్వాయర్ చివరి ఆయకట్టు భూములకు నీరు విడుదల చేయాలని బొద్దులూరివారిపాలెం గ్రామ రైతులు అధికారులను కోరారు. మంగళవారం ఒంగోలు మండలంలోని బొద్దులూరివారిపాలెం, చింతాయిగారిపాలెం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈప్రాంత గ్రామాలకు మల్లవరం రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా పొలాలకు నీరు ఇవ్వటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉలిచి చెక్‌డ్యామ్ ఎత్తు పెంచాలని కోరారు. బొద్దులూనివారిపాలెం చుట్టూ మల్లవరం ప్రాజెక్టు కాలువలు ఉండడంతో గ్రామం నుంచి వర్షపునీరు బయటకు పోయే పరిస్థితి లేదని, మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. కాగా ప్రత్యేకాధికారి రవికుమార్ రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.బాలచెన్నయ్య పాల్గొన్నారు. చింతాయిగారిపాలెం గ్రామసభలో తహసీల్దార్ కె.చిరంజీవి రేషన్‌కార్డులు, వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో డీఎల్‌పీవో సుమతీకళ, డీటీ బాలకిషోర్, ఉద్యానవన శాఖాధికారి సుధామయి, ఏవోలు రామకృష్ణారెడ్డి, ఆదిమూర్తి, పశువైద్యాధికారి వై.భూపాల్‌రెడ్డి, సీసీలు పి.సాంబయ్య, సర్పంచ్‌లు బి.శ్రీనివాసరావు, ఎస్.సుజాత, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏపీవో పి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంట, ముక్తినూతలపాడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా నగర సీపీవో సుధాకర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు పేర్లు తెలియపరిచారు. ముక్తినూతలపాడులో నగర ప్రత్యేకాధికారి డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా 79 పెన్షన్లు, 5 రేషన్‌కార్డులు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు మండల టీడీపీ అధ్యక్షుడు కామేపల్లి శ్రీనివాసరావు, ఒకట డివిజన్ అధ్యక్షడు మండవ సరేంద్రనాథ్, హౌసింగ్ ఏఈ హేమలత, పశువైద్యశాఖ ఏడీ జె.నాగభూషణం, వీఆర్వో వి.అంకిరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ కె.మోహనరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్‌బాబ్జీ, పీఈటీ జోత్స్న పాల్గొన్నారు.



పింఛను అందజేస్తున్న తహసీల్దార్ చిరంజీవి



హైదరాబాద్‌లో 30 మంది రైతులకు శిక్షణ

ఒంగోలు వ్యవసాయం, జనవరి 2 : టుబాకో బోర్డు ఎస్‌బిఎస్ రీజన్ పరిధిలో ఆరు వేలం కేంద్రాలనుంచి 30 మది రైతులను హైదరాబాదులోని ఎన్ఐపిహెచ్ఎం సంస్థకు మూడు రోజుల శిక్షణకోసం పంపిస్తున్నట్లు ఆర్ఎం ఉమామహేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ విజ్ఞాన యాత్రకు రైతులకు అనుసంధాన కర్తగా క్షేత్రాధికారి రవికాంత్‌ను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు జన్మభూమి-మాఊరు జరిగే ప్రాంతాలు

ఒంగోలు కార్పొరేషన్ : ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో బుధవారం ఐదు డి విజన్‌లలో జన్మభూమి- మాఊరు గ్రామస భలు జరగనున్నాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సభలు జ రుగుతాయని కమిషనర్ వెంకటకృష్ణ మం గళవారం తెలిపారు.

డివిజన్	స్థలము
6	గోపాలనగరం, శ్రీకృష్ణ యాదవ మున్సిపల్ స్కూలు
7	ఎన్టీఆర్ విగ్రహం వద్ద, దేవుడు అరుగు, కమ్మపాలెం
8	తూర్పుకమ్మపాలెం, మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు,
9	రాజీవ్ గృహకల్ప, 40 అడుగుల దారి, కొప్పోలురోడ్
10	కొప్పోలు, పంచాయతీ ఆఫీస్ దగ్గర

విద్యార్థులకు ప్లేట్లు వితరణ

ఒంగోలు నగరం (కొత్తపట్నం),జనవరి 2: ఆలూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను సైనిక ఉద్యోగి గాదె శ్రీనివాసరెడ్డి మంగళవారం విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.రాఘవరావు, ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎల్‌వీఎన్.రమేష్, గాదె లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మన్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచ్‌లో ఆధార్ సేవలు

ఒంగోలు వ్యవసాయం, జనవరి 2: ఆధార్‌కార్డుల్లో తలెత్తిన లోపాలను సవరించుకునేందుకు ప్రజలకు సేవలందించేందుకు ఒంగోలులోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచిలో ఆధార్ సేవలను ఆ బ్యాంకు రీజనల్ కార్యాలయ చీఫ్ మేనేజర్ పి.కృష్ణమూర్తి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సేవలను బ్యాంకు ఖాతాదారులు, స్థానిక ప్రజలు వినియోగించు కోవాల్సిందిగా కోరారు. స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచి చీఫ్ మేనేజర్ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధార్‌కార్డులో పుట్టినరోజు, చిరునామా, పేరు తదితర పొరపాట్లను సరిచేసుకునేందుకు ఆధార్ సర్వీసు సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సర్వీసు చార్జి కింద రూ.30లు చెల్లించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఇంతవరకు ఆధార్ కార్డులు తీసుకోని వారు కూడా ఇక్కడ కొత్త కార్డులను పొందవచ్చునని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి డిప్యూటీ మేనేజర్లు కె.జానకిరామయ్య, జి.విజయకుమార్, స్టాఫ్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి నాగరాజు, ఆధార్ సెంటర్ సూపర్‌వైజర్ రాజశేఖర్, డైరెక్టర్ సీహెచ్.సురేష్, బ్యాంకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది హరీంద్ర, మధు బాబు, తదితరులు పాల్గొన్నారు.



ఆధార్ సేవలు ప్రారంభిస్తున్న చీఫ్‌మేనేజర్ పి.కృష్ణమూర్తి తదితరులు

ఆర్అండ్‌బీశాఖ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు కర్నూల్‌రోడ్డు, జనవరి 2: ఆర్అండ్‌బి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర ఫ్లెక్సీ క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం జరిగింది. ఒంగోలులోని ఆర్అండ్‌బి శాఖల సముదాయంలో గల అసోసియేషన్ కార్యాలయంలో సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకుడు దూబగుంట రమేష్‌బాబు మాట్లాడుతూ అధికారుల మన్ననలు పొందుతూ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపుతున్నామన్నారు. నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పాతళావు శ్రీని, సురేంద్ర, ఫణీంద్ర, రైయిజ్‌బాబు, బుజ్జి, శ్రీరాములు, వెంకటేష్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ హైస్కూలులో అవగాహన సదస్సు

ఒంగోలు విద్య, జనవరి 2: ఒంగోలులోని బీఆర్ హైస్కూలులో మంగళవారం బ్రెయిన్‌పవర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. మైటీమైండ్స్ ట్రైనర్ రామకృష్ణ విద్యార్థులకు మెదడు సామర్థ్యాన్ని శక్తివంతంగా, వేగంగా ఎలా పెంపొందించుకోవచ్చో వివరించారు. విద్యార్థులు బట్టీ చదువులకు స్వస్తి చెప్పి విషయాలను చూడడం, చేయడం ద్వారా దీర్ఘకాలం గుర్తు ఉంటాయని ఆయన చెప్పారు. ఏకాగ్రతతో,ఆసక్తితో చదివినపుడే వాటిని సంపూర్ణంగా నేర్చుకోగలమన్నారు. ఇంద్రియాలను అదుపులో ఉంచడం వల్ల చదివే, చూసే విషయాల మీద ఏకాగ్రతను సాధించవచ్చని రామకృష్ణ వివరించారు. ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మానసిక వత్తిడికి గురవుతున్న విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు బర్దన్

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 2 : పేద బడుగు, కార్మికులు, కర్షకుల పక్షాన పనిచేసిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు ఏబీ.బర్దన్ అని సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న) పేర్కొన్నారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం బర్దన్ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నగర కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశరావు, పీవీఆర్‌చౌదరి, ఎస్‌డీ.సర్దార్, కరవది సుబ్బారావు, గోరంట్ల పిచ్చయ్య, కొత్తకోట వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి చంద్రశేఖర్, నూనె మోహన్‌రావు, పీవీ.కృష్ణ, పి.విశ్వనాథ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బాలినేని



బాలినేని దంపతులను సత్కరిస్తున్న మహిళానాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 2 : ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక బాలినేని నివాసంలో మంగళవారం వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పురిణి ప్రభావతి ఆధ్వర్యంలో బాలినేని దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలినేని పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం ప్రభావతి ఆధ్వర్యంలో మహిళలు శ్రీనివాసరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మహిళా విభాగం ప్రతినిధులు పోకల అనురాధ, పల్లా అనురాధ, కావూరి సుశీల, నాయకులు పాల్గొన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్, వైసీపీ నాయకుడు వర్ధు శేషయ్య ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బాలినేని శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర కమిటీ అధ్యక్షుడు సింగరాజు వెంకట్రావు, కండే రమణ యాదవ్ పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయంలో బాలినేని పూజలు

ఒంగోలు బాలాజీరావుపేటలోని శ్రీపోలేరమ్మ సమేత శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో మాజీమంత్రి, వైసీపీ ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలుట్ల సాయిశర్మ, కృష్ణశాస్త్రిలు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ సెక్రటరీ వేమా శ్రీను పాల్గొన్నారు.

గౌతమి విద్యార్థులకు బహుమతులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 2 : ఆప్సా స్పోర్ట్స్‌మీట్‌లో స్థానిక గౌతమి స్కూలు విద్యార్థులు పలు బహుమతులు సాధించారు. సుదర్శన్ లాంగ్‌జంప్, పరుగు పందెంలో ద్వితీయ, అబ్దుల్‌కలాం స్లోసైకిలింగ్‌లో తృతీయ, షాట్‌పుట్‌లో శివ తృతీయ, జూనియర్ విభాగంలో తేజస్విని స్కిప్పింగ్‌లో ప్రథమ, మ్యూజికల్ ఛైర్‌లో సౌమ్య ప్రథమ, స్లోసైక్లింగ్‌లో మణికంఠ ప్రథమ, రన్నింగ్, షాట్‌పుట్‌లో అజయ్ ప్రథమ, టగ్‌ఆఫ్‌వార్‌లో బాలికలు ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూలులో జరిగిన కార్యక్రమంలో విజేతలను కరస్పాండెంట్ పి.కిషోర్‌కుమార్ అభినందించారు.



విజేతలతో కరస్పాండెంట్ కిషోర్‌కుమార్

మాంటిస్సోరిలో 'మ్యాథ్స్ మహోత్సవం'



విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు విద్య, జనవరి 2: ఒంగోలులోని మాంటిస్సోరి పబ్లిక్ స్కూలులో మంగళవారం మ్యాథ్స్ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 75 రకాల నమూనాలు ప్రదర్శించారు. విద్యార్థులే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేశారు. ప్రముఖ గణిత ఉపాధ్యాయుడు పిడుగు బాబూరావు ముఖ్యఅతిథిగా హాజరై మాంటిస్సోరి పాఠశాలను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు పిడుగు బాబూరావు, పాఠశాల కరస్పాండెంట్ పి.ప్రకాష్‌బాబు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచరిత, గణిత విభాగ సిబ్బంది నూరుద్దీన్, రమణ, లక్ష్మీనారాయణ, చందన్‌కుమార్, మధురిమ, రాజ్యలక్ష్మి, షాహిదా, సుధారాణి, దొరసాని తదితరులు పాల్గొన్నారు.

జయరాంకు నివాళి

ఒంగోలు కల్చరల్, జనవరి 1 : సామాజిక సేవా కార్యక్రమాలే కాకుండా సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లోను చురుగ్గా పాల్గొన్న చలువాది జయరాం ఆకస్మిక మరణం కళారంగానికి తీరని లోటని పలువురు స్మరించుకున్నారు. సోమవారం ఉదయం మరణించిన జయరాం మృతదేహాన్ని నగరానికి చెందిన పలువురు కళా, సాహిత్య రంగాలవారు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ టి.కృష్ణ నిర్మించిన చిత్రాల్లో చిరుపాత్రలు ధరించిన జయరాం నాటి నుంచి తనకు ఎంతో మిత్రుడని కొనియాడారు. పలు సంఘాల నాయకులు మిడసల మల్లిఖార్జునరావు, కుర్రా ప్రసాద్ బాబు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, డాక్టర్ నూనె అంకమ్మరావు, షేక్ మహబూబ్‌జాన్, తేళ్ల అరుణ, షైనంపాటి సాయికుమార్, పమిడిఘంటం శివరామకృష్ణ ప్రసాద్, పి.వి.కృష్ణ, చదలవాడ లక్ష్మీనరసింహారావు, పింగళి పూర్ణచంద్రరావు, మేళ్లచెరువు లక్ష్మీకాంతారావు, ఉప్పలపాటి వెంకటరత్నం, సీనియర్ సాహిత్యవేత్తలు ఆర్.వి.యస్.భరద్వాజ, చింతలపాటి సుబ్రహ్మణ్య శర్మ, శనగపల్లి సుబ్బారావు, చింతపల్లి ఉదయజానకిలక్ష్మి నివాళులర్పించారు.

సినిమా గైడ్

థియేటర్	---	సినిమా

సత్యం --- హలో
రత్నమహల్--- జూమాంజి/3డీ, ఒక్క క్షణం
గోపి పిక్చర్‌ప్యాలెస్ --- ఎం.సి.ఎ.
సాయిసరోజ్ - టు కంట్రీస్
శ్రీతులసీరాం --- ప్రాజెక్ట్ జడ్
జయరాం --- రాజాదిగ్రేట్
గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో--
ఒక్కక్షణం, మళ్లీరావా, టైగర్ జిందాహై, ఎం.సి.ఎ,జూమాంజి/3డీ, ప్రాజెక్ట్ జడ్

సంక్షిప్తం

రేపు శ్రీగిరిలో వకుళారాధన
డాక్టర్ గరికపాటి ఉపన్యాసం

ఒంగోలు కల్చరల్, జనవరి 2 : ఒంగోలులోని శ్రీసిద్ధేశ్వరి పీఠపాలిత శ్రీగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం వకుళారాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఆలూరి వెంకటరమణారావు మంగళవారం తెలియజేశారు. ఉదయం పదిగంటలకు శ్రీవారికి సువర్ణ అష్టదళ పాదపద్మార్చనము, సాయంత్రం 6 గంటలకు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఉంటాయి. అనంతరం మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావుచే 'అమ్మ ప్రాశస్త్యం' అంశంపై ఉపన్యాసలహరి ఉంటుందని, భక్తులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

పీఆర్ ఈఈగా మారుతిరామ్

ఒంగోలు కర్నూల్‌రోడ్డు, జనవరి 2: పంచాయతీరాజ్ ప్రాజెక్టు డివిజన్ ఈఈగా మారుతీరామ్ మంగళవారం ఒంగోలులోని కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న నెల్లూరు గోపీనాథ్ గత నెల 31న పదవీ విరమణ చేశారు. దీంతో ఆ పోస్టులో విజయవాడలోని ఇంజనీరింగ్-ఇన్-చీఫ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మారుతీరామ్‌ను డిప్యుటేషన్‌పై నియమించారు. ఈమేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.

డైరీ ఆవిష్కరణ

ఒంగోలు వ్యవసాయం, జనవరి 2: ఏపీఎస్ఈబీ ఇంజనీర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర డైరీని ఎస్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎన్.వి.ఎస్.సుబ్బరాజు మంగళవారం ఒంగోలులోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈలు ఉపారాణి, కట్టా వెంకటేశ్వర్లు, ఏడిఇలు, ఏఈలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో సూర్య విద్యార్థికి స్వర్ణపతకం



అభినయ్‌రెడ్డిని అభినందిస్తున్న కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 2 : వెంకట కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక శ్రీ సూర్య విద్యానికేతన్‌కు చెందిన దేవరపల్లి అభినయ్‌రెడ్డి రెండు విభాగాల్లో స్వర్ణపతకం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆ విద్యార్థిని పాఠశాలలో కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఐ. రంగనాయకమ్మ, అకడమిక్ డైరెక్టర్ బిఎస్ఆర్ శాస్త్రి, ఉపాధ్యాయులు అభినందించారు.

బయోమెట్రిక్‌లో 'ప్రకాశం' ఫస్టు

ఒంగోలు విద్య, జనవరి 2: పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానంలో ఈ- హాజరు నమోదులో జిల్లా గత నాలుగు రోజులుగా ప్రథమ స్థానంలో ఉన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వి.ఎస్.సుబ్బారావు తెలిపారు. జిల్లాలోని 3,100 పాఠశాలల్లో 93.70 శాతం ఉపాధ్యాయులు తమ హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేశారని తెలిపారు. వరుసగా గత నాలుగు రోజులుగా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినందకు పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయ ఐటీ సెల్ ఇన్‌చార్జిలు శ్రీనివాస్, రమేష్‌లు డీఈవో సుబ్బారావును, ఏఎస్‌వో జె. కృష్ణకుమార్‌ను, జిల్లా నోడల్ పర్సన్ పి.అజీంబాషాను, మండల నోడల్ పర్సన్‌లను అభినందిస్తూ సందేశం పంపారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ఇ-హాజరునమోదులో ముందుండాలని వారు అకాంక్షించారు.

స్లాస్ పరీక్ష వాయిదా

ఒంగోలు విద్య, జనవరి 2: స్టేట్ లెవెల్ అచీవ్‌మెంట్ సర్వే-2017 పరీక్షను వాయిదా వేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్లాస్ -2017 పరీక్ష ఈనెల 5 నుంచి 8 వరకు పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉంది. అయితే మంగళవారం నుంచి ఈనెల 11వ తేది వరకు జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నిర్దేశించిన అంశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లా విద్యాధికారులు స్లాస్ -2017 పరీక్షను వాయిదా వేయమని కోరారు. డీఈవోల విజ్ఞప్తి మేరకు పరీక్షను వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సర్వే పరీక్షను తరువాత ఎప్పుడు నిర్వహించేది షెడ్యూలు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

సా...గుతోంది

- సిమెంటు రోడ్డు నిర్మాణానికి గ్రహణం
- రోజులుగా నిలిచిపోయిన పనులు
- కొద్దిపాటి పనులు పూర్తి కాని వైనం

మార్కాపురం, జనవరి 2: పట్టణంలో రూ.11 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభం కావడం, వెంటనే నిలిచిపోవడం జరుగుతోంది. ఒప్పందం ప్రకారం ఫిబ్రవరి 28 నాటికి పూర్తి కావాల్సి ఉండగా కొద్దిపాటి పనులు మాత్రమే జరిగాయి. దీంతో రోడ్డు నిర్మాణం పూర్తిపై నీలినీడలు కమ్ముకున్నాయి. పట్టణంలో మార్కెట్‌యార్డువైపు, తర్లుపాడు రోడ్డువైపు ఇరువైపులా సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని రూ.11 కోట్లతో 2016 నవంబరులో ప్రారంభించారు. ఒంగోలుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ టెండరు ద్వారా ఈ పనిని దక్కించుకున్నాడు. గతేడాది ప్రభుత్వం రూ.11 కోట్లను విడుదల చేసింది. సిమెంట్‌రోడ్లు నిర్మాణంతోపాటు మధ్యలో డివైడర్ ఏర్పాటుకు రూ.9 కోట్ల 23లక్షలు మంజూరుకాగా మిగిలిన మొత్తం సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుకు విద్యుత్ లైన్లు పునరుద్ధరకు కేటాయించారు. ప్రస్తుతం ఆర్టీసీ డిపో వద్ద నుంచి మార్కెట్‌యార్డు వద్ద హైవే వరకు వేయాల్సిన సిమెంట్ రోడ్డు పనిని ప్రారంభించినప్పటికీ కొద్దిపాటి పని జరగగానే ఇప్పటికి రెండు సార్లు పనులు నిలిపివేశారు. దీనికి కారణం మొదటి సారి అక్కడ వాడుతున్న ఇసుక సరైనది కాదని అధికారులకు కొందరు ఫిర్యాదుచేసి పనులు నిలిపివేయాలని చెప్పినట్లు తెలుస్తోంది. ఆ తరువాత తిరిగి మెటీరియల్‌ను మార్చి ఒక వారం రోజుల పాటు పని జరిగిన తరువాత మళ్లీ ఇప్పుడు 10 రోజులుగా పనులు నిలి చిపోయాయి. పదే పదే పనులు నిలిచిపోవటానికి కాంట్రాక్టర్ అశ్రద్ధో, కాంట్రాక్టరుతో విభేదించి పనులను ఆపివేశారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు చొరవ తీసుకొని రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం వుంది.



నిలిచిపోయిన సిమెంటు రోడ్డు పనులు

జీఎస్టీ రిటర్నులలో సవరణలకు అవకాశం

- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ
- వ్యాపారులకు ఉపశమనం

ఒంగోలు కర్నూల్‌రోడ్డు, జనవరి 2: జీఎస్టీ రిటర్నులలో తప్పుల సవరణలకు అవకాశం కల్పిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జీఎస్టీ కింద నమోదై జరి ిపిన లావాదేవీలపై నెలవారీ రిటర్నులు దాఖలు చేసే జీఎస్టీ ఆర్-3 బి వ్యాపారులు రిటర్నులలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు ఈ ఉత్తర్వులు అవకాశం కల్పిస్తున్నాయి. జిల్లాలోని జీఎస్టీ ఆర్-3బి కాంపోజిషన్ పథకం పరిధిలోని పన్ను చెల్లింపుదారులు మినహా మిగిలిన వ్యాపారులందరూ ప్రతినెలా జరిపిన లావాదేవీలపై ఆన్‌లైన్‌లో రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. వీరు 2018 మార్చి వరకు ప్రతినెలా, ఆ తరువాత నెల 20వ తేదీలోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఇందులో నెలవారీ రిటర్నులు తొలుత లెక్కించిన జీఎస్టీలో తప్పులుంటే వాటిని సరిదిద్దుకుని మళ్ళీ రిటర్నులు దాఖలు చేయవచ్చు.

పెనాల్టీ భయం అక్కరలేదు

జీఎస్టీ ఆర్-3బి కింద వ్యాపారులు చేసిన రిటర్నులలో తప్పులు సరిదిద్దుకుంటే పెనాల్టీ పడుతున్న భయం అవసరం లేదని అధికారులు అంటున్నారు. ఇలా సరిదిద్దుకోవటం ద్వారా సరైన టాక్సు క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకొనే వెసులు బాటు కూడా కలుగుతుందని ఉత_ర్వులలో సూచించారు. దేశవ్యాప్తంగా జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత వ్యాపారులు వారు నిర్వహించిన లావాదేవీలై పన్ను చెల్లిం పులను సరిగ్గా లెక్కించటం కష్టతర మవుతుందన్నది. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఉత్తర్వుల ద్వారా గతంలో వేసిన రిటర్ను ఫామ్‌లో మార్పులు చేర్పులు చేసుకోనేందుకు వ్యాపారులకు అవకాశం వుండటంతో వారికి ఉపశమనం కలుగుతుందని శాఖాధికారులు వెల్లడిస్తున్నారు.

నగర పంచాయతీకి నిధుల కొరత

- మారని చీమకుర్తి రూపురేఖలు
- డీపీఆర్‌లకే పరిమితమైన అభివృద్ధి పనులు
- పట్టణ వాసులకు ఆటవిడుపు కరువు
- నేడు మంత్రి నారాయణ రాక



చీమకుర్తి నగర పంచాయతీ కార్యాలయం

చీమకుర్తి, జనవరి 2: చీమకుర్తికి నగర పంచాయతీ హోదా వచ్చి ఆరేళ్లు పూర్తయింది. పేరుకే నగర పంచాయతీ తప్ప అప్పటికీ ఇప్పటికీ పట్టణ రూపురేఖల్లో ఎటువంటి మార్పు చోటు చేసుకోకపోవడం గమనార్హం. అబివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి ఆక్కడే అన్న చందంగా మారింది. పన్నుల భారం తమకు అదనం అన్న భావన పట్టణ ప్రజల్లో ఉంది. గెలాక్సీ పట్టణంగా పేరుగాంచిన చీమకుర్తి పట్టణంలో పచ్చదనం, పారిశుధ్యం కొరవడగా గ్రానైట్ పరిశ్రమల పుణ్యమా అని దుమ్ము, ధూళి ప్రజల పాలిట శాపంగా మారింది. పంచాయతీగా ఉన్నప్పుడు గ్రానైట్ పరిశ్రమ నుంచి ఏటా మూడు కోట్ల రూపాయలు వరకు ఆదాయం సమకూరేది. దీంతో పలు ఆభివృద్ధి పనులు చేపట్టేవారు. ప్రస్తుతం మున్సిపాలిటీ హోదాతో అందాల్సిన రాయల్టీ నిలిచిపోయి నిధుల కొరత ఏర్పడింది. పన్నుల రూపేణా వచ్చే నిధులు కార్యాయ నిర్వహణ, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలకే సరిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులను నిర్దేశించిన పనులకే ఉపయోగించాల్సి ఉంది. దీంతో ఇతరత్రా పనులు నిర్వహించాలంటే నిధుల సమస్య ఎదురవుతుంది.

పచ్చదనం, ఆహ్లాదం కరువు

పట్టణంలో కనీసం ఒక పార్కు కూడా లేకపోవడంతో పట్టణ వాసులకు ఆటవిడుపు కరువయింది. డంపింగ్ యార్డు ఏర్పాటుకు ఇతరత్రా ఆభివద్ధి పనులకు నిధులతో పాటు స్థల సమస్యకూడా ప్రధాన అవరోధంగా మారింది. నగర పంచాయతీ నూతన కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరై ఐదేళ్ళు దాటుతున్నా ఇంతవరకు నిర్మాణ పనులకు భూమి పూజకు కూడా నోచుకోలేకపోయింది. రెవెన్యూ అధికారులు స్థల ఆనుమతిలో తీవ్రజాప్యం చేస్తున్నారు. దీంతో ఇరుకు గదుల్లోనే ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తోంది.

పీడిస్తున్న నీటి సమస్య

ఇక పట్టణాన్ని తాగునీటి సమస్యపట్టి పీడిస్తోంది. చెంతనే రామతీర్థం ఉన్నా తాగు నీటి కోసం కటకటలాడే పరిస్థితి. సుదూరంగా ఉన్న కనిగిరి, కందుకూరు ప్రాంతాలకు రామతీర్థం నుంచి తాగునీరు సరఫరా అవుతోంది. కానీ పక్కనే ఉన్న చీమకుర్తికి మాత్రం నీరు అందడంలేదు. రిజర్వాయర్ నుంచి నేరుగా పట్టణానికి తాగునీటి సరఫరా చేసే పథకంపై నగర పంచాయతీ అధికారులు ఇప్పటికే పలుమార్లు డీపీఆర్‌ను తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. తాజాగా రూ.82 కోట్ల అంచనాతో నివేదికలు అందజేశారు. వాటికి ఇంతవరకు అనుమతి లభించలేదు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఆస్తవ్యస్తంగా ఉండడంతో జబ్బులకు హేతువుగా మారింది. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులకు కేరాఫ్‌గా చీమకుర్తి నిలిచింది. మన్యం తరువాత రాష్ట్రంలోనే అత్యధిక విషజ్వరాలు పట్టణంలో నమోదు కావడం పట్టణ పారిశుధ్యానికి ఆద్దం పడుతోంది. ఇక పక్కాగృహాలు, పేదలకు నివేశన స్థలాలు నగర పంచాయతీ అయిన తరువాత దక్కలేదు. ఈ పరిస్థితుల్లో తొలిసారిగా మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ బుధవారం పట్టణంలోని గ్రామ సభకు హాజరు కానున్నారు. సహచర మంత్రి శిద్దా రాఘవరావు స్వస్థలమైన చీమకుర్తి పట్టణ అభివృద్ధిపై మంత్రి నారాయణ దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- జన్మభూమి-మావూరు సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి
- నేకునాంబాద్ రోడ్డుకు రూ.1.80 కోట్లు మంజూరు

బేస్తవారపేట, జనవరి 2: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం బేస్తవారపేట మండలంలోని నేకునాంబాద్‌లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పంటల నష్టపరిహారం నమోదు కార్యక్రమాన్ని పారదృకంగా చేపట్టాలన్నారు. విద్యుత్ అధికారులు రైతులకు సహకరించాలని ఎటువంటి నోటీసులు లేకుండ విద్యుత్ కనెక్షన్లు తొలగించడం సరైన పద్ధతి కదన్నారు. నేకునాంబాద్, చింతలపాలెం, గొట్టిమిండ్లలో రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటులో ఆలస్యం జరుగుతుందని రైతులు వివరించగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. త్వరతిగతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. నేకునాంబాద్ రోడ్డు నిర్మాణానికి రూ. 1.80 కోట్లు నిధులు మంజూరయ్యాయని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బేస్తవారపేట నుంచి నేకునాంబాద్ మీదుగా కోనపల్లె అడ్డరోడ్డు వరకు ఈరోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామంలో 14 మందికి నూతన పింఛన్లు, అర్హులందరికీ రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ చేశారు. అంగన్‌వాడి ఆధ్వర్యంలో గర్భినులకు సీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. చౌకధరల దుకాణంలో చంద్రన్న సంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, సర్పంచి యామా సుహాసిని, యామా శ్రీనివాసులు, తహసీల్దార్ కె.నాగేశ్వరరావు, చెట్టిచెర్ల సర్పంచి తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి, హౌసింగ్ అధికారి గోరంట్లయ్య, ఎంఈవో జింకా వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ ఒంగోలు అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జగ్గంబొట్ల కృష్ణాపురం గ్రామంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యాక్రమంలో ఎంపీడీవో యం.దస్తగిరి పాల్గొని అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శెట్లెం రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే